RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 23 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, మే,8, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## దేశభద్రతకే తొలి ప్రాధాన్యం

### సైనికులకు సంఘీభావంగా నేడు ర్యాలీ: రేవంత్



**హైదరాబాద్, మే,7, తెలంగాణ పత్రిక:** పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ సమయంలో రాకీయాలకు తావు లేదని, మన దేశ భద్రతే ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఇతర సంబంధిత వివిధ విభాగాల ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. అత్యవసర సర్వీస్ లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ ఈ సమావేశంలో సీఎం నిర్ణయం తీసుకున్నారు.

## ఆపరేషన్ సిందూర్... విజయవంతం







కేబినెట్‌కు వివరించి మోదీ
'ఆపరేషన్ సిందూర్' పై కేబినెట్‌కు వివరించిన ప్రధాని మోదీ
సరిహద్దు ఆవల 9 ఉగ్రవాద శిబిరాలపై భారత దళాల దాడులు
పహల్గామ్ దాడికి ప్రతీకారంగా, ఉగ్ర నిర్మూలన లక్ష్యంగా చర్య
ప్రణాళిక ప్రకారమే ఆపరేషన్, తప్పులు లేవన్న ప్రధాని

**న్యూఢిల్లీ,మే07:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారు జామున భారత బలగాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకా రణమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆపరేషన్ సిందూ ర్ నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్య లు చేశారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సేనలు దాడి చేసి దాదాపు 100 మంది ఉగ్రవా దులను హతమార్చడం దేశానికి గర్వకారణమని ప్రధాని అన్నారు. ప్రధాని అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆపరేషన్ సిందూర్ గురించి సమాచారం ఇచ్చారు. భారత సేనలు చేపట్టిన చర్యను క్యాబినెట్‌లోని మంత్రులంతా బల్లలు చరిచి సమర్థించారు. పహల్గాం ఉగ్రదా డికి ప్రతీ కారంగా భారత సేనలు బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ నిర్వహించాయి. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా ఈ సైనిక చర్య చేపట్టినట్లు ప్రధాని వివరించారు.

## శత్రువులకు తగిన సమాధానం చెప్పాం

### భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదు.. ఉగ్రవాదులు మాత్రమే: రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ,మే07:** భారత సాయుధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశ శత్రువులకు తగిన విధంగా సమాధానం చెప్పామన్నారు. భారత సైన్యం తన సత్తాను చాటిందని.. దేశ భద్రతకు భంగం కలిగిస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని చెప్పారు. శత్రువులకు తగిన విధంగా బుద్ధి చెబుతామన్నారు. పౌరుల ప్రాణాలకు నష్టం లేకుండా ఉగ్రశిబిరాలను మాత్రమే ధ్వంసం చేశామని ఆయన తెలిపారు. అత్యంత ఖచ్చితత్వంతో కూడిన దాడులు నిర్వహించామన్నారు. అమాయకులను చంపిన వారినే మేం చంపామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. కాగా, మంగళవారం అర్ధరాత్రి భారత సైన్యం.. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని జైష్-ఎ-మొహమ్మద్ , లష్కరే-ఎ-తోయిబా హిజ్బుల్ ముజాహిదీన్‌లతో సంబంధం ఉన్న 9 ఉగ్రస్థావరాలపై దాడులు చేసింది. ఈ దాడుల్లో 80 మంది ఉగ్రవాదులు మరణించినట్లు భారత అధికార వర్గాలు తెలిపాయి.



### ఉద్రిక్తతలను తగ్గించేందుకు

## మేం సిద్ధం

### - పాక్ రక్షణ మంత్రి ఆసిఫ్

**ఇస్లామాబాద్,మే07:** భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తలను తగ్గించేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు.ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి నుంచి బయటపడాలని భారత్ ఆశిస్తే,ఆ దిశగా చర్యలు చేపడుతామని ఆయన పే ర్కొన్నారు. పాకిస్థాన్‌తో పాటు పీవోకే లోని ఉగ్ర స్థావరాలను భారత్ నేలమట్టం చేసిన తర్వాత ఖవా జా స్పందించారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చినఇంట ర్వ్యూలో ఆయన పలు అభిప్రాయాలనువ్యక్తం చేశారు.

### భారత్‌లో 18 ఎయిర్‌పోర్ట్‌లు

## మూసివేత..

### 200కిపైగా విమానాలు రద్దు



**న్యూఢిల్లీ,మే07:** పెహల్‌గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌పై మెరుపు దాడులు చేసిన విషయం తెలిసిందే. పాక్ భూభాగంలోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. ఈ ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్‌లో దాదాపు 200కి పైగా విమానాలు రద్దయ్యాయి. అంతేకాదు శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా కనీసం 18 విమానాశ్రయాలను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు బుధవారం ఉదయం నుంచి ఆయా విమానాశ్రయాల్లో విమాన రాకపోకలు నిలిచిపోయాయి. పెహల్‌గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తో రగిలిపోయిన భారత్.. అందుకు ప్రతీకారం తీర్చుకుంది. పాక్ భూభాగంలోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా మంగళవారం అర్ధరాత్రి తర్వాత మెరుపు దాడులు చేసింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని పూర్తిగా ధ్వంసం చేసింది. భారత్ విజయవంతంగా చేపట్టిన ఈ ఆపరేషన్ సిందూర్ కారణంగా దాదాపు 80 మంది ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది.

## "నేను కూడా చనిపోతే బాగుండేది"



కుటుంబ సభ్యులు చనిపోవడంపై స్పందించిన మసూద్ అజార్
తన కుటుంబ సభ్యులు 10 మంది, నలుగురు అనుచరులు మృతి
బహావల్‌పూర్‌లోని జైషే ప్రధాన కార్యాలయంపై దాడి జరిగినట్లు వెల్లడి
మరణాన్ని ఉద్దేశిస్తూ, నా కుటుంబ సభ్యులు సంతోషాన్ని పొందారని వ్యాఖ్య
వారిలో తాను ఉంటే బాగుండేదన్న మసూద్ అజార్

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత భద్రతా దళాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో తమ కుటుంబ సభ్యులు పది మంది, నలుగురు సన్నిహిత అనుచరులు మరణించినట్లు జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ అధినేత మౌలానా మసూద్ అజార్ కూడా పేర్కొన్నాడు. ఈ మేరకు పీటీఐ వార్తా సంస్థ ఒక కథనాన్ని వెలువరించింది. పాకిస్థాన్‌లోని బహావల్‌పూర్‌లో ఉన్న జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం, జామియా మసీద్ సుభాన్ అల్లాపై జరిగిన ఈ దాడుల్లో మరణించిన వారిలో తన పెద్ద సోదరి, ఆమె భర్త, ఒక మేనల్లుడు, అతని భార్య, ఒక మేనకోడలు, ఇంకా తమ బంధువర్గానికి చెందిన ఐదుగురు పిల్లలు ఉన్నారని అజార్ ఒక ప్రకటనలో చెప్పాడని సమాచారం. 1994లో భారత్‌లో అరెస్టయి, అనంతరం ఎయిర్ ఇండియా ఐసీ 814 విమానం హైజాక్ ఘటన తర్వాత విడుదలైన మసూద్ అజార్, "ఈ రాత్రి నా కుటుంబంలోని పది మంది సభ్యులు ఈ సంతోషాన్ని (మరణాన్ని ఉద్దేశిస్తూ) పొందారు. వీరిలో ఐదుగురు అమాయక పిల్లలు, నా పెద్ద సోదరిఆమె గౌరవనీయులైన భర్త, నా మేనల్లుడు ఫాజిల్, అతని భార్య, నా ప్రియమైన మేనకోడలు (ఫాజిలా), నా ప్రియ సోదరుడు హుజైఫా, అతని తల్లి, మరో ఇద్దరు ప్రియ సహచరులు ఉన్నారు" అని పేర్కొన్నట్లు పీటీఐ పేర్కొంది. మరణించిన వారు అల్లా దర్బారుకు అతిథులుగా వెళ్లారని వ్యాఖ్యానించాడు.

### భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్తత

## ఎల్‌వొసి వెంట పాక్ సైన్యం కాల్పులు




### 15 మంది భారత పౌరులు మృతి..!

**శ్రీనగర్,మే07:** భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. జమ్ముకశ్మీర్ లోని ఎల్‌వొసి వెంట పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. పహల్గాం దాడి అనంతరం భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపు దాడులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ రోజు ఉదయం పాక్ ఆర్మీ విచక్షణారహితంగా కాల్పులు జరిపింది. ఈ ఘటనలో 15 మంది భారత పౌరులు మృతి చెందారు. 43 మందికి గాయాలయ్యాయి. ఈ విషయాన్ని భారత ఆర్మీ ధృవీకరించి వివరాలు వెల్లడించింది. వెల్లడించింది.కాగా.. ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపు దాడిలో జరిపిన విషయం తెలిసిందే. పాకిస్థాన్‌లో 4, పీఓకేలో 5 ఉగ్రస్థావరాలపై భారత్ దాడులు జరిగాయి. ఈ ఆపరేషన్ సిందూర్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

## పాక్ పంజాబ్‌లో అత్యవసర పరిస్థితి


**న్యూఢిల్లీ,మే07:** ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ లోని పంజాబ్ ప్రావిన్సులో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ప్రావిన్స్ అంతటా ఎమర్జెన్సీని విధిస్తున్నట్టు సీఎం మరియం నవాజ్ వెల్లడించారు. అన్ని విద్యా సంస్థలను మూసి వేయడంతో పాటు, వైద్యుల సెలవులను రద్దు చేశారు. పంజాబ్ పోలీసులు, భద్రతా సంస్థలను హై అలర్ట్‌లో ఉంచారు. సెలవులో ఉన్న వైద్య సిబ్బంది వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు. సివిల్ డిఫెన్స్‌తో సహా అన్ని సంబంధిత సంస్థల అధికారులు, సిబ్బందిని పిలిపించినట్టు ప్రభుత్వం తెలిపింది. అలాగే భారత దాడి తరువాత, పాకిస్తాన్ కూడా తన వైమానిక ప్రాంతాన్ని మూసివేసింది.

## భారత్ దాడుల్లో ధ్వంసమైన జైషే ఉగ్రసంస్థ ప్రధాన కార్యాలయం



**న్యూఢిల్లీ,మే07:** పెహల్‌గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంతో రగిలిపోయిన భారత్.. అందుకు ప్రతీకారం తీర్చుకుంది. పాక్ భూభాగంలోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను భారత్ జరిపిన ఈ దాడుల్లో జైషే ఉగ్రసంస్థప్రధాన కేంద్రం పూర్తిగా ధ్వంసమైంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్‌పై భారత సైన్యం దాడి చేసింది. దాడిలో ఆ భవంతి పూర్తిగా నేలమట్టమైంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మరోవైపు భారత్ విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్'లో జైషే మహ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజార్ కుటుంబం మొత్తం హతమైంది.

## ఉలిక్కపడ్డ పాతబస్తీ..



### చంద్రయాణగుట్టలో హైడ్రా కూల్చివేతలు

**హైదరాబాద్, మే,7, తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ పాతబస్తీలోని చంద్రయాణగుట్ట నియోజకవర్గం, బండ్లగూడ మండలం పరిధిలో హైడ్రా విభాగం అక్రమ కబ్జాదారలపై విరుచుకుపడింది. అక్బర్ నగర్ ప్రాంతంలోని సర్వే నంబర్లు 303 నుంచి 306 వరకూ ఉన్న ప్రభుత్వ భూమిలో 2000 గజాల మేర కబ్జా చేసిన స్థలాన్ని గుర్తించిన హైడ్రా బృందం, అక్కడ అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేసింది. ఇటీవల కాలంగా చెరువులు, ప్రభుత్వ భూములపై జరిగుతున్న అక్రమ నిర్మాణాలపై హైడ్రా తీవ్రంగా ఫోకస్ చేస్తోంది. ఈ చర్యలతో కబ్జా రాయుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. అయితే ఈ కూల్చివేతలకు వ్యతిరేకంగా పలువురుకార్పొరేటర్లు, మహిళా నాయకులు హైడ్రా అధికారులపై నిరసన చేపట్టారు."హైడ్రా రంగరాజన్ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. కొందరు హైడ్రా కమిషనర్ పై డబ్బులు తీసుకోకుండా కూల్చివేశారని ఆరోపించారు. ఈ క్రమంలో నిరసన వ్యక్తం చేసిన పలువురు నేతలు, మహిళా నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైడ్రాదాడుల సమయంలో అక్కడ భారీగా పోలీసు బలగాలు మోహరించాయి.



## 50 ఏళ్ల తర్వాత సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్

**హైదరాబాద్, మే,7, తెలంగాణ పత్రిక:** పాకిస్థాన్ తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఒకవేళ యుద్ధం వస్తే ప్రజలంతా ఎతమ ప్రాణాలను ఎలా కాపాడుకోవాలనే విషయంలో అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు దేశ వ్యాప్తంగా నేడు సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించారు. 'ఆపరేషన్ అభ్యాస్' పేరిట చేపట్టిన ఈ మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటల నుంచి అరగంట పాటు జరిపారు. దాదాపు 50 ఏళ్ల తర్వాత ఈ మాక్ డ్రిల్ ను దేశంలో చేపట్టారు.

### ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో

## భారీ ఎన్‌కౌంటర్...

### కీలక మావోయిస్టులు హతం..

**హైదరాబాద్, మే,7, తెలంగాణ పత్రిక:** ఆంధ్రా, ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా భద్రతా దళాలు ముందుకు సాగుతున్నాయి. ఆంధ్రా గ్రే హౌండ్స్, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో కీలక మావోయిస్టు నాయకులు మృతి చెందారు. నక్సల్స్ నుంచి భద్రతా దళాలు రెండు ఏకే 47 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇప్పటివరకూ నలుగురు మావోయిస్టులు కాల్పుల్లో మృతి చెందినట్లు సమాచారం. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఇంకా కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి.కాగా, ఇవాళ ఉదయం తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లోనూ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. 20 మావోయిస్టులు మృతి చెందినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ధృవీకరించారు. భద్రతా దళాలు మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.



## మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిలో
# జాప్యానికి తావులేకుండా చర్యలు

**- ధాన్యం నిల్వల కోసం అదనపు గోడౌన్లు గుర్తించాలి - కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ - రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశం**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-7 రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకోవడంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్నివెంటదివెంట నిర్దేశిత మిల్లులకు తరలించడంతో పాటు, తక్షణమే మిల్లుల వద్ద అన్ లోడింగ్ జరిగేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఆర్మూర్ మండలం పెర్కిట్ శివారులో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు, బాల్కొండ మండల కేంద్రంలో, మోపాల్ మండలం వెంచిర్యాలలో పీఏసీఎస్, ఐకేపీ మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతులను పలుకరించి, ధాన్యం అమ్మకం విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. కేంద్రాలకు ఎప్పుడు ధాన్యం తీసుకువచ్చారు, ఎన్ని రోజులకు తూకం జరిగింది, కేంద్రాల నిర్వాహకులు సహకరిస్తున్నారా, సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాల రికార్డులను పరిశీలించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలతో కూడిన వాహనాలు ఎక్కువ సమయం పాటు నిలిచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుని నిలువ చేసుకునేందుకు వీలుగా అందుబాటులో ఉన్న గోడౌన్లను గుర్తించాలని, హమాలీలు, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. ఇంకనూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా జాప్యం జరుగకుండా చూడాలన్నారు. రైతులు ఇబ్బందులకు గురికాకూడదని, నిర్ణీత గడువు లోపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఈసారి పెద్ద మొత్తంలో ధాన్యం దిగుమతులు కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున వెంటదివెంట ధాన్యం సేకరణ జరుపుతూ, మిల్లుల వద్ద అన్ లోడింగ్ లో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఐకేపీ డీపీఎం సాయిలు, స్థానిక అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

## ఎంపీడీవో హామీ నెరవేరుతుందా
# వెంకంపాహాడ్‌లో ఉత్కంఠ

**- మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో- కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు- నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవోకి ఫిర్యాదు**

డోర్నకల్ మే 07(తెలంగాణ పత్రిక): మహబూబాబాద్ జిల్లా, వెంకంపాహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ రచ్చకు దారితీసింది. కాంగ్రెస్ నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించి ఇళ్లను తమకు అనుకూలమైన వారికి కేటాయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు మేం చెప్పినట్టే చేయాలి అంటూ కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ హుకుం జారీ చేయడం, మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరించడం గ్రామస్తుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఇందుకేనా మేము ఎమ్మెల్యేని గెలిపించుకున్నది అంటూ గ్రామస్తులు నిలదీస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తుంటే,మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాహాడ్ గ్రామంలో మాత్రం కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ భూమి ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ, నిజమైన పేదలను విస్మరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే నుండి ఇళ్లు తీసుకొచ్చుకున్నానని, మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇల్లు ఇస్తాం, మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్



బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి, విచారణ జరిపి నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవోకి ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందించి, విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల వెంకన్న, తప్పెట్ల విజయ్, తప్పెట్ల అర్జున్, తప్పెట్ల ఎల్లయ్య, తప్పెట్ల గాంధీ, తప్పెట్ల మల్లయ్య పాల్గొన్నారు.

## పాకిస్తాన్ పౌరులను మన దేశం నుండి వెళ్లగొట్టండి... భాజపా మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం..



కోనరావుపేట మే 7 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మీర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో బుధవారం తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ పౌరులను మన దేశం నుండి తక్షణమే వెళ్లగొట్టాలని,దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించాలని వారు వినతి పత్రంలో కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ,డిస్టిక్ కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం,గోపాడి సురేందర్రావు,జింక వెంకటి, బైరగొని సురేష్,ఎడ్ల సుధాకర్,తీగల రవీందర్,తీగల జయశ్రీ,వెలిశాల రవీందర్, విజయ్,చీకటి మధు,దుర్గం తిరుపతి,దిలీపు, చల్ల జితేందర్ రెడ్డి, జెలేందర్, తాళ్లపల్లి విజయ్, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు

**- సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తాం- గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు కమిటీలు.- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



పెద్దపల్లి ప్రతినిధి మే 07 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జిల్లాల్లోని మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ పరిశీలకులుగా హాజరయ్యారు. జాతీయ, రాష్ట్ర పార్టీ నియమావళి మేరకు గ్రామ, మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకంపై పరిశీలకులు వివరించారు.జిల్లాల్లో ప్రశాంతంగా మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేస్తామని డీసీసీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మొదట గ్రామ స్థాయి కమిటీలను ఎన్నిక చేసి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని, తద్వారా మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీకి సమయం కేటాయించి పని చేసేవారిని ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు సజావుగా కమిటీల నియామకం పూర్తి చేస్తామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో బలమైన నాయకులను కమిటీల్లో ఎన్నిక చెస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి సులువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలంకార ప్రాయంగా పదవులను అంటిపెట్టుకునేవారికి అవకాశాలు రావని, కష్టపడితేనే కార్యకర్తల అభిమానం చూరగొని పదవులు దక్కించుకుంటారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్తాగత ఎన్నికలు రాష్ట్రానికి ఆదర్శంగా నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, రామిడి తిరుపతి రెడ్డి,గండు సంజీవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, దాన్నాయక్ దామోదర్ రావపట్టణ మండల పార్టీ అధ్యక్షులు,భూషణవేనా సురేష్ గౌడ్, కదర్ల శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చీలిక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గజావేనా సదయ్య, బొజ్జ శ్రీనివాస్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ మరియు కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభోవంగ అమ్మవారి జయంతి ఉత్సవాలు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-7 నిజామాబాద్ నగరం లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్బంగా కిసాన్ గంజ్ ఆర్యవైశ్య పట్టణ సంఘంలో నిర్వహించిన వేడుకలకు నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రతేక పూజ కార్యక్రమాలు, అమ్మవారికి నామకరణ, డోలారోహనం, అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ఆర్యవైశ్య కుల దైవం అయినా శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా ఇతరదేశాల్లో ఉన్న ఆర్యవైశ్య సోదరి, సోదరీమణులు జరుపుకోవడం హైందవ జాతి జీవన విధానం,సనాతన హిందూ ధర్మాన్ని రక్షిండమే అవుతుందన్నారు. వాసవి మాత ఆశీర్వాదంతో భారత్ – పాకిస్తాన్ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక పంటలు పండాలని,ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘ పెద్దలు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

**- ప్రతి రోజు కనీసం 6 లారీల నుండి 8 లారీల ధాన్యం లోడ్ తరలించాలి- కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు హమాలీల కొరత రాకుండా చర్యలు- అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి-ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి మే 07 ( తెలంగాణ పత్రిక) యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం ముత్తారం మండలంలోని ముత్తారం గ్రామంలోని మచ్చుపేట,పారుపల్లి,కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, పెద్దరాత్ పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్షమాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన ధాన్యం స్టాక్ వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు కాంటా వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు కొనుగోలు కేంద్రాల నుంచి కనీసం 6 నుంచి 8 లారీల వరకు లోడ్ రైస్ మిల్లులకు తరలించాలని ఎక్కడ హమాలీల రవాణా వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలన్నారు. ముత్తారం మండల హెడ్ క్వార్టర్‌లి లో జరుగుతున్న వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ముత్తారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ సురేష్, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీష్ రావు, డిప్యూటీ తహసిల్దార్ శంకర్, ఏ.డి.ఏ వ్యవసాయ శాఖ అధికారి అంజని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ డి ఏ , ఎన్ సి పి జాతీయ
# కూటమి కీలక నేతగా మద్దిశెట్టి సామేలు

సత్తుపల్లి, మే 07 (తెలంగాణ పత్రిక) బిజెపి, బిజెఎంసి ఆర్గనైజేషన్ నుండి ఎన్ డి ఏ, ఎన్ సి పి జాతీయ మహా కూటమి ప్రత్యక్ష రాజకీయాల్లోకి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవర్ కు అత్యంత సన్నిహితుడుగా ఎన్ డి ఏ కూటమి జాతీయ నాయకులు సెంట్రల్ హెూమ్ మినిస్టర్ అమిత్ షా ఆశీర్వాదంతో ఎన్ సి పి పార్టీ (ఎన్ డి ఏ కూటమి) అమిత్ షా యూత్ బ్రి గేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించిన మద్దిశెట్టి సామేలు అంచలంచెలుగా ఎదుగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ఎన్ సి పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నాపై నమ్మకంతో నాకు బాధ్యతలు అప్పజెప్పిన సెంట్రల్ హెూమ్ మినిస్టర్ అమిత్ షా కి, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవర్ కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని మద్దిశెట్టి తెలిపారు. నా పైన నమ్మకంతో ఎన్ డి ఏ కూటమి జాతీయ నాయకుల ఆధ్వర్యంలో త్వరలో పంజాబ్, హర్యానా, కర్ణాటక పర్యటన షెడ్యూల్ ఖరారు కానుందని తెలిపారు. గతంలో బిజెపి, బి జె ఎం సి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులుగా 14 రాష్ట్రాలు పర్యటించి జాతీయ నాయకులు, హిందూ సంఘాల పెద్దలు, వివిధ హిందూ పార్టీల నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై జాతీయ పార్టీల విధానాలను ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని బిజెపి జాతీయ నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు, మరోసారి జాతీయ నాయకుల నుంచి రోడ్డు మ్యాప్ వచ్చిన వెంటనే మూడు రాష్ట్రాల పర్యటనలో మత గురువులు, విశ్వహిందూ మహాసంగ్, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఇన్చార్జిగా ఉన్నందున మూడు రాష్ట్రాలలో వివిధ హిందూ మతత్వ గురువులు విశ్వహిందూ సంఘాల పెద్దలు బిజెపి నాయకులు మత గురువులను కలవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ కమిషన్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గా నన్ను ఎన్నుకున్నందుకు ప్రకృతి పరిరక్షణ కు సంబంధించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవర్ కి అత్యంత సన్నిహితులుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల రథసారధిగా బాధ్యతలు అప్పగించినందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఉమ్మడి ఖమ్మం



జిల్లాలో కొందరి రాజకీయ నాయకులను నమ్మి జైలు పాలు అయ్యానని అందుకే కేంద్రం స్థాయిలో సంబంధాలు ఎన్ డి ఏ కూటమి లో కీలక భాగస్వామ్యం అయినా ఎన్ సి పి కీలక నేతగా తెలుగు రాష్ట్రాల అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశానని చెప్పారు. సెంట్రల్ హెూమ్ మినిస్టర్ అమిత్ షా, భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ జాతీయ అధ్యక్షులు భారత ప్రభుత్వ అడ్వైజర్ డా. ఎస్.కె. శుక్ల, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సెంట్రల్ రైల్వే బోర్డు వైస్ చైర్మన్ అజిత్ పవర్. ఆశీర్వాదంతో యూత్ బ్రి గేడ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించానని ఎన్డీఏ కూటమి ఎన్సిపి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు తెలిపారు. మద్దిశెట్టి సామేలుకి సెక్యూరిటీ కల్పించాలని న్యూఢిల్లీ వారు తెలంగాణ రాష్ట్ర డిజిపి కి లెటర్ పంపించారు. గత ప్రభుత్వంలో లాగా అక్రమ కేసులు నమోదు చేసే పద్ధతులు మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. జూన్ 10వ తారీఖున హైదరాబాద్ లో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ రాకకు సంబంధించిన వ్యవహారాల్లో బిజీ బిజీగా ఉన్నారని తెలిపారు.

# సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 7 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం లో జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసెల చంద్రం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసు కున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగులు




సబ్సిడీ రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ తప్పనిసరి పెట్టడంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నో ఆశలు పెట్టుకుని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకుంటే సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం ద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను కోల్పోతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడానికి గతంలో ఏ ప్రభుత్వం పెట్టని నిబంధన పెట్టి నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లిందన్నారు

# సంపాదకీయం

## వారానికి 90 గంటల పని ఎవరిని ఉద్ధరించడానికి?

దేశ అభివృద్ధి కోసం ప్రధాని మోడీ వారానికి 100 గంటలు పని చేస్తున్నారని, మోడీలా కాకపోయినా దేశ కార్మిక వర్గం వా రానికి 90 గంటలు పనిచేయాలని పిలుపునిచ్చిన 'మహాత్ములు' ఈ దేశంలో తయారయ్యారు. రోజుకు 12 నుంచి 15 గంటలు పని చేస్తే మన ఆర్థిక వ్యవస్థ పది లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుందని కొందరు వ్యాపారవేత్తలు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారు.ఆమధ్య కేరళకు చెందిన అన్నా సెబాస్టియన్ అనే యువ చార్టెడ్ అకౌంటెంట్‌పూణేలోని బహుళ జాతి కంపెనీలో చేరిన నాలుగు నెలలకే%%పని ఒత్తిడిని తట్టుకోలేక అనారోగ్యం పాలై చనిపోయింది. ఉత్తరప్రదేశ్‌లోని ఓ ఫైనాన్స్ కంపెనీలో పని చేసే తరుణ్ సేన అనే వ్యక్తి 45 రోజులు పాటు విశ్రాంతి తీసుకోకుండా పని చేసి మానసికంగా అలసిపోయాడు. చివరకు తనకు ఇచ్చిన టార్గెట్ ఒత్తిడిని భరించలేక బలవర్మరణానికి పాల్పడ్డాడు. అసలు ఉద్యోగులు ఇన్నేసి గంటలు పని చేయగలరా? బలవంతంగా పని చేయించడం తప్పనిసరా? చట్టాలు ఏం చెబుతున్నాయి? అనే విషయాలను పరిశీలిద్దాం. ఫ్యాక్టరీస్ చట్టం-1948 ప్రకారం రోజువారీ పనిగంటలు గరిష్టంగా 9 గంటలు. వారంలో పని గంటలు గరిష్టంగా 48 గంటలు. ప్రతి ఐదు గంటలకు అర గంట విరామం కచ్చితంగా తీసుకోవాలి. ఓవర్ టైం అయితే దీనికి ఆదనంగా చెల్లింపులు ఉండాలి. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం ప్రకారం రోజువారీ పనిగంటలు ఎనిమిది నుంచి పది గంటలు, వారంలో 48 గంటలకు పరిమితం. ఓటీతో కలిపి 50 నుంచి 60 గంటలకు లోబడి ఉండాలి. ఫ్యాక్టరీస్ చట్టం తరహాలోనే తప్పనిసరిగా విరామం ప్రతి ఐదు గంటలకు ఒకసారి ఇవ్వాలి. ఇది ప్రస్తుత చట్టం కాగా లేబర్ కోడ్‌ల పేరుతో పై చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్చివేసింది. మారిన చట్టాల ప్రకారం, లేబర్ కోడ్ రోజువారీ పని గంటలు 12 గంటల వరకూ ఉండొచ్చని చెబుతున్నది. వారంలో పనిగంటలు 48 గంటలు అంటున్నది. ఒక త్రైమాసికంలో ఓవర్ టైం 125 గంటల వరకు ఉండొచ్చని లేబర్ కోడ్‌లలో పేర్కొన్నారు. రోజుకు 8 గంటల పని మాత్రమేనని చట్టాలు చెబుతున్నా, యాజమాన్యాలు లెక్కచేయకుండా 12 నుంచి 15 గంటలు పని చేయిస్తున్నాయి. రోజుకు 12 గంటలు పని చేయించవచ్చని చట్టమే చెబితే యాజమాన్యాలు మరింత రెచ్చిపోయి కార్మికులను దోపిడీ చేస్తాయనేది నిర్వివాదాంశం. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వందేళ్ల కిందట కార్మిక వర్గం ఎదుర్కొన్న పరిస్థితులను తిరిగి పునరావృతం చేస్తున్నది. లేబర్ కోడ్‌లలో ఉన్న సారాంశం ఇదే. పని గంటల పెంపును, లేబర్ కోడ్‌ల అమలును వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టాలని జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. పని గంటలు పెంచడం వల్ల కార్మికుల సమర్థత, నాణ్యత దెబ్బ తింటాయని, దేహానికి విశ్రాంతి తప్పనిసరి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్ వ్యాఖ్యానించారు. ఎన్ని గంటలు పని చేశామన్న దానిపై కాకుండా ఎంత నాణ్యతతో పని చేశామన్న దానిపైనే ఉత్పాదకత ఆధారపడి ఉంటుందని ఆమె అన్నారు. మనం ఎప్పుడు అలసిపోతామనేది మన శరీరం చెబుతుందని, అలసిపోయినప్పుడు విశ్రాంతి తప్పనిసరి అంటారామె. కోవిడ్ అనేక గుణపాఠాలు నేర్పించినా పాలకులలో మార్పు రాకపోవడం విచారకరమన్నారు. పని గంటల పెంపుకు తాను వ్యతిరేకమని ఆమె ప్రకటించారు. ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ తన అభిప్రాయాలు వెల్లడిస్తూ ఒక పథకం ప్రకారం ప్రపంచంలోని వివిధ దేశాల్లో పనిగంటల పెంపుకై తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని అందులో భారతదేశం కూడా ఒకటని అన్నారు. భారత దేశంలో మంచి ఉద్యోగాలకు కొరత ఏర్పడిందని ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ చేసిన వ్యాఖ్యానాలను ఆయన గుర్తు చేస్తున్నారు. దేశంలో అత్యంత హీనంగా వేతనాలు చెల్లించే ఉద్యోగాలు ఉన్నాయని వాటి గురించి రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు పదేపదే మాట్లాడుతున్నారని, అత్యున్నత చదువులు చదువుకొని చాలీచాలని వేతనాలతో సామాన్యమైన ఉద్యోగాలు చేపట్టడం ఏ రకమైన నీతి అని ఆయన ప్రశ్నించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య, పని గంటల పెంపు వంటి అంశాలు పరస్పర సంబంధం కలిగినవిగా ఆయన విశ్లేషించారు. పని గంటలు పెరగటం వల్ల 50 శాతం మంది నిరుద్యోగులవుతారు.షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం ప్రకారం రోజువారీ పనిగంటలు ఎనిమిది నుంచి పది గంటలు, వారంలో 48 గంటలకు పరిమితం. ఓటీతో కలిపి 50 నుంచి 60 గంటలకు లోబడి ఉండాలి. ఫ్యాక్టరీస్ చట్టం తరహాలోనే తప్పనిసరిగా విరామం ప్రతి ఐదు గంటలకు ఒకసారి ఇవ్వాలి. ఇది ప్రస్తుత చట్టం కాగా లేబర్ కోడ్‌ల పేరుతో పై చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్చివేసింది. మారిన చట్టాల ప్రకారం, లేబర్ కోడ్ రోజువారీ పని గంటలు 12 గంటల వరకూ ఉండొచ్చని చెబుతున్నది. వారంలో పనిగంటలు 48 గంటలు అంటున్నది. ఒక త్రైమాసికంలో ఓవర్ టైం 125 గంటల వరకు ఉండొచ్చని లేబర్ కోడ్‌లలో పేర్కొన్నారు. రోజుకు 8 గంటల పని మాత్రమేనని చట్టాలు చెబుతున్నా, యాజమాన్యాలు లెక్కచేయకుండా 12 నుంచి 15 గంటలు పని చేయిస్తున్నాయి. రోజుకు 12 గంటలు పని చేయించవచ్చని చట్టమే చెబితే యాజమాన్యాలు మరింత రెచ్చిపోయి కార్మికులను దోపిడీ చేస్తాయనేది నిర్వివాదాంశం. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వందేళ్ల కిందట కార్మిక వర్గం ఎదుర్కొన్న పరిస్థితులను తిరిగి పునరావృతం చేస్తున్నది. లేబర్ కోడ్‌లలో ఉన్న సారాంశం ఇదే. పని గంటల పెంపును, లేబర్ కోడ్‌ల అమలును వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టాలని జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. పని గంటలు పెంచడం వల్ల కార్మికుల సమర్థత, కోట్లాదిమందికి ఉద్యోగాలు తగ్గిపోవటం వల్ల కొనుగోలు శక్తి తగ్గుతుంది. ప్రజలకు ఆదాయం తగ్గటంతో సరుకులు అమ్ముడుపోక మాంద్యం నెలకొంటుంది. పరిశ్రమలు మూతపడతాయి. వారానికి 90 గంటల పని వల్ల కార్మికులు, ఉద్యోగులు 10 సంవత్సరాలలోనే అశక్తులై రోగాల బారినపడి పని చేయలేని స్థితికి చేరతారనేది నిపుణుల అభిప్రాయం.

# పట్టణాభివృద్ధి పనులు కట్టు దిట్టంగా చేపట్టాలి

**- మే 20 నాటికి లబ్ధిదారులకు 2బీ.హెచ్.కే ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలి- తడి చెత్త పోడి చెత్త సేకరణ పై విస్తృత ప్రచారం కల్పించాలి -పట్టణంలో ఆస్తి పన్ను 6 కోట్లకు పెంచుకునేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు-పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి మే 07 ( తెలంగాణ పత్రిక) ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే పట్టణ అభివృద్ధి పనులను కట్టుదుట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూపట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సీవరేజి లైన్ మొదలగు మౌలిక వసతుల పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగు నీటి సరఫరా పకడ్బందిగా ప్రతి ఇంటికి జరుగుతుందో లెదో పరిశీలించి 15 రోజులలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి లబ్ధిదారుని పేరు పై విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వాలని, మే 20 నాటికి లబ్ధిదారులకు ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి 2 బీ.హెచ్.కే ఇంటికి పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు అందాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద 25 కిలో మీటర్ల పైప్ లైన్, 3 ట్యాంకులు, 2 వేల ఇండ్లకు కనెక్షన్ మంజూరు జరిగిందని ,వీటినిసకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో చేపట్టిన సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనుల పై నివేదిక అందించాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో పట్టణ ప్రగతిని అంచనా వేస్తూ ప్రతి రోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ సూచించారు. వేసవి కాలంలో పట్టణంలో ఎక్కడా కూడా త్రాగు నీరు ఇబ్బంది రావద్దని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొవాలని కలెక్టర్ సూచించారు. మే చివరి నాటికి పెద్దపల్లి పట్టణంలో ఎక్కడా డార్క్ స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్దపల్లి టౌన్ లో కమర్షియల్ కార్యకలాపాలు జరుగుతున్న భవనాలు, ప్రజల నివాసాల నుంచి వసూలు చేసే ఆస్తి పన్నును సమీక్షించుకోవాలని, సంవత్సరానికి కనీసం 6 కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు జరిగేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఉన్న లేఔట్ ప్రతిపాదనల పై కలెక్టర్ చర్చించారు. పట్టణంలో ఎక్కడా కూడా అక్రమ లేఔట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ నుంచి తీసుకున్న అనుమతి కంటే అధికంగా ఫ్లోర్ నిర్మించే వారి పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలన్నారు.పారిశుధ్య నిర్వహణ పై కలెక్టర్ సమీక్షిస్తూ, తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం పై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. డిసెంబర్ 31 వరకు 100% సేగ్రిగేషన్ సాధ్యం కావాలని అన్నారు. ప్రజల ముందే చెత్త వెసి తడి చెత్త, పోడి చెత్త వేరు చేయడంలో మున్సిపల్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను చూపించాలని వేరు వేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి అందించే ప్రజలను సన్మానించాలన్నారు.పట్టణంలో ఎక్కడా విద్యుత్ 3వ వైర్ లేకుండా ఉ ండటానికి వీలు లేదని అన్నారు. పట్టణంలో 3వ విద్యుత్ వైర్ పెండింగ్ ఉన్న చోట్ల వెంటనే చేపట్టాలని అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ అధికారులతో విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్ యాదవ్ కు పార్టీలో సముచిత స్థానం..

**- రాజకీయంగా రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంది.. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతం..మాజీ మంత్రి హరీష్ రావు ప్రశంసలు..-రానున్న పదవుల పంపకాల్లో సముచిత స్థానం దక్కుతుంది..మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ యాదవ్.. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తాం..ఏ బాధ్యత ఇచ్చినా సంతోషంగా పని చేస్తాం..మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే మా లక్ష్యం..భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మే 07,( తెలంగాణ పత్రిక )ఉద్యమ స్ఫూర్తితో శేరిలింగంపల్లిలో పార్టీ కోసం ముందుండి పోరాడాలని బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్ కు మాజీ మంత్రి, భారాస సీనియర్ నేత హరీష్ రావు సూచించారు. పార్టీలో మంచి భవిష్యత్ ఉ ంటుందని, త్వరలో జరిగే పదవుల పంపకాల్లో అవకాశం దక్కనుందని వెల్లడించారు. హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో ఆయనను రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేతో జరిగిన వివాదం నాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. రవీందర్ యాదవ్ ముందుండి పోరాడారని హరీష్ రావుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వివరించారు. స్థానికంగా మంచి పేరున్న యువనేతగా రవీందర్ యాదవ్ ఎదుగుతున్నారని కొనియాడారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో భారాస పార్టీనే రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. శేరిలింగంపల్లిలోని ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని, మరోసారి అలాంటి పొరపాట్లు జరగవని వెల్లడించారు. ప్రజా సమస్యలపై పోరాడాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. త్వరలోనే గుడ్ న్యూస్ ఉంటుందని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతమని ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్



మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్లుగా తెలిపారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ఎంత మంది పార్టీలు మారినా రానున్న అన్ని ఎన్నికల్లో భారాస గెలుపును ఎవరూ ఆపలేరని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన సంతోషంతో పని చేస్తామని వెల్లడించారు..

## అధికారులు ధాన్యం

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలి



**కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, మే 7 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అధికారులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని, అకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్ లను కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పౌరసరఫరాలు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మార్కెటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాలు, సహకార, గ్రామీణాభివృద్ధి, ఆర్డీఓ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో గత ఏడాది కన్నా ఇప్పటివరకు 134% ఎక్కువగా కొనుగోళ్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 446 కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు 35161 రైతుల నుండి 257449.704 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో దొడ్డు రకం ధాన్యం 107343.600 మెట్రిక్ టన్నులు, సన్నరకం 150106.104 మెట్రిక్ టన్నులు కొనుగోలు వేయడం జరిగిందని వివరించారు. ఇప్పటివరకు 597.28 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగిందని, 9410 మంది రైతుల వద్ద నుండి 86331.520 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నకు 43.17 కోట్ల బోనస్ చెల్లించడం జరిగిందని తెలిపారు. ఆకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా ఉండేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. జిల్లాలో అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యమును త్వరగా కొనుగోలు చేసి ఎక్కువ కాంటా లు, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటుచేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వీణ, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు

# బుద్ధ పూర్ణిమ మహోత్సవాన్ని విజయవంతం చేద్దాం ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

కోరుట్ల (తెలంగాణ పత్రిక)మే 7ప్రపంచ మానవాళి చరిత్రలో అత్యంత గొప్ప ఆధ్యాత్మిక గురువు తథాగత గౌతమ బుద్ధిని జన్మదినం వైశాఖ పౌర్ణమి సందర్భంగా ఈనెల12న మెట్పల్లిలో నిర్వహించనున్న బుద్ధ పూర్ణిమ మహోత్సవమును విజయవంతం చేద్దామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు.బుధవారం కోరుట్ల లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహోత్సవ కరపత్రాలను అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డి, వుయ్యాల నర్సయ్యలతో పాటు నిర్వాహకులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ బుద్ధ భగవానుని జ్ఞానాన్ని 84 వేల స్థూపాలపై చెక్కించి అనేక శిలశాసనాలద్వారా వ్యాప్తి చేశారని సమత,ప్రజ్ఞ,కరుణ ద్వారా కామ, క్రోధ, లోభ, అసూయ ద్వేషాలను జయించే సత్యాన్ని గ్రహించిన మౌర్య చక్రవర్తి అశోకుడు,విశ్వజ్ఞాని బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ దు బౌద్ధం స్వీకరించారని స్వేచ్ఛ సమానత్వం ఈకార్యక్రమంలో నవయాన బుద్దిస్ట్ సొసైటీ అధ్యక్షులు దయ్య రఘువీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, ఎస్ ఎచ్ఎఫ్ అధ్యక్షులు షాహేద్ మహ్మద్ షేక్,అపీస్ అంబేద్కర్ సంఘాల డివిజన్ అధ్యక్షులు వుయ్యాల శోభన్,మాల మాదిగ కుల సంఘాల అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్, శనిగారపు రాజేష్ ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్,నాయకులు గొరుమంతుల సత్తయ్య, నీరటి నరేందర్, సామల్ల వేణు, గాలి నరేష్, మారంపల్లి నర్సయ్య, ముత్తయ్య,రాజయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



కోనరావుపేట మే 7 (తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కళ్యాణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ పాల్గొని,స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వారు వేడుకొన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,డైరెక్టర్ వెంగల వెంకన్న, నాయకులు గొట్టిపర్తి రవి, రామచంద్రం,తిరుపతి,మల్యాల మనోజ్,బొజ్జ మల్లేశం తదితరులు ఉన్నారు.

## జీతాలు లేక ఇబ్బంది పడుతున్న సిబ్బంది



వేములవాడ,మే,7, తెలంగాణ పత్రిక.తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ట్రెడ్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపుమేరకు బుధవారము వేములవాడ ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ 2025 మూడు నెలలుగా వేతనల విడుదల చేయాలని వేములవాడ ఏరియా ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. గత మూడు నెలల నుంచి వేతనాలు లేక ఇబ్బంది పడుతున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు . వేములవాడ ఏరియా ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో చల్మెడ లక్ష్మీ నరసింహారావు



కోనరావుపేట మే 7 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి కళ్యాణం ను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య,సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, మాజీ సర్పంచులు వెన్నమనేని వంశీ కృష్ణ,బొజ్జ మల్లేష్,గోపు పర్స రాములు, శ్రీనివాస్ గౌడ్,పొట్లపల్లి గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం అభివృద్ధికి సహకరించండి

మఠంపల్లి, మే 7(తెలంగాణ పత్రిక )ఉమ్మడి రామచంద్రపురం అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని రాష్ట్రనీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం ఉమ్మడి రామచంద్రపురం మాజీ సర్పంచ్ మాలోతు భీముడు నాయక్ కోరారు. బుధవారం ఆయన స్థానిక నాయకులతో కలసి మంత్రి ఉత్తమ్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలనుండి ఉమ్మడి రామచంద్రపురం బి ఆర్ ఎస్ పాలనలో అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నదని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా అన్నిరంగాలలో అభివృద్ధి పరచాలని మంత్రికి వివరించడం జరిగిందని సమస్యలపై మంత్రి ఉత్తమ్ సానుకూలంగా స్పందించారని అన్నారు.



## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత





బుధవారం మే 7 (తెలంగాణ పత్రిక) :బుధవారం ఉదయం మోతె వాగు నుండి కురిక్యాల గ్రామానికి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను గంగాధర ఎస్ హెచ్ ఓ స్వాతి పట్టుకున్నారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ ను స్థానిక పోలీస్ స్టేషనుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ స్వాతి మాట్లాడుతూ అక్రమ ఇసుకతో సంబంధం ఉన్న నలుగురిని బైండోవర్ చేశామని తెలుపుతూ అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించారు. అనుమతుల్లేకుండా ఇసుక రవాణా చేసిన, తవ్వకాలు చేపట్టిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గన్నోజు గోవిందమ్మ ఆరెకోడు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన రమ్యకు ఆర్థిక సహాయం





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 7):- ముమ్మిడి రమ్య 59వ డివిజన్ 10వ తరగతి పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణతను సాధించిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. గున్నోజు గోవిందమ్మ ఆరెకోడు విశ్వబ్రాహ్మణ సంఘ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు , తాడోజు వెంకట చారి విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు,తాటికొండ వెంకట చారీ , ఊలోజు రామాచారి ఆర్గనైజింగ్ సెక్రటరీ. పాల్గొని ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి వారి యొక్క అభిమానాన్ని చురగొన్నారు.

## ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం బృందం ఖమ్మంలో రూట్ వాచ్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 7):-గంజాయి కేసును గుర్తించింది ఇద్దరిని అరెస్టు చేశారు 2.6 కిలోల పొడి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు ఒక బైక్, ఒక మొబైల్ ఫోన్ తదుపరి దర్యాప్తు కోసం ఖమ్మం 1 %టానా% కి అప్పగించారు. అనంతరం సింగరేణిలో దాడులు నిర్వహించింది గంజాయి కేసును గుర్తించింది నలుగురిని అరెస్టు చేశారు 2.5 కిలోల పొడి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు ఒక బైక్ , ఒక మొబైల్ ఫోన్ తదుపరి దర్యాప్తు కోసం సింగరేణి %టానా% కి అప్పగించారుస్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రెండున్నర లక్షల రూపాయలు ఉంటుంది. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ రమేష్ మరియు సిబ్బంది కరీం, బాలు,సుధీర్, వెంకట్ ,హరీష్, హనుమంతరావు ,విజయ్ ఉపేందర్ పాల్గొన్నారు. సిబ్బందిని ఏఈఎస్ తిరుపతి అసిస్టెంట్ కమిషనర్ గణేష్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి అభినందించారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేసిన తుంబురు దయాకర్ రెడ్డి

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 7): ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని, వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన నాగార్జునపు.ప్రద్యుమ్న చారి కి రూ.60 వేల విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు.దయాకర్ రెడ్డి చేతులతో లబ్ధిదారుడికి అందించడం జరిగింది. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ.. ఆసుపత్రి చికిత్స కోసం భూక్యా.సురేష్ నాయక్ సహకారంతో గౌరవనీయులైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరు అయింది. ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,నవీన్,నగేష్,జాన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బాంగ్లాదేశ్ ప్రజలను తిరిగి వారి దేశాలకు పంపాలని ఆర్ డి వో కు వినతి పత్రం అందజేసిన బీజేపీ కార్యకర్తలు



మెట్టుపల్లి, మే, 07, ( తెలంగాణ పత్రిక )మెట్టుపల్లి డివిజన్ వ్యాప్తం గా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లిం వారిని గుర్తించి, వారిని వెంటనే వారి స్వదేశాలకు పంపించుట గురించి. పై విషయమై మెటుపల్లి డివిజన్ వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లిం వారిని గుర్తించి వారిని వెంటనే వారి స్వదేశాలకు పంపించాల్సిందిగా భారతీయ జనతా పార్టీ, పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఆర్డిఓ గారికి ఇవ్వడం జరిగింది పత్రం. రోహింగ్య ముస్లింలను గుర్తించి పంపించాలని ఆర్ డి వో నుకోరుతున్నాము. గత నెల ఏప్రిల్ లో పహల్గం లో భారతీయులపై జరిగిన మారణకాండ పై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లింలను దేశం నుండి వారి స్వదేశాలకు వెళ్లవలసినదిగా ఆదేశించింది. అటువంటి వారెవరైనా మన డివిజన్లో నివసించి వునట్లయితే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, వెంటనే స్పందించి అటువంటి వారిని స్వదేశాలకు పంపించాలని కోరుతున్నాము. ఇట్టి కార్యక్రమం అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నరేందర్ రెడ్డి. బిజెపి జిల్లా నాయకులు చింతల శ్రీకర్ గౌడ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్ తోకల సత్యనారాయణ విహెచ్ పీ నాయకులు మరి భాస్కర్ పోహార్ తుకారాం బిజెపి నాయకులు సుంకేఅశోక్ బొడ్ల నాగేష్ సుంకేటి విజయ్ బొడ్ల ఆనంద్ లోలపూ అనిల్ బొడ్ల నరేష్ సత్యనారాయణ గౌడ్ తొగిటి రమేష్ బత్తుల శ్రీనివాస్ కొయ్యల లక్ష్మణ్ మద్దెలలావణ్య పుల్ల సౌజన్య తప్పెట రజిని దండికే నరసయ్య ముక్క నరేష్ పుప్పాల భానుమూర్తి కటకం వేణు తునికి వేణుగోపాల్ తల్లోజి భాస్కర్ రాజయ్య శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల భారత త్రివిధ దళాలకు మాజీ ఎంపీ నామ అభినందనలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 7 ): న్యూఢిల్లీ/ఖమ్మం: పహల్గామ్ దాడి అనంతరం ఉగ్ర నిర్మూలన లక్ష్యంగా దేశ భద్రత కోసం ప్రాణాలు తెగించి పోరాడుతున్న భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) ధైర్య సాహసాలను మనం ఎప్పటికీ మరవలేమని ఈ సందర్భంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవటం పట్ల భారత త్రివిధ దళాలుకు అభినందనలు తెల్పుతూ బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు. బుధవారం తెల్లవారుజామున భారత భద్రతా దళాలు విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ద్వారా మళ్లీ ఒకసారి భారత పౌరులకు భద్రత కల్పించేందుకు సైన్యం ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో ప్రపంచానికి చూపించిందని కొనియాడారు. ఈ విజయవంతమైన ఆపరేషన్‌ను అభినందిస్తూ భారత సైనికులకు నామ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గత పదిహేడవ లోక్ సభలో చారిత్రాత్మక ది జమ్మూ %ఆ%



కాశ్మీర్ రీ ఆర్గనైజేషన్ సవరణ బిల్ లోక్ సభ లో ప్రవేశపెట్టినప్పుడు తమ నాయకుడు కేసీఆర్ సూచనలకు అనుగుణంగా నాడు బిఆర్ఎస్ లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా ఆ బిల్లుకు మద్దతు తెల్పడం తో పాటు పీఓకే ను ఇండియన్ కాశ్మీర్ గా చేయండని నాటి కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు.

## అర్హులైన నిరుపేదలకు దక్కని ఇందిరమ్మ ఇండ్లు

### - ఇందిరమ్మ కమిటీల పేర అర్హులకు అన్యాయం.. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి..



చిగురుమామిడి,మే07(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో ఈ జాబితాను రూపొందించడంలో ఆంతర్యం ఏమిటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు.బుధవారం రోజున మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇల్లు లేని వారికి, కిరాయి గృహాల్లో ఉన్న వారికి కాకుండా ఇందిరమ్మ కమిటీల పేరుతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు అనుకూలంగా ఉన్న వారికే ఇల్లు మంజూరు చేస్తున్నారని, అర్హులైన లబ్ధిదారులను పక్కన పెడుతున్నారని ఆయన అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకి మండలంలో కాంగ్రెస్ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని సోషల్ మీడియా గ్రూపులలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే పోస్టులు పెడుతున్నారని,హుస్నాబాద్ ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తక్షణమే స్పందించి మండలంలో అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,వీటి ఎంపికలో అధికారులను బలి పశువులను చేయకుండా పూర్తి పారదర్శకతను పాటించాలని డిమాండ్ చేశారు.మొదటి విడతలో ఎంపికైన గునుకుల పల్లె గ్రామపంచాయతీలో ఏఈ సమక్షంలో ముగ్గు పోసిన ఇంటికి బిల్లు రాకుండా అడ్డుకుంటున్నారని,400 చదరపు అడుగుల నుండి 600 వరకు ఉండాలనే నిబంధనను తొలగించాలని ఆయన కోరారు. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోతే ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య,సింగల్ విండో చైర్మన్ రమణారెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పెనుకుల తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి పేసరి రాజేశం పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పారిశ్రామిక రంగాల పైన సమావేశం

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా:ప్రతినిధి- సాయన్న ) మే 7 ( తెలంగాణ పత్రిక ) కేంద్ర ప్రభు త్వ పథకం కింద జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పారిశ్రామిక రంగాల పనితీరును మెరుగుపరిచేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇందులో భాగంగా జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంస్థ జిల్లాకు మేనేజర్ ఈడి సిఅసిస్టెంట్ మేనేజర్ ఈడిసి పోస్టులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇట్టి పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు మే, 10వ తేదీని చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు www.nimsme.gov.in వెబ్ సైట్ ను సంప్రదించాలని, ఇతర వివరాలకు జిల్లా మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం రూమ్ నెంబర్ F-5, కలెక్టరేట్ (IDOC)లో సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

## మైనారిటీ గురుకుల విద్యార్థులను సన్మానించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ,మే 7 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) విద్యార్థులు ఇష్టంతో చదివి ఉత్తమ జీవితానికి బాట వేసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లాలో మైనారిటీ గురుకుల విద్యార్థులు ఇటీవల ప్రకటించిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులను సాధించిన విద్యార్థులను బుధవారం తన ఛాంబర్ లో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఉత్తమ విజయాలతో స్ఫూర్తి పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజయాలకు కారకులైన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, ఆర్.ఎల్.సి., ప్రిన్సిపాల్, అధ్యాపక, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. జిల్లా మంచి పేరు తీసుకోవచ్చినందుకు వారి సేవలను కొనియాడారు. కామారెడ్డి మైనారిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు రెండవ సంవత్సరం బిపిసి లో జబ్రాన్ అలీ 991/1000 మార్కులతో రాష్ట్ర స్థాయి 7 వ ర్యాంక్, అఫ్రోజ్ 987/1000 మార్కులతో11 వ ర్యాంక్ సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో బీపీసీ బాన్సువాడ జూనియర్ కళాశాల విద్యార్థులు తవూర 435/440 మార్కులతో రాష్ట్ర 4వ ర్యాంక్, ఆఫ్తాబ్ 432/440 మార్కులతో రాష్ట్ర స్థాయి 7 వ ర్యాంక్ , ఎంపీసీ లో సాత్విక, రాంచరణ్ 461/470 మార్కులతో రాష్ట్ర 7వ ర్యాంక్ సాధించారని వివరించారు. పదవ తరగతి విద్యార్థులు నిక్షయ్ 581/600, రాహుల్ 575/600 మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, ఆర్.ఎల్.సి. కిరణ్ గౌడ్, ప్రిన్సిపల్స్ ఇంతియాజ్ అలీ, వెంకటరాములు, ధనలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నెమలికాల్వలో బస్ స్టాప్ దగ్గర ఎరువుల దుకాణం ప్రారంభం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 7. యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని నెమలి కాల్వ గ్రామంలో నాగర్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా ప్రోపరేటర్ అంబోజు అంజయ్య ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణం ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా పారిశ్రామికవేత వంగాల వాసుదేవ్ గౌడ్ పాల్గొని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల పది గ్రామాల రైతులకు ఎరువుల దుకాణం అందుబాటులో ఉంటుందని అన్నారు రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల విత్తనాలను ఎరువులను మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మద్దెల సందీప్ గౌడ్ బిక్షపతి గౌడ్ రమేష్ రేగు శీను శ్రీనివాస్ బిజెపి నాయకులు గోలనుకొండ అశోక్ కాశీనాథ్ ఎర్ర సోమిరెడ్డి చుట్టుపక్క గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి బలవన్మరణం



తంగళ్ళపల్లి,తెలంగాణ పత్రిక, మే07:ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం కేసీఆర్ నగర్ లో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..... కెసిఆర్ నగర్ కు చెందిన తాదూరి రామ్ కుమార్(38) స్థానికంగా ఎలక్ట్రిషన్, చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. గత ఆరు నెలలుగా సరైన పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్తాపం చెంది బుధవారం ఉదయం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చూసేసరికి వేలాడుతూ మగతాజీవిగా ఉన్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కి తరలించారు. భార్య అనిత, ముగ్గురు కుమారులు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే.వినీత రెడ్డి తెలిపారు.

## సంగారెడ్డిలో న్యాయవాదుల సంఘీభావ ర్యాలీ



కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూరకు మద్దతుగా జిల్లా కోర్టు నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ బుధవారం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఆపరేషన్ సింధూర కు రావడంతో ప్రతి విలేజ్ లోనూ ప్రతి పట్టణంలోనూ ఆపరేషన్ సింధూర్ వెరీ గుడ్ అని అందరూ అనుకుంటున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి అన్ని రాష్ట్రాలు అనుకూలంగా ఆపరేషన్స్ సింధూరకు సహా సంఘీభావం ప్రకటిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేష్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరుకుంటూ ప్రచారం చేసిన అధ్యాపక బృందం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 07అలేర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చేరాలంటూ అధ్యాపక బృందం ప్రచారం నిర్వహిస్తున్నారు.తెలంగాణా రాష్ట్రం లోనే అత్యున్నత క్వాలిఫికేషన్స్ తో పీజి,సెట్,ఎస్.ఎల్.ఈ.టి,నెట్,ఎం.ఈ.డి,పీ.హెచ్.డి మరియు బోధనలో అపార అనుభవమున్న అధ్యాపకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేర్ లో ఉన్నారని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు డిగ్రీ కళాశాలను సందర్శించి ఇక్కడ ఉన్న అన్ని వసతులను పరిశీలించి ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మీ పిల్లలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేర్ దోస్తు కోడ్ 4010 కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి చేర్పించాలని సూచించారు.కళాశాలలో బి.ఎస్సీ,బి. కామ్ మరియు బి.ఏ గ్రూపుల్లో వివిధ ఆప్షనల్స్ అందుబాటులో వున్నాయన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేర్ అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయిలో న్యాక్ బిం గ్రేడ్ ను సాధించి ఐ.ఎస్.ఓ గుర్తింపు,ఎన్.ఐ.ఆర్.ఎఫ్ రిజిస్ట్రేషన్,10 ఎకరాల స్థలంలో నిర్మించిన విశాలమైన అత్యున్నత ప్రమాణాలతో కూడిన తరగతి గదులు,ప్రయోగశాలలు,గ్రంధాలయం,ప్లేస్ మెంట్ సెల్,జాతీయ సేవా పథకం మరియు సువిశాలమైన ఆటస్థలంతో క్రీడా విభాగం కలిగి ఉందని,మన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అలేర్ లో ఈ విద్యా సంవత్సరం లో చేరి మెరుగైన భవిష్యత్తును పొందాలని,విద్యా వ్యాపారవేత్తల వ్యాపార ప్రలోభాలకు కావొద్దని సూచించారు."మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు హామీ మాది అడ్మిషన్ తీసుకునే బాధ్యత మీది."అనే స్లోగన్ తో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.దోస్త్ ద్వార అడ్మిషన్ మరియు ఇతర వివరాలకు కళాశాలలో సంప్రదించాలని తెలియజేశారు.



# నా బోర్డ్ నిధులు కోట్ల రూపాయల పనులటా!




**- ఐ టి డి ఈ నిధులతో ఆనకట్ట పనులు కొనసాగిస్తున్న వైనం ?- సమాచారాన్ని అడిగితే నిరాకరించిన ఇరిగేషన్ ఏ. ఈ.- కోట్ల రూపాయల ప్రజాధనం పై పెదవి విప్పని అధికారి- నన్ను అడగొద్దు డివిజన్ కార్యాలయంలో తీసుకోండి అంటూ నిరాకరణ- ప్రజాధనంపై ప్రశ్నించే హక్కు ప్రజలందరిదీ అంటూ ప్రజా గళం!-ఇటువంటి అధికారులకు కోట్ల రూపాయల పనులు నాచురకమే అంటూ హేతువులు ?**

అశ్వారావుపేట మే 7 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో ప్రజాధనం అంటే ఎవరికైనా అలసి అన్న విధానంతోనే ప్రజాప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు సైతం నిర్లక్ష్యం వహిస్తున్నారు ఇటువంటి ప్రజాధనం కోట్ల రూపాయలు అయితే ఇక చెప్పే పని ఏముంది ఎంతో కొంత ఖాతాలో వేసుకునే పనిలో పడతారు ఇటువంటి ప్రజాధనాన్ని ప్రజలు ప్రశ్నించకూడదని ఓ అధికారి చెపుతున్న సమాధానం అందర్నీ ఆలసింప చేసే విధంగా ఉంటుంది. పనులను నిజాయితీగా కర్తవ్యం గా నిర్వహించాల్సిన అధికారి నన్ను అడగవద్దు నన్ను పిలవద్దు ఏదైనా సరే డివిజన్ కార్యాలయంలో చూసుకోండి అంటూ చెపుతున్న సమాధానం పై ప్రజాధనాన్ని ప్రశ్నించే హక్కు ప్రజలందరికీ ఉంటుందో అంటూ ప్రజలు ప్రజా గళం తో ప్రశ్నిస్తున్నారు ఇటువంటి అధికారులకు కోట్ల రూపాయల పనులను విధి నిర్వహణలో అందజేస్తే నాశరకమై అంటూ హేతువుల సైతం వల్లిస్తున్న ఘటన ములకలపల్లి పట్టణంలో సంచలనం సృష్టిస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని ములకలపల్లి పట్టణ సమీపంలోని నీటి ప్రవాహానికి ఆనకట్ట ఏర్పాట్లకు గతంలో ఐటిడిఈ నిధులతో నా బోర్డు సహాయ సహకారాలతో సుమారు రెండు కోట్ల 50 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది ఇటువంటి పనులను కొనసాగుతున్న వీటి పనులు పర్యవేక్షించే ఇరికిషన్ ఇంజనీర్ ఏ ఈ షాబీర్ పాషా ప్రభుత్వ ఉద్యోగిని తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆనకట్ట సంబంధించిన వర్క్ ఐడియా మరియు ఎస్టిమేషన్ కాపీ ఇవ్వాల్సిందిగా మర్యాదపూర్వకంగా అడగగా నన్ను అడగవద్దు ! నాతో మీకు పని లేదు ! పని గురించి మీకు సంబంధం లేదు ? అసలు మీరు ఎవరో తెలియదు. మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. ఏదైనా ఉంటే డివిజనల్ ఆఫీసు నందు సంప్రదించి తీసుకోగలరు. అది పత్రాల రూపంగానే ప్రశ్నల రూపంగానే లేక పని విషయం కానీ నాకు చెప్పటం అనవసరం అనగా ఒక్కసారిగా ఆశ్చర్యం గురి చేసింది ఆ పత్రిక ప్రతినిధికి. ఓ ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి కూడా ఎంతో బాధ్యత కలిగిన అధికారి ఇటువంటి సమాధానాలు చెప్పటం కోట్ల రూపాయల పనులను పర్యవేక్షణ చేసేది సంబంధిత అధికారే అయినప్పటికీ ఇలాంటి ప్రశ్నల వర్షం కురిపించడంపై సర్వత్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

రెండు కోట్ల 50 లక్షల రూపాయల పనులు పై పెదవి విప్పని అధికారి !

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని ములకలపల్లి పట్టణ సమీపంలో ఓ ప్రధాన కాలువ కి ఆనకట్ట నిర్మాణానికి ఐ టి డి ఈ నిధులతో నా బోర్డు వారి సహకారాలతో సుమారు రెండు కోట్ల 50 లక్షల రూపాయల ప్రజాధనంతో ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది ఇటువంటి ఆనకట్ట పనులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ శాఖ సంబంధించిన మండల ఏ ఈ షబీర్ భాష ప్రభుత్వం ఉద్యోగి సమక్షంలో పనులను కొనసాగించటం ఆనందకరమే ఇటువంటి కోట్ల రూపాయల ప్రజాధనంపై ప్రతి పౌరుడు ప్రశ్నించిన సమాధానం చెప్పవలసిన అధికార యంత్రాంగం నన్ను అడగొద్దు! నాకు చెప్పొద్దు! నేను వినను ? మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి ! అంటూ చెబుతున్న సమాధానం యావత్తు నియోజకవర్గ ప్రజలని ఆశ్చర్యకరాన్ని గురిచేస్తుంది. ప్రజలకు సమాధానం చెప్పని అధికారిని విధులు నుంచి తొలగించాలి ప్రజా గళంప్రభుత్వ ఉద్యోగి ప్రజలు కడుతున్న పన్నులపై ఆధారపడి విధినిర్వహణాలు చేస్తున్నారు ఇటువంటి వారికి ప్రభుత్వం జీతభత్యాలు సమర్పిస్తున్నది కేవలం ప్రజలు వారి నిత్యవసర వస్తువులపై పన్నులు విధించి వచ్చిన ఆదాయాన్ని తిరిగి ప్రభుత్వ ఉద్యోగి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది అంటే ప్రభుత్వ అధికారులు ప్రజలకు సమాధానం కారులే ఎటువంటి ప్రశ్నన కైనా సమాధానం చెప్పవలసిన బాధ్యత యావత్తు ముఖ్యమంత్రి తోపాటు ప్రతి అధికారికి బాధ్యత కలిగి ఉంటుందని కొందరు నెట్టిజర్లు అధికారి తీరుపై తప్పు పడుతున్నారు కోట్ల రూపాయల పనులు



బాజితను తీసుకొని సమాధానం చెప్పటంలో మేకపోతు గంభీరాన్ని ప్రదర్శించటం సరి కాదని ఇటువంటి అధికారిని విధులు నుంచి తక్షణమే తొలగించాలంటూ మండల నియోజకవర్గ ప్రజలు ఎగిసిపడుతున్నారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి నా బోర్డ్ వారి సహకారంతో ఐటిడిఈ నిధులతో కొనసాగిస్తున్న కాలువ ఆనకట్ట పనుల వివరాలను తక్షణమే వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డులు పొందుపరచాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులను పకడ్బందీగా పూర్తి చేయాలి

### టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ప్రతినిధి మే 07 ( తెలంగాణ పత్రిక) విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ పాఠశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లో టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనుల పురోగతి వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో మాడల్ స్కూల్స్, గురుకులాలు, జడ్పీ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అదనపు తరగతులు, సైన్స్ ల్యాబ్ నిర్మాణం, కాంపౌండ్ వాల్ వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు ప్రారంభించాలని నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. రామగుండం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిన్నోవేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం క్రింద గోదావరిఖని పీజీ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు టెండర్ ఒప్పందం పూర్తి చేసుకుని మే 20 నాటికి పనులు ప్రారంభించాలన్నారు.జిల్లాలో చేపట్టిన చిల్డ్రన్ హెూమ్ నిర్మాణంలో పురోగతి సరిగ్గా లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేలా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. కోటి పది లక్షల రూపాయలతో చేపట్టే ఐటిఐ ఇన్నోవేషన్ పనుల టెండర్లు పూర్తి చేసి 5 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి అనితా శింగనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్యాకేజీ 22 పనులకు మోక్షం నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం



కామారెడ్డి , మే 7 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఎన్నో ఏళ్లుగా పెండింగ్?లో ఉన్న కాళేశ్వరం 22వ ప్యాకే జి పనులకు త్వరలో మోక్షం లభించనుంది. ఈ? పనుల కోసం తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు చేసింది. దీంతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి.కామా రెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం కాళేశ్వరం ప్యాకేజీ 22 పనులు చేపట్టింది. గత మూడేళ్లుగా ఎలాంటి నిధులు లేకపోవడంతో పనులు నిలిచిపోయాయి. తాజాగా ప్రభుత్వం ఈ ప్యాకేజీ పనుల కోసం రూ. 23.15 కోట్లు మంజూరు చేసింది. కాలువల కోసం భూమి సేకరించిన రైతులకు పరిహారం ఇచ్చేందుకు ఈ నిధులు మంజూరు చేశారు కాళేశ్వరానికి మరో 3 వేల ఎకరాలు అవసరంకాళేశ్వరం ప్యాకేజీ 20, 21, 22 పనులు కోసం మరో మూడు వేల ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. ప్యాకేజీ 22 కోసం ఇప్పటికే 619 మంది రైతుల నుంచి 316 ఎకరాలు సేకరించారు. తాజాగా రూ. 23.15 కోట్లు విడుదల కాగా.. అధికారులు వాటిని రైతులకు అందించనున్నారు. మరో మూడు వేల ఎకరాల కోసం రూ. 150 కోట్లు అవసరం ఉంటుందని అధికారులు ప్రతిపాదించారు. మిగతా పనుల కోసం రూ. 200 కోట్లు విడుదల చేస్తే పనులు పూర్తవుతా కాళేశ్వరం 80 శాతం కాలువలు పూర్తికాళేశ్వరం 20, 21, 22 పనుల్లో భాగంగా ఇప్పటికే కాలువల నిర్మాణం దాదాపు పూర్తయింది. మండలం కొండం చెరువు నుంచి 1.9 కిలోమీటర్ల అప్రోచ్ కెనాల్ ద్వారా యాచారం సొరంగంలోకి నీళ్లు రావాల్సి ఉంది. ఇక్కడి నుంచి 133 మీటర్ల ఎత్తులో 7.67 కిలోమీటర్ల పొడవైన లింక్ కెనా లింక్ కెనాల్ భూంపల్లి రిజర్వాయర్, అక్కడి నుంచి లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్, రిడ్జి కెనాల్ ద్వారా కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల రైతులకు నీరు అందించాల్సి ఉంది.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరు మల్లేశం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 07మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దివి 07:04బీ2025 రోజున ఆలేరు సిపిఎం పార్టీ మండల కార్యాలయం లో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరీ మల్లేశం మాట్లాడుతూ..మండలంలోని అర్హులైన పేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యాన్ని నివారించి అధికారులే అర్హులైన పేదలందరికీ ఇండ్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్ చూడడం అనేది నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకం కాకుండా పోతుంది , అధికారులు అట్టి రాజీవ్ వికాస పథకంలో అర్హులైన నిరుద్యోగులకు 6000 కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి పథకాన్ని అందిస్తామని చెప్తూనే,ఆ పథకంలో సిబిల్ స్కోర్ చూడడం ద్వారా లబ్ధిదారులను సగానికి పైగా తిరస్కరణకు గురి చేసేటట్లు గా ప్రభుత్వ నిబంధన లు లు తీసుకుని వస్తుంది.అట్టి నిబంధనలను తొలగించి




లబ్ధిదారులను అన్ని కార్పొరేషన్ల ద్వారా గుర్తించి పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూ దగాని సత్య రాజయ్య,పి క్క గణేష్,సంఘీ రాజు మిట్ట శంకరయ్య, చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి దరఖాస్తులు త్వరగా పరిశీలించి ఆన్లైన్ చేయాలి

### - జాబ్ ఏం చేస్తే కఠిన చర్యలు తప్పవు- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 07 (తెలంగాణ పత్రిక):ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి ఆన్ లైన్ ఎంట్రీ చేసి గ్రౌండింగ్ కొరకు సిద్ధం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అధికారులతో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎసిఎల్బి మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు వచ్చిన దరఖాస్తులను ఎంపిడిఓలు త్వరగా పరిశీలించాలని, అవసరమైన చోట స్వయంగా వెళ్లి నిర్ధారించుకొవాలని సూచించారు. పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పనుల్లో జాప్యం జరిగేలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఏ గ్రామంలో పనులు ఆలస్యం జరుగుతుందొ గుర్తించి అక్కడ ప్రత్యేక చొరవ కనబరచాలని తెలిపారు. ఒక్క అనర్హుడిని ఎంపిక జరగకుండా పకడ్బందీగా ఎంపిక ప్రక్రియ కొనసాగాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం కొరకు వచ్చిన యువత నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి బ్యాంకులకు పరిశీలన నిమిత్తం పంపించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి ఉపయోగపడే విధంగా ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ కొరకు స్థలాలు గుర్తించాలని, ప్రతి మండలంలో 5 గ్రామాల్లో కమ్యూనిటి సోప్ పిట్ లను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు.



జిల్లాలో కొత్తగా ఏర్పడిన అన్ని గ్రామపంచాయితిలలో డంప్ యార్డ్ లు ఉండేలా చూడాలని, వందశాతం సెగిరికెషన్ షెడ్ లు ఉండేలా చూడాలని, స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా గతంలో ప్రారంభించి ఇప్పటికే కొనసాగుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ హాస్టల్ లు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఇప్పుడు ఉన్న వాటికి అదనంగా టాయిలెట్లు అవసరమై నట్లయితె వాటి వివరాలు డిఆర్డిఓ కు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకిదేవి, హౌసింగ్ పిడి దామోదర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు



వనపర్తి జిల్లా పెబ్బేరు 07 మే ( తెలంగాణ పత్రిక)పెబ్బేరు పట్టణంలోశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలను బుధవారం ఆలయంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు కనుల పండువగా జరిపించారు. ఉదయమే అమ్మవారి మూల విరాట్ విగ్రహా ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు వెండి తొడుగుతో అందంగా అలంకరించి 102 గోత్రనామాలు కలిగిన హారాన్ని అమ్మవారి మెడలో వేశారు. కుంకుమార్చన, మహా మంగళహారతి, మహిళలందరరూ ఇంటి వద్ద నుంచి తీసుకొచ్చిన హారతులతో మహా మంగళ నీరాజనం ఇచ్చారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మన ఊరు %-% మన భజన కార్యక్రమంలో భాగంగా అయ్యప్పస్వామి, శివ మారుతి, షిర్డీ సాయి భజన మండలుల వారితో వాసవి మాత ఆలయంలో భజన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం హారతి, తీర్థప్రసాదాలకు ఆలయ అర్చకులు భక్తులకు అందజేశారు.పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు డి. మహేష్, రాధిక దంపతులు ఆలయానికి వచ్చిన భక్తులకు అల్పాహారం వితరణ చేశారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ లోని ప్రాథమిక సహకార సంఘంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంగారెడ్డి జిల్లా అదన కలెక్టర్ మధురై బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ రైతులు మా యొక్క ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని కలెక్టర్కు వేడుకున్నారు. వర్షాలు రావడం వల్ల మాకు ఇబ్బందిగా మారిందని తొందరగా కొనుగోలు కేంద్రాలు పెట్టి తొందరగా కొనుగోలు చేస్తే కొంచెం సహాయం చేసిన వారు అవుతారని రైతులు తెలిపారు. వరిలో తీమశాతం కూడా లేదు తొందరగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తే రైతులకు అండగా నిలిచిన వారు అయితారని రైతులు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని వీలైనంత తొందరలో కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తామని ఆమె తెలిపారు.



# కంపు కొడుతున్న పబ్లిక్ టాయిలెట్స్

## కన్నెత్తి చూడని కార్యదర్శి..?!





గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 7 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలి గాంధీ చౌక్ వద్ద గల పబ్లిక్ టాయిలెట్స్ దుర్వాసన వెదజల్లుతున్నది అందులోకి పోవాలి అనుకుంటే రోగాలు కొని తెచ్చుకోవడమే అంటున్నారు స్థానికులు గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన కనీసం కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గంభీరావుపేటకు చౌరస్తాగా గాంధీ చౌక్ ని పిలుస్తారు ముఖ్య బస్టాండ్ గా ఇక్కడినుండే సిద్దిపేట కామారెడ్డి సిరిసిల్ల తో పాటు పట్టణాలకు వెళుతుంటారు ఇక్కడ రోజువారి కూరగాయల సంత జరుగుతుంది ఇక్కడికి వేరే గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు పండించిన కూరగాయలు తీసుకవచ్చి అమ్ముతుంటారు ఎప్పుడు నిత్యం రద్దీగా ఉండే కూడలిలో ఈ పబ్లిక్ టాయిలెట్స్ లోకి పోవాలంటే దుర్వాసనతో ముక్కు మూసుకోవాల్సిందే అందులో నీటి సౌకర్యం కూడా లేకపోవడం చుట్టుపక్కల గ్రామాల నుండి మండల పనుల నిమిత్తం వచ్చేవారు ఈ పబ్లిక్ టాయిలెట్స్ చూసి గంభీరావుపేటలో గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది ఉన్నారా అంటూ చర్చించుకుంటున్నారు గ్రామ ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన నిమ్మకు నీరెత్త నట్టు వివరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు ఈ పబ్లిక్ టాయిలెట్స్ ను శుభ్రపరచి అందులో నీటి సౌకర్యం పెంచాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు




### భూ భారతి ద్వారా

# భూ సమస్యలకు పరిష్కారం..!

## - అక్కన్నపేట మండలంలో భూభారతి సదస్సులను నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు- రైతుల నుండి భూ సమస్యల ఫిర్యాదులను స్వీకరించిన హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి

హుస్నాబాద్ ప్రతినిధి మే 7 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టులో భాగంగా సిద్దిపేట జిల్లాలో అక్కన్నపేట మండలాన్ని ఎంపిక చేయడం జరిగింది. దీనిలో భాగంగా రెవెన్యూ అధికారులు బుధవారం భూభారతి అవగాహన సదస్సును అక్కన్నపేట మండలంలోని జనగామ గ్రామంలో నిర్వహించారు. అనంతరం రైతుల నుండి హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి భూ సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. ఎలాంటి భూ సమస్యలు ఉన్న ఈ భూభారతిలో దరఖాస్తు చేసుకోవాలని భూభారతితోనే భూముల కు శాశ్వత పరిష్కారం లభించే విధంగా రెవెన్యూ అధికారులు కృషి చేస్తారని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చినట్లు ఆయన అన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలను మినహాయించి.. మిగిలిన అన్ని సమస్యలపై వచ్చిన దరఖాస్తులను మే 1 నుంచి పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చే దరఖాస్తులను ఏ రోజుకా రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపుతామన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగాభూ సమస్యలను గుర్తించేందుకు భూ పరిపాలనా ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) ఆధ్వర్యంలో దరఖాస్తును తయారు చేసింది. అందులో దరఖాస్తు నంబరు, భూ యజమాని వివరాలను తొలుత నమోదు చేయాలి. ఆ తర్వాత పాస్ పుస్తకం ఉందా, లేదా? అనే వివరాలను, ఖాతా నంబరు, ఇంటి చిరునామా, 10వ కాలం కింద భూ సమస్యలను తెలపాలి. ఇందులో భూమి ఖుష్కి,



తరి అనే వివరాలను, పట్టా, ఇనాం, లావుణి, సీలింగ్, ప్రభుత్వ, భూదాన్, పోడు వంటి వివరాలనుబీ భూమి ఎలా వచ్చిందనే విషయాన్ని తెలియజేయాలి. భూ సమస్యలకు సంబంధించి.. కొత్త పాస్ పుస్తకం రాలేదు, పాస్ పుస్తకంలో వివరాలు తప్పుగా ఉన్నాయి, సాగులో ఉన్న భూమి కంటే పాస్ పుస్తకంలో నమోదు చేసిన విస్తీర్ణం తక్కువ ఉండడం, సర్వే నంబర్లు తప్పు వేయడం, పట్టాదారు పేరు తప్పు రాయడం, నిషేధిత జాబితాలో ఉండడం, సాదాబైనామా క్రమబద్ధీకరణ కాలేదు.. ఇలా 11 రకాల సమస్యలను నమోదు చేసే అవకాశం కల్పించారని ఆర్టీవో తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణం





కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 7జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల దుంపేట్ గ్రామంలో కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారు గా భావించే స్వయంభువు గా వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున పుణ్యాహవాచనము,శ్రీ విశ్వక్సేన ఆరాధన,మహాగణపతి పూజ, మాతృక ఆరాధన,మృత్ సంగ్రహణము,అంకురారోపణ కార్యక్రమము శ్రీ గరుడ ఆవాహనము – గరుడ కళ్యాణము స్థాపిత దేవత హవనము శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా భక్తుల సమక్షంలో కనుల పండగగా కొనసాగింది. సాయంకాలము శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ కార్యక్రమము గ్రామ పురవీధుల్లో అత్యంత వైభవంగా కొనసాగింది.స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పునీతులు కావడం జరిగింది.

# చి గోకు అమరు వీరులకు విప్లవ జోహార్లు

## వెలిదండలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 139 వ మే డే వార్షికోత్సవం



గరిడేపల్లి మే7 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల వెలిదండ గ్రామంలోని భారీ ప్రదర్శన నిర్వహించారు. బ్రిడ్జి దగ్గర కామ్రేడ్ వీసాల గోవిందు స్థూపంపై వీసాల బ్రహ్మయ్య జెండా ఎగరేయడం జరిగింది. బస్టాండ్ సెంటర్లో న్యూ డెమోక్రసీ దిమ్మెపై పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు జెండా ఎగరేయడం జరిగింది. స్కూల్ దగ్గర ఐ ఎఫ్ టి యు దిమ్మపై ఐఎఫ్టియు జిల్లా నాయకులు కామల్ల శ్రీను జెండా ఎగరేయడం జరిగింది. ఊర్లో పార్టీ దిమ్మెపై మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య జెండా ఎగరేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ పాల్గొని మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసత్వానికి గురి చేసే లక్ష్యంతో మతోన్మాద ఆర్ఎస్ఎస్, బిజెపి మోడీ, ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల కు వ్యతిరేకంగా మేడే సందర్భంగా కార్మికులకు పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది ప్రభుత్వ రంగ పారిశ్రామల అమ్మకాలను నిలిపివేయాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉపాధి కార్మికులకు సంవత్సరానికి 100 రోజుల పనిని కల్పించాలని కార్మిక వర్గానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి సకాలంలో కార్మికులకు జీతాలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మతోన్మాద బిజెపి మోడీ అమిత్ షా, ప్రభుత్వం అడవిలో ఉన్న విలువైన కనీ జ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కాగర్ పేరుతో అడవిలో నివసిస్తున్న అమాయకమైన ఆదివాసీల ఆనానికి పాల్పడుతుందని ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు దీనిని వ్యతిరేకించిన విప్లవకారులను మావోయిస్టులను, అంతమందిస్తున్నారని విమర్శించారు మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కాగర్ నిలిపివేయాలని అన్నారు. నాలుగు లేబర్ కోడలు వ్యతిరేకంగా మే 20వ తారీఖున జరగబోయే దేశ సార్వత్రిక సమ్మెను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఉదయగిరి ప్రగతిశీల,యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్, మాశెట్టి అంజయ్య,సిహెచ్ పెద్ద సాంబయ్య, అరుణోదయ జిల్లా నాయకులు గండు నాగేశ్వరరావు, చామకూరి వెంకటి,సిహెచ్ నారాయణ, గండు నగేష్, సిహెచ్ పర్వతాలు, సిహెచ్ పెద్ద సాంబయ్య, వీసాల బ్రహ్మయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కామల్ల శ్రీను, అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు చింతమల్ల అంజయ్య, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు వల్లపుదాస్ నరేష్, వల్లపుదాస్ వెంకటి, సిహెచ్ లక్ష్మయ్య, గండు మల్లయ్య, గండు రాంబాబు, పోటు మంగమ్మ, వల్లపుదాసు సంతోష్, జీలకర్ర ముత్తయ్య, సువార్త, రూపస్,నాగయ్య, నరసయ్య, లక్ష్మి కళ్యాణి, మేకల రాజేశ్వరి, గండు చంద్రకళ, పిల్లుట్ల రామయ్య, కే ధమాస్, పి డి ఎస్ యు నాయకులు కామల్ల ఉదయ్, కే అభి, కారంగుల నరేష్, కారంగుల సైదులు, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంకృషితో ఎదిగిన మొగిలిచర్ల సైదులు

## అభినందించిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 7): ఎల్ఐసి ఎండిఏటి ఏజెంట్ కేర్ సీనియర్ హెల్త్ ప్లానర్ ఖమ్మం జిల్లా రెడ్డి బిజినెస్ గ్రూప్ అధ్యక్షులు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మొగిలిచర్ల సైదులు స్వయంకృషితో చిన్నప్పటి నుంచి కష్టపడి తత్వం ఉన్న మనిషి అతను స్వయంగా ఎదుగుతూ అంచలంచెలుగా నేడు కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు స్థాయికి ఎదిగినారని అతన్ని ప్రశంసించినారు. కరాటే వేణు మాట్లాడుతూ చిన్నతనం నుండి కష్టపడుతూ చిన్నతనంలోనే తల్లి పోగొట్టుకొని తను చదువుతూ పరిస్థితులు ప్రభావం వల్ల ఏడో తరగతిలో చదువు మానేసి చిన్న చిన్న పనులు చేసుకుంటూ తన చెల్లెలికి పెళ్లి చేసి తను కూడా స్థిరపడ్డాడు. ఎన్నో కష్టాలు ప్రయాసలు పడుతూ అంచలంచలుగా ఎదుగుతూ ఖమ్మంలో ఒక బేకరీలో అసిస్టెంట్ గా జాయిన్ అయ్యి రెండు సంవత్సరాలు కాలంలో నిబద్ధత తో పని నేర్చుకుంటూ ఆ బేకరీ ని కొనుగోలు చేసి మేనేజర్ గారికి ఎదిగినాడు తర్వాత క్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు రాజకీయ ప్రవేశం చేసి పాలేరు ఇన్చార్జిగా కూడా పని చేసినారు తర్వాత క్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యూత్ కూసుమంచి ఇన్చార్జిగా



పనిచేస్తూ ఒకపక్క రాజకీయం మరోపక్క వ్యాపారం చేస్తూ ముందుకు వెళుతున్నారని కరాటే వేణు ప్రశంసించారు ఈ కార్యక్రమంలో నలుబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు సోలిపురం దుర్గారెడ్డి బీరెల్లి జానకిరెడ్డి ,సుచిత్ రెడ్డి బీరెల్లి నిహారెడ్డి మరికొందరు పాల్గొన్నారు

# వరిధాన్యం రవాణాకు లారీల కొరత రాకుండా చూడాలి

## - జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 07 (తెలంగాణ పత్రిక):వరిధాన్యం రవాణాకు లారీల కొరత రాకుండా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సిద్దిపేట అర్బన్ తహశీల్దార్ ను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వరిధాన్యం కొనుగోలు పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం పరిశీలించి ప్రస్తుతం ఎన్ని ట్రక్కుల ధాన్యం రవాణాకు సిద్ధంగా ఉందని.., వర్షాలతో ధాన్యం ఏమైనా తడిసిందా అని కొనుగోలు కేంద్రం నిర్వహణకులను అడుగగా... నాలుగు ట్రక్కుల ధాన్యం సిద్ధంగా ఉందని, గత సంవత్సరం ఈ కేంద్రం నుండి 60 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి మిల్లులకు పంపడం జరిగిందని ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నామని అకాల వర్షంతో తడిసిన వరిధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపుతున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరిధాన్యం తేమ శాతం రాగానే తూకం వేసి మిల్లులకు పంపాలని అన్నారు. రైతులకు త్వరగా పేమెంట్ అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్న 500 టార్పాలిన్ కవర్లను అకాల వర్షం నుండి ధాన్యం తడవకుండా ఉపయోగించాలని అన్నారు. అదనంగా రెండు ప్యాడి క్లీనర్ లను ఈ సెంటర్లో సమకూర్చుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజుకు సూచించారు. ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు లారీల కొరత రాకుండా పర్యవేక్షించాలని సిద్దిపేట అర్బన్ తహశీల్దార్ సలీం మియాను ఆదేశించారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ప్రభుత్వ చీఫ్ విప్ మహమ్మద్ షబ్బీర్ అలీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-7 నిజామాబాద్ పట్టణంలోని ఆంఅండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్) 15 చెక్కులను దాదాపు 12లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలోనీ పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం. రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా అందిస్తున్నాం మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు రాజీవ్ యువ వికాసం పథకముద్వర నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి దక్కుతుందన్నారు

# అధైర్య పడకు.. అండగా ఉంటాం :ఎమ్మెల్యే హరీష్ రావు

చిన్నకోడూరు, మే 07,( తెలంగాణ పత్రిక):సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం రామంచ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు పాతూరి నర్సారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆయనను పరామర్శించాడు. ఈ సందర్భంగా ఆయనతో హరీష్ రావు మాట్లాడుతూ అధైర్య పడవద్దు.. అండగా ఉంటామని బాధితుడికి భరోసా కల్పించాడు. ఆయనకు 5000 రూపాయల ఆర్థిక సాయం అందించాడు. అలాగే గ్రామ బిఆర్ఎస్ నాయకులతో గ్రామ అభివృద్ధి గురించి ఆరా తీశారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీకాంత్ యాదవ్, గ్రామ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, యాదవ రెడ్డి, రమేష్, భోగి రామచంద్రం, నాయకులు పిల్లి రాజు, బోదాస్ స్వామి, గుగ్గిళ్ళ పరుశరాములు, నాగన్న రామచంద్రం,కొమ్ము యాదగిరి, రాము, ఎడ్లరంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కుపాదం

## అవినీతి, అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వండి

**- ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్యే లేదు- మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీ కి అందించండి- సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ, వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం- ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం-సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం పిలుపు**

కొత్తగూడెం టౌన్ మే 07( తెలంగాణ పత్రిక) శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని, ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. మెడికల్ బోర్డు ప్రక్రియ లో అన్ ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం (06.05.2025) అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది. అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించింది. అవినీతికి బలైన బాధితులు, లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన మరియు ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదుదారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ.10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది. ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు మరియు ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది. అవినీతిని, అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని, సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే, ఉన్న వదిలి పెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. గతంలోనూ సింగరేణిలో అక్రమా లకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు



వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది. సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి విజీఏఎస్సిసిఏల్ మైన్స్.కామ్ కు సమాచారం ఇవ్వాలని సూచించింది.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 07యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి గ్రామానికి చెందిన బోడ పరుశురాములు పాడి ఆవు వ్యవసాయ బాయి దగ్గర ఉండడంతో మంగళవారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి ఇనుప స్తంభం మీద జంపర్ వైర్ కట్ అయి పాడి ఆవు మీద కరెంటు వైర్ పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది.ఆవు విలువ 80000 వేలు ఉంటుంది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

## వాసవి అమ్మవారి ప్రత్యేక పూజల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 07 రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం ఆర్యవైశ్యుల ఇలవేల్పు, కులదైవమైన శ్రీ వాసవి కన్యాకపరమేశ్వరి అమ్మవారి జన్మదినం పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారి చిత్రపటం ముందు పూజలు నిర్వహించారు.ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూర్ణకుంభంతో, వేదమంత్రాలతో స్వాగతం పలుకగా ప్రత్యేక పూజలు చేసిన బీర్ల అయిలయ్య గారు పూలమాల విశేషలులతో సత్కరించి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య దాతృత్వంతో ఆలయానికి వేసిన రంగులను ఆయన పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.ఆర్యవైశ్యులతో తనకు చిన్నప్పటినుండి స్నేహ సంబంధాలు కొనసాగుతున్నాయని,తన గెలుపులో మెజారిటీలో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు.క్రమశిక్షణ వర్తక వ్యాపారం ఇతరులతో నడుచుకునే విధానం ఓపిక పలు అంశాలలో ఆర్యవైశ్యుల ద్వారా నేర్చుకోవాలని అన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



చిట్యాల, (తెలంగాణ పత్రిక):బుధవారం రోజు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే మినీ క్యాంప్ కార్యాలయంలో చిట్యాల ,టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 47 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 47,05,452 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమాన్నుద్దేశించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అండగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. పేద ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. పంపిణీ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులు, అధికారులతో కలిసి గ్రూపు ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ స్వాములకు సామూహిక భిక్ష ఏర్పాటు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక,మే 7. వీణవంక మండల కేంద్రంలో బుధవారం హనుమాన్ స్వాములకు సాంబ శివ కిరాణం ఆధ్వర్యంలో సామూహిక బిక్ష ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని బీరన్న దేవాలయ ప్రాంగణంలో హనుమాన్ స్వాములకు సామూహిక భిక్ష కన్నుల పండుగ సాగింది. సాంబ శివ కిరాణం వారి ఆధ్వర్యంలో రకరకాల వంటకాలు తయారుచేసి, మధ్యాహ్నం సమయంలో హనుమాన్ కి నైవేద్యాల సమర్పించి, ప్రత్యేక పూజలు చేస్తూ, టెంకాయలు కొడుతూ.. సంకల్ప సిద్ధితో, శ్రీరామ నామాన్ని జపిస్తూ, హనుమాన్ స్వాములకు ప్రత్యేక వంటకాలను వడ్డిస్తూ, హనుమాన్ స్వాముల భజన పాటలతో హనుమాన్ కుటీరం దద్దరిల్లింది. అనంతరం సాంబ శివ కిరాణం యజమాని కంభంపాటి పున్నం చందర్ కు హనుమాన్ భక్తులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సామూహిక బిక్షలో గురు స్వాములు ముష్కి శ్రీనివాస్, ముద్దెర శ్రీనివాస్, మల్లెత్తుల సదయ్య, స్వాములు మల్లేష్, నరేష్, మహేష్, తిరుపతి, శంకర్, రంజిత్, శ్రీకాంత్, రణధీర్, వంశీ, నరేష్, మహేష్, అజయ్, అఖిల్,కన్నె స్వాములు పవన్, అఖిల్, సాత్విక్, రమేష్, సాయి, శివ, అవినాష్ తదితరులు హనుమాన్ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెసు ప్రభుత్వం:వైయస్సార్

**- దళారీలకు స్వర్గధామం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో దిన దిన గండంగా మారిన రైతాంగం పరిస్థితి- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 7 (తెలంగాణ పత్రిక)బుధవారం ఘట్కేసర్ మండలంలోని ఎదిలాబాద్ వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అరికారులు కాంగ్రెస్ నేతల అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన భూమిని చీల్చి అనేక ప్రకృతి విపత్తులను క్రిమి కీటకాలను ఎదుర్కొని పంటను పండించిన రైతన్నకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం ప్రతిసారి దొంగబుద్ధిని ప్రదర్శించడం పరిపాటిగా మారింది పూర్తిగా ఎండబోసిన వడ్లను మళ్లీమళ్లీ ఎండబోయాలని చెబుతూ పంట కొనుగోలు మాత్రం జాప్యం చేస్తున్న అధికారులు చోద్యం చూస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు వల్ల అకాల వర్షాలకు వడ్లు తడుస్తూనే ఉన్నాయి, మళ్లీ వాటిని యంత్రాల ద్వారా ఆరబెట్టాలనే ప్రభుత్వ నిబంధన అధికారుల ఆదేశాలు మతిలేనివి, పంట కొనుగోలను ఎగవేసే దుర్బుద్ధి జాప్యం వల్ల నీరసించిన రైతన్న దళారులకు తన శ్రమను తక్కువ రేటుకే అమ్ముకునేలా అధికారుల చర్యలు కనిపిస్తున్నాయి ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతన్నల కష్టాన్ని సరైన విలువ మద్దతు ధర చెల్లించి తక్షణమే కొనుగోలు చేయాలి.


## దేశ రక్షణలో సైనికులది వెలకట్టలేని పాత్ర



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,7(తెలంగాణ పత్రిక) :ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారత సాయుధ దళాలు పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలపై జరుపుతున్న దాడులను చూస్తుంటే చాలా గర్వంగా ఉందని సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడితో అమాయక దేశ ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఆ బాధతో దేశ మొత్తం కన్నీరు పెట్టిందని గుర్తుచేశారు. ఆ దాడికి ప్రతీకారంగా దేశ సాయుధ దళాలు ఉగ్రవాదుల స్థావరాల నిర్మూలనకు ఆపరేషన్ సింధూర్ పేరుతో తమదైన శైలిలో దాడులకు పాల్పడడాన్ని చూసి దేశ ప్రజలు సంతోషిస్తున్నారని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్టలేనిదని, సాయుధ దళాల పోరాటపటిమ దేశ ప్రజలకు గర్వకారణమన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన దాడులతో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో కనుమరుగు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## భారత సాయుధ దళల రాఫెల్ దాడి అంటే అట్లుంటది..!

### ఆపరేషన్ సిందూర్






సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 07 తెలంగాణ పత్రిక : పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది ప్రాంతాలపై భారత్ ఆర్మీ మెరుపుదాడులు చేసింది.అర్ధరాత్రి రాఫెల్ జెట్లతో విరుచుకుపడింది. భారత్ అత్యంత చాక చక్యంగా వ్యవహరించి.కేవలం ఉగ్రస్థావరాలను టార్గెట్ గా చేసుకుని ఎటాక్ చేసింది.తాజాగా ఈ ఆపరేషన్ సిందూర్ పై విదేశాంగ శాఖ,రక్షణ శాఖ సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు.విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ సీమంతర ఉగ్రవాదంలో 350 మంది భారతీయులు మృతి చెందారు,800కి గాయాలయ్యాయి.600 సైనికులు మృతి చెందారు.1400 మంది సైనికులు గాయపడ్డారు. ఇకపై ఇలాంటివి ఉండ కుండా ఉండేందుకు ఆపరేషన్ సిందూర్ చేపట్టామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ది రెసిస్టెన్స్ ఫోర్స్ (టి ఆర్ ఎఫ్) బాధ్యత తీసుకుంది.పాక్ ఉగ్ర సంస్థల కోసం టీఆర్ఎఫ్ పనిచేస్తుంది. టీఆర్ఎఫ్ ద్వారా ఎల్ఈటీ దాడులను భారత్ లో కొనసాగిస్తోందని అన్నారు. నిఘా వ్యవస్థల ద్వారా ఉగ్రదాడులకు పాల్పడిన వారిని గుర్తించాం.అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోంది. భారత్ పై రానున్న రోజుల్లో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఉగ్రసంస్థల మౌలిక వసతులను ధ్వంసం చేసేలా ఆపరేషన్ సిందూర్ జరిగిందని విక్రమ్ మిస్రీ అన్నారు.ఇండియన్ ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ అర్ధరాత్రి 1.05 నిమిషాలకు ప్రారంభమైంది. 1.30 నిమిషాలకు ముగిసిందని తెలిపారు. ఆ 25 నిమిషాల వ్యవధిలోనే తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడం జరిగిందని చెప్పారు. ఈ ఆపరేషన్ లో పాక్ లోని టెర్రర్ ఇండక్షన్ లతో పాటు ట్రైనింగ్ సెంటర్లను ధ్వంసం చేశామని తెలిపారు. అఫ్జల్ కసబ్ కూడా ఇక్కడే ట్రైనింగ్ తీసుకున్నాడు. ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారంతో ఈ దాడులు చేశామని సోఫియా ఖురేషి చెప్పారు.వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ మాట్లాడుతూ "పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులకు, వారి కుటుంబాలకు న్యాయం చేయడా నికి భారత సాయుధ దళా లు ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించాయి. తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ధ్వంసం చేశారు.పౌర, మౌలిక సదుపాయాలకు నష్టం జరగకుండా,పౌరుల ప్రాణాలను కోల్పోకుండా ఉండటానికి ఈ ప్రదేశాలను ఎంపిక చేసే అన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు:జిల్లా కలెక్టర్



నిర్మల్ జిల్లా:- (ప్రతినిధి-సాయన్న ) మే 7 (తెలంగాణ పత్రిక ) ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని, పలు మండలాల్లో ఆక్రమణకు గురైన కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను గుర్తిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు నాలుగు మండలాల్లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని కబ్జా చేసిన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత ఆరు నెలలుగా జిల్లాలోని వివిధ మండలాల్లో నిర్వహిస్తున్న ఆక్రమణల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఈ భూములు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. నిర్మల్ గ్రామీణ మండలంలో 35.03 ఎకరాలు (రూ.5.77 కోట్లు), భైంసా మండలంలో 18.31 ఎకరాలు (రూ.2.07 కోట్లు), నర్సాపూర్(జి) మండలంలో 16 ఎకరాలు (రూ.2.04 కోట్లు), లోకేశ్వరం మండలంలో 12.25 ఎకరాలు (రూ.1.34 కోట్లు) మొత్తం 82 ఎకరాలలు అన్యాక్రాంతం అయిన కోట్లాది విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆక్రమణదారులపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వ భూముల ఆక్రమణల గుర్తింపు ప్రక్రియ పలు మండలాలోని 260 ఎకరాలలో కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రెవెన్యూ, అటవీ భూములు, చెరువు శిఖం భూములు, సాగునీటి ప్రాజెక్టుల కాలువలు తదితర భూములను అక్రమంగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగిస్తామని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం చేసిన మెరుపు దాడి భారత సైనికుల ధైర్య సాహసాలకు నిదర్శనం..

### బిజెపి సోషల్ మీడియా నాయకుడు చింతకింది సురేష్ ..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,7 (తెలంగాణ పత్రిక): పహల్గామ దాడి తర్వాత భారత ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ కు చెందిన 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడి చేయించి భారత సైన్యం సత్తా ఏమిటో ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని అని నిజమైన దేశభక్తి కలిగిన నాయకుడు భారత ప్రధాని గా ఉంటే కొన్ని సాహసోపేతమైనటువంటి నిర్ణయాలు తీసుకోవడం వలన దేశ ప్రజల భవిష్యత్తు దేశం బాగుంటుందని చింత కింది సురేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పహల్గామ లో వీరమరణం పొందిన వారి కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పాకిస్తాన్ ఐఎస్ఐ తీవ్రవాదుల బెదిరింపులకు భయపడేది లేదని దేశ ప్రజలంతా ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రవాదులకు రుచి చూపిస్తున్నారని మన భారత సైనికులు పాకిస్తాన్ బార్డర్ అవతలికి వెళ్లి యుద్ధం చేయగల దమ్ము ధైర్యం సాహసం కలిగిన సైనికులు ఉన్నారని మోడీ సైనికులు



తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే దేశం ఉనికి ఉండదని యావత్ దేశ ప్రజలంతా నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ ద్వారా తీసుకున్న నిర్ణయాన్ని దేశ ప్రజలంతా స్వాగతిస్తున్నారని పహల్గామ మృతుల ఆత్మలు శాంతిస్తాయని అన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం



ఆదిభట్ల మున్సిపాలిటీ మే 07 (తెలంగాణ పత్రిక):-ఆదిభట్ల మున్సిపాలిటీలోని అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు బుధవారం ఉక్కుపాదం మోపారు.ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని టీసీఎస్,మంగల్ పల్లిలో పరిమితికి మించి నిర్మించిన భవనాలను సంబంధిత అధికారులతో కమిషనర్ బాలకృష్ణ స్వల్పంగా కూల్చివేశారు.గతంలోనే నిర్మాణ యజమానులకు నోటీసులు కూడా జారీ చేశామని కమిషనర్ అన్నారు.ఈ నేపథ్యంలో అనుమతులు ప్రకారం నిర్మాణాలు చేపడితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని,లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ హెచ్చరించారు.ప్రతి రోజు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తామని అన్నారు.

# తెలంగాణ ఆర్టీసీ... దేశానికే రోల్ మోడల్!

**- మహాలక్ష్మి పథకంపై మహిళలను ఆరాతీసిన మంత్రి.!**

**- బస్సులో ఎక్కి... ప్రయాణికుల యోగక్షేమాలు అడిగిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 07 (తెలంగాణ పత్రిక):లంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ వ్యవస్థ భారతదేశానికి ఒక రోల్ మోడల్ గా నిలిచిందని రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లాలోని రాజీవ్ రహదారిపై దుద్దెడ టోల్ గేట్ నుండి సిద్దిపేట కలెక్టరేట్ వరకు కరీంనగర్ డిపో ఆర్టీసీ బస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రయాణం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రి తమ సమస్యలు అడిగి తెలుసుకోవడంపై సదరు ప్రయాణికుల హర్షం వ్యక్తంచేశారు. బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో ముచ్చటి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ ద్వారా అందుతున్న ఉచిత ప్రయాణంపై ఆరా తీశారు. ఉచిత ప్రయాణంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళా ప్రయాణికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కరీంనగర్ డిపోకి చెందిన ఎక్స్ ప్రెస్ బస్సులో చాలా వరకు మహిళా ప్రయాణికులు ఉండడంతో మహా లక్ష్మి పథకాన్ని మహిళా ప్రయాణికులు చాలా బాగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. ఆర్టీసీ కి ప్రతి నెల



ప్రభుత్వం 330 కోట్లు చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తే... తాము ఆర్టీసీని నిలబెట్టామని తెలిపారు. ఆర్టీసీలో కొత్త బస్సులు కొనుగోలు చేశామని, దేశానికి తెలంగాణ ఆర్టీసీ రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. తమకు బస్సులో ఉచిత ప్రయాణం వల్ల చాలా డబ్బులు ఆదా అవుతున్నాయని రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని మహిళలు మంత్రికి తెలిపి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా బస్సులో ప్రయాణిస్తున్న మహిళలు పురుషులు విద్యార్థులు మంత్రితో సెల్ఫీ ఫోటోలు తీసుకుని సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదువుకోవాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్ , కండక్టర్ తో మాట్లాడుతూ ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేస్తామని... నిన్న జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో కూడా చెప్పమన్నారు. సమ్మె పై వెనక్కి తగ్గి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసినందుకు ఆర్టీసీ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.

# అల్లూరి సీతా రామరాజు చరిత్ర మనందరికీ ఎంతో స్ఫూర్తి దాయకం...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 07:మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఈ రోజు కోటగల్లి లో మార్కండేయ మందిరం వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహం నికి నుడా ఛైర్మెన్ కేశ వేణు నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా కేశ వేణు మాట్లాడుతూ .. అల్లూరి సీతా రామరాజు చరిత్ర మనందరికీ ఎంతో స్ఫూర్తి దాయకం ఆ మహనీయుని సేవలు, ధైర్యం దేశ స్వాతంత్రం కోసం ఆయన చూపిన తెగువ చిరస్మరణీయం అన్నారు. ఇలాంటి గొప్ప యోధులు మన జీవనానికి ఆదర్శప్రాయం అన్నారు.ఈ కార్యక్రమం లోస్థానిక నాయకులు అంతరెడ్డి దేవేందర్ కొండపాక రాజేష్ అడ్వకేట్ సుదర్శన్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు



# సంగారెడ్డి జిల్లా కేంద్రం ఆసుపత్రిలో అన్నదానం

సంగారెడ్డి మే 7 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. బుధవారం అయ్యప్ప స్వామి వారి మంగళ హారతి ఇచ్చిన తర్వాత అయ్యప్ప స్వామి పేరిట ఆయనను నమ్మిన నేత స్వామి వారిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రం ఆస్పత్రిలోని ఆవరణలో, సాహితీ హాస్పిటల్ అధినేత రాము అన్నదానం నిర్వహించడం జరిగినది. అన్నదానం నిర్వహించడం వలన ప్రజలకు మేలు జరుగుతుంది కాబట్టి ఎండలు బాగా కొడుతుండడంతో కొందరికి నీళ్ళు దొరకడం ఉండదు కొందరికి ఎండకు అన్నం దొరకకపోవచ్చు కానీ, మన సేవా కార్యక్రమంలో పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఎండాకాలం కావున హాస్పిటల్ వచ్చే రోగులకు ఇబ్బంది లేకుండా ప్రతి బుధవారం అన్నదానం నిర్వహించడం జరుగుతుందని సాహితీ హాస్పిటల్ అధినేత రాము తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అందరూ చెబుతుంటారు కానీ నేను ప్రతి బుధవారం అన్నదానం చేస్తుంటాను అని ఆయన



సమాధానం చెప్పారు. ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్కరూ అవకాశం వినియోగించుకోవాలని ఆసుపత్రి రోగులు గాని తిండి లేనివారు గాని అన్నం తిని సంతృప్తి చెందాలని ఆయన కోరారు.

# నేటి యువత సీతారామరాజును ఆదర్శంగా తీసుకోవాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-7అల్లూరిసీతారామరాజును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. బుధవారం సీతారామరాజు వర్ధంతి సందర్భంగా నగరంలోని కోటగల్లిలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాల వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అల్లూరిది ఒక ప్రతేక అధ్యాయమన్నారు. అల్లూరి సీతారామరాజు పోరాటాలకు గుర్తుగా 125వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు,



మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్త లింగన్నను పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-7నిజామాబాద్ రూరల్ నియోజవర్గం గుపన్ పల్లి గ్రామానికి చెందిన దుద్దు లింగన్న...(బైపాస్ లింగన్న ) కి ఆరోగ్య సమస్య లతో బాధపడుతున్నందున నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పరమర్శించారు.. దుద్దు లింగన్న పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తో వెన్నంటుండి, పార్టీకి ఎంతో సేవ చేశారు. దుద్దు లింగన్నకు నేను నీకు,మీ కుటుంబనికి అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. వైద్య ఖర్చులు ఎంత ఖర్చయిన సీఎం తో మాట్లాడి ఎల్ ఓ సి ఇప్పిస్తానని అన్నారు.



# కల్తీ కల్లుపై ఉక్కుపాదం...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-7కల్తీ కల్లుపై ఉక్కుపాదంమోపుతామని యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ఏసీపీ సుబ్బరామిరెడ్డి అన్నారు. కల్తీకల్లుకు వ్యతిరేకంగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు ప్రచార ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. కల్తీ కల్లుపై ప్రజలను చైతన్యవంతులను చేసి ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కల్తీకల్లు వ్యాపారులు అక్రమసంపద కోసం అమాయకుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు.బోధన్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని కల్తీకల్లు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మహిళాసంఘాల ప్రతినిధులు పద్మాసింగ్, స్వప్న, ఆర్య సమాజ్ అధ్యక్షుడు ప్రదీప్



గుప్తా, సీఐ వెంకట నారాయణ, ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో ఆర్యవైశ్యుల బైకు ర్యాలీ

సంగారెడ్డి మే 7 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు వాసవి మహా సంస్థాన్ చైర్మన్ తో పాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో జరిగినది. ప్రభుత్వ అతిథి గృహం నుంచి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు బైక్ ర్యాలీ జరిగినది. జై వాసవి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు బైక్పై వెళుతుంటే జై వాసవి పరమేశ్వరి జయంతి అనుకుంటూ యువకులు గాని వాసవి సంస్థకు చెందినవారు అందరూ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఇలాంటి అప్పుడు వాళ్లు సేవా కార్యక్రమాలు కూడా చేస్తుంటారు సంగారెడ్డి లోని మీరు లేని కాలనీలకు రెండు డాక్టర్లు పెట్టి మీరు కూడా పోయిస్తారు కాబట్టి వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా వాళ్లు పెద్ద ఎత్తున ఆలయం చుట్టూ పక్కల వారికి పర్మిషన్ ఇచ్చి అందరూ రావాలని



దేవాలయ సంస్థకు సేవలు చేయాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆర్యవైశ్యులు ఆర్యవైశం సంఘం సభ్యులు మరియు అభిమానులు సంస్థ వారు అందరూ పాల్గొన్నారు.

# పరిపాలన చేతకాకపోతే... గద్దె దిగాలి

**- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 07 (తెలంగాణ పత్రిక):పరిపాలన చేయడం చేత కాకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే గద్దె దిగాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు హితవు పలికారు. సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ లోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో వర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద కొనుగోలులో పూర్తిగా విఫలం అయింది అన్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో కూర్చొని రోజు అందాల పోటీలపై సమీక్షలు చేస్తున్నాడు తప్ప రైతు సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు తెలిపారు. మూలిగే నక్కపై తాటి పండు పడ్డ విధంగా రైతు పరిస్థితి తయారయ్యిందన్నారు. గోనె సంచులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలు లో ఇంత ఆలస్యం కాలేదని



చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరిట ఐదు కిలోల ధాన్యాన్ని తగ్గిస్తున్నారని ఆరోపించారు. అప్పులు పుట్టడం లేదని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ఇప్పటికయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర మాటలు తగ్గించి ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని సూచించారు. వెంటనే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఆర్డీవో, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. రెవెన్యూ అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట మే 07 (తెలంగాణ పత్రిక)నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణానికి చెందిన 2వ వార్డు కమలాపురంలో ఈరోజు శ్రీ వెంకటేశ్వర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథులుగా హాజరై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో 2వ వార్డు ఇంచార్జ్ మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి కాంపెల్లి విజేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు కంచు రవి, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, పూజారి సారంగం, పాతరాజు బాలరాజు, లోడే చిన్నరాజు, వింతల



రాంరెడ్డి, గాదెగోని వీర సోమన్న, గాదెగోని అశోక్, షేక్ బాబా, హంసం ప్రశాంత్, పూజారి రాజేష్, శ్రీ వెంకటేశ్వర రైతు సంఘం సభ్యులు, రైతులు, పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ముదిరాజ్ పెద్దల ఆహ్వానం

నల్లబెల్లి మే 07 (తెలంగాణపత్రిక) నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామం లో ముదిరాజ్ కులస్తులు నిర్మించిన పెద్దమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవం పెద్దమ్మ తల్లి పోతరాజు లింగన్న విగ్ర ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ని ఆహ్వానించిన నారక్కపేట గ్రామ ముదిరాజ్ సంఘ పెద్దమనుషులు .ఈ కార్యక్రమం లో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్ ముదిరాజు కుల పెద్దలు కావటి శ్రీనివాస్ పెసరు కుమారస్వామి సిద్ధ రాంబాబు ఈర్ల ప్రశాంత్ పాల్గొన్నారు

## పహల్గాంలో జరిగిన ఉగ్రవాద చర్యకు..భారత్ ప్రతీకార చర్య

**- బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**



చిట్యాల,(తెలంగాణ పత్రిక)బీ ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ సైన్యం బుధవారం తెల్లవారు జామున మెరుపు దాడులు జరిపి..పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో మరియు పాకిస్థాన్ లో మొత్తం 9 చోట్ల భారత వైమానిక దళం ఉగ్రవాదుల స్థావరాలను నెల మట్టం చేసి..భారత ఆర్మీ సత్తా ఏమిటో పాకిస్తాన్ కు రుచి చూపించారని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఇది నయా భారత్ అని, భారత్ తో పెట్టుకుంటే ప్రతీకార చర్యలు తప్పవని..భారత సైన్యం నిరూపించిందన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ..వారికి ఆశ్రయం ఇస్తూ..సహకరిస్తుంటే చూస్తూ ఊరుకోదని నిరూపించిందన్నారు. సిందూర పేరుతో భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై రాత్రి మెరుపు దాడులు చేయడం పట్ల యావత్తూ భారత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వానికి,ప్రధాని నరేంద్రమోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మిత్ర హెచ్పి పంప్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ




కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 7 కథలాపూర్ మండల కేంద్రంలోని మిత్ర ఫీలింగ్ స్టేషన్ హెచ్పి పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు చలిగంటి వినోద్ కుమార్ తెలిపారు. వేసవికాలం దృశ్య మధ్యాహ్నం 12:30 నిమిషాల నుండి ప్రతిరోజు కస్టమర్లకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. హిందుస్థాన్ పెట్రోలియం %న్రూ% బంకులో ప్రతి 100 రూపాయల పెట్రోల్, డీజిల్ కొనుగోలుపై హెచ్పి పే ద్వారా కంపెనీ 2 రూపాయల క్యాష్ బ్యాక్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, రాము, రఫీ, తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో 80 ఫీట్ల మేర రోడ్డు విస్తరణ పనులు చేపడతాం



**- రోడ్డు సర్వే పనుల పరిశీలన.**
**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ.**

వేములవాడ, మే,7, తెలంగాణ పత్రిక.వేములవాడలో 80 ఫీట్ల మేర రోడ్డు విస్తరణ పనులు చేపడతామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. వేములవాడ పట్టణంలోని మూలవాగు నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ, భూసేకరణ విషయమై కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు.మంగళవారం వేములవాడ పట్టణంలో వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో సర్వే చేస్తుండగా పనులు పరిశీలించామని, గజానికి ధర ఎంతో ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేనందున గజానికి ధర ఎంతో ప్రకటించలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రోడ్డు డిజైన్, నిర్మాణ గడువు తదితర అంశాలపై ఎలాంటి ప్రకటన చేయబడలేదని వివిధ మీడియాల్లో వచ్చింది సరికాదని ప్రకటన లో జిల్లా కలెక్టర్ తెలిపారు.

## రాచమళ్ళకు నివాళు లర్పించిన మట్టా దయానంద్

సత్తుపల్లి, మే 07 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, గంగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచమళ్ళ సత్యనారాయణ మరణించగా వారి పార్థీవదేహాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుధవారం సందర్శించి, నివాళు ర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అలాగే అదే గ్రామానికి చెందిన పొట్లపల్లి సీతామాలక్ష్మి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలువేసి నివాళుర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, సత్తుపల్లి మండలం నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్డ్స్ తప్పనిసరి ప్రతి రైతుకు

**- కార్డు లేకుంటే ఎలాంటి పథకాలు వర్తించవు...**
**- కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలకు ఇదే ప్రామాణికం**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 07 :-ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామంలో బుధవారం రోజున రైతుల వివరాల నమోదు ప్రక్రియను ప్రారంభించారు.కోకస్ మన్నూర్ ఏఈఓ సుప్రియ మాట్లాడుతూ..రైతులకు 11 అంకెలతో ఆధార్ తరహాలో విశిష్ట గుర్తింపు కార్డులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం రైతుల నమోదు(ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రాజెక్టును చేపట్టింది. తెలంగాణ రాష్ట్రంలో సోమవారం వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో రైతుల నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా వ్యవసాయశాఖ కార్యాలయాల్లో నమోదుకు అవకాశం కల్పించారు. తర్వాత మీ సేవ కేంద్రాల్లో నమోదు చేసుకునేందుకు అనుమతిస్తారు. ఆధార్ సంఖ్యతో అనుసంధానమైన పట్టాదారు పాసు పుస్తకంలోని భూ యాజమాన్య వివరాలను అంతర్జాలంలో నమోదు చేసి రైతుకు గుర్తింపు కార్డును కేటాయిస్తారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన(ప్రధాన మంత్రి పంటల బీమా పథకం), మౌలిక వసతుల కల్పన వంటి పలు పథకాలను అమలు చేస్తోంది. సరైన గణాంకాలు లేకపోవడం, అందుబాటులో ఉన్న వాటికి సరైన ధ్రువీకరణ లేకపోవడం, పూర్తి నమోదు వివరాలు లేక పోవడం వంటి కారణాల వల్ల రైతులకు సకాలంలో పథకాలు అందడం లేదు. పలు అధ్యయనాల్లో ఈ విషయాన్ని కేంద్రం గుర్తించింది. ప్రస్తుతం సాగు భూములు, సాగవుతున్న పంటల వివరాలు మాత్రమే వివిధ రాష్ట్రాల నుంచి కేంద్రానికి అందుతున్నాయి. రైతుల వారీగా, సర్వే నంబర్ల వారీగా పంటల వివరాలు, ఇతరత్రా సమాచారం అందడం లేదు. వ్యవసాయ శాఖ డిజిటలైజేషన్ కు ఇది సమస్యగా మారింది. వీటన్నింటికీ పరిష్కారంగా విశిష్ట గుర్తింపు సంఖ్యతో ప్రత్యేక కార్డులు జారీచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 19 రాష్ట్రాలు కేంద్రంతో ఒప్పందం చేసుకొని నమోదు ప్రక్రియను పూర్తి చేశాయి. తెలంగాణలో వాయిదా పడడంతో ఇన్నాళ్లు నమోదు కార్యక్రమం కార్యక్రమం ప్రారంభం కాలేదు. ఎట్టకేలకు రాష్ట్రంలో "అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ" పేరుతో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం మండల వ్యవసాయ అధి కారులు(ఎంఏవోలు), వ్యవసాయ విస్తరణాధికారు (ఏఈవో)లకు తెలిపారు. అధికారులు నుంచి రాష్ట్రంలో నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓటీపీ ద్వారా వివరాల ధ్రువీకరణ.విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు రైతులు భూయాజమాన్య పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్, ఫోన్ నంబర్ తో మండల వ్యవసాయ అధికారి వద్ద గాని, వ్యవసా య విస్తరణాధికారి వద్ద గానీ నమోదు చేసు కోవాలి. వివరాలు నమోదు చేసిన వెంటనే రైతుల ఫోన్ కు వన్ టైం పాస్ వర్డ్(ఓటీపీ) వస్తుంది. ఓటీపీ ధ్రువీకరణ ద్వారా 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. ఈ సంఖ్యను కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అనుసంధానం చేస్తారు. పీఎం కిసాన్ పథకంలో తదుపరి విడత నిధుల విడుదలకు విశిష్ట గుర్తింపు కార్డు నంబర్ ని



పరిగణనలోకి తీసుకుంటామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది.రాష్ట్ర వ్యవసాయ పథకాలకు వర్తించదు..రైతుల విశిష్ట గుర్తింపు సంఖ్యకు రాష్ట్రంలో అమలయ్యే వ్యవసాయ పథకాలకు ఎలాంటి సంబంధం లేదు. రాష్ట్రంలో అమలయ్యే రైతు భరోసా, రుణమాఫీ వంటి ఇతర వ్యవసాయ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ప్రక్రియ రైతులకు రాష్ట్రంలో చట్టబద్ధ భూ యాజమాన్య హక్కులు కల్పించదని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూయాజమాన్య వివరాలే రాష్ట్ర పథకాలకు ప్రామాణికంగా ఉంటాయని రాష్ట్ర వ్యవసాయశాఖ స్పష్టం చేసింది...

# అభివృద్ధి పేరిట రాజన్న ఆలయం మూసేస్తే ఊరుకోం

**- దేవస్థానం అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు.**
**- బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ. వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్.**

వేములవాడ, మే,7, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో బిజెపి టౌన్ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సమావేశంలో వేములవాడ పట్టణ మరియు దేవస్థాన అభివృద్ధికి వ్యతిరేకం కాదని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఉద్యమాల కమిటీకి రాజన్న రక్షణ సమితి అని పేరు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ హాజరైనాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 15 వ తేదీ నుండి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి భాగంగా రాజన్న ప్రధాన ఆలయాన్ని మూసివేస్తున్నట్లు భక్తులకు దర్శనాలు నిలిపివేస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించినాయి. రాజన్న భక్తులకు పూజలు కోడే మొక్కులు దైవదర్శనాలు అన్ని భీమేశ్వర ఆలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు



అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో ఇట్టి విషయాన్ని రాజన్న రక్షణ సమితి పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. రాజన్న భక్తులకు యధావిధిగా రాజన్న ప్రధాన ఆలయంలో దర్శనాలు కల్పించాలని మరోవైపు ఆలయ అభివృద్ధిని కొనసాగించాలని రాజన్న రక్షణ సమితి రాజన్న అభివృద్ధిని ఆకాంక్షిస్తుంది అని. భక్తుల దర్శనాలు నిలిపివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ప్రతాప్ రామకృష్ణ పేర్కొన్నారు. వారణాసిలో గాని జోగులాంబ గాని దేవతమూర్తులను ముట్టకుండా దేవాలయాలను అభివృద్ధి చేయడం జరిగింది. వేములవాడ రాజన్న ఆలయంలో కూడా అదేవిధంగా దేవత మూర్తులను ముట్టుకోకుండా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి



చేయాలని ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయంలో లోపల ఉన్న దర్గాను తొలగించి గుడి చెరువు ప్రాంతంలో ప్రత్యేక స్థానంలో నెలకొల్పాలని రాజన్న రక్షణ సమితి నిర్ణయించింది. వీటిని అన్నిటికి నిరాశనగ మే 14, బుధవారం రోజున రాజన్న రక్షణ సమితి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణం పూర్తి బంద్ కు పులుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్, సంటి అంజిబాబు, గోపు బాలరాజు, మహంకాళి శ్రీనివాస్, బుజ్జి వంశీకృష్ణ, బిజెపి శ్రేణులు, కార్యకర్తలు వర్తక వ్యాపారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నీలి చిత్రాలను, అశ్లీల దృశ్యాలను డౌన్లోడ్ చేయవద్దు.. చూడవద్దు.!

**- జిల్లాలో 8 కేసులు నమోదు చేశామన్న సిపి అనురాధ**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 07 (తెలంగాణ పత్రిక):పిల్లల నీలి చిత్రాలను, అసభ్యకరమైన అశ్లీల దృశ్యాలను ఎవరు డౌన్లోడ్ చేయవద్దు.. చూడవద్దు... ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని , అలా చేస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లలు నీలి చిత్రాలను, అసభ్యకరమైన అశ్లీల దృశ్యాలు వాట్సాప్ లలో సెల్ ఫోన్లలో లాప్టాప్, కంప్యూటర్లలో, ఎవరు కూడా చూడవద్దు, డౌన్లోడ్ చేయవద్దు, మరియు ఫార్వర్డ్ చేయవద్దు, అలా చూసిన వారిపై కేంద్ర మినిస్టరీ ఆఫ్ హెూమ్ అఫైర్స్ నిఘా ఉందని చెప్పారు. అక్కడనుండి వాళ్ళు సమాచారం సేకరించి హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు సమాచారం అందించడం జరుగుతుందని... వెంటనే వారు సంబంధిత ఐపి నెంబర్ల ద్వారా



ఎవరు చూశారు... ఎక్కడ చూశారు... ఇక్కడ నుండి ఎక్కడికి ఫార్వర్డ్ చేశారు... అన్న విషయాలను సేకరించి సంబంధిత పోలీసులకు సమాచారం అందించడంతో అట్టి వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**జిల్లాలో 8 కేసులు నమోదు...**

ఇప్పటివరకు జిల్లాలో పిల్లల అశ్లీల చిత్రాలను చూసిన డౌన్లోడ్ చేసిన ఫార్వర్డ్ చేసిన వారిపై 8 కేసులు నమోదు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయడం జరిగిందని సిపి తెలిపారు. (సి ఎస్ ఇ ఏ ఎం) చైల్డ్ సెక్సువల్ ఎక్స్ ప్లాయిటేడివ్ అండ్ అబ్యూజ్ మెటీరియల్ ఎవరైనా డౌన్లోడ్ చేసిన, చూసిన, ఇతరులకు ఫార్వర్డ్ చేసిన వారిపై ఫోక్సో ఐటీ చట్టప్రకారం కేసులు నమోదు చేసి తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామాలను పట్టణాలను సందర్శించినప్పుడు చిన్నపిల్లల నీలి చిత్రాలను వాడకుండా, డౌన్లోడ్ చేయకుండా ఇతరులకు ఫార్వర్డ్ చేయకుండా చేస్తే వాటి పర్యవసానాలపై ప్రజలకు యువకులకు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

# అందాల పోటీలకు ఉన్న నిధులు ఫీజు బకాయిలకు లేవా?

**- డిగ్రీ పరీక్షలు వాయిదా పడుతున్న ప్రభుత్వం పట్టించుకోదా**
**- అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు**
**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

సిరిసిల్ల, మే 07,(తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక కళాశాలలు పరీక్షలు నిర్వహించలేక డిగ్రీ పరీక్షలు వాయిదా పడుతున్న విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంధని, ఫీజు బకాయిలు విడుదల చేయడానికి ప్రభుత్వం ఎందుకు అంత నిర్లక్ష్యం చేస్తుందని, అందాల పోటీలకు ఉన్న నిధులు విద్యార్థుల చదువులకు లేవా అని అందాల పోటీలపై సీఎం కి సమీక్షించే సమయం ఉంది కానీ విద్యార్థుల పరీక్షల నిర్వహణ పై సమీక్షించే సమయం లేకుండా పోయిందని, రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు ,కళాశాలలు అక్షరాలతో లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నాయని, ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వం వెంటనే డిగ్రీ పరీక్షలను నిర్వహించేల చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హెచ్చరించారు. బుధవారం రోజున సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నగరంలోని స్థానిక కార్మిక భవన్ లో నిర్వహించిన సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడరు.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక పోవడం మూలంగా డిగ్రీ కళాశాల యాజమాన్యాలు సెమిస్టర్ పరీక్షలు



నిర్వహించడం లేదని, రాష్ట్రంలోని కాకతీయ, పాలమూరు, తెలంగాణ, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలోని డిగ్రీ కళాశాలలకు ఫీజు బకాయిల విడుదల లేక కళాశాలల నిర్వహణ జరగడంలేదని, అప్పులు తెచ్చి మరి కళాశాలలు నిర్వహిస్తున్నామని ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు సెమిస్టర్ పరీక్షలు నిర్వహించమని ప్రకటించాయని, ఇప్పటికే అనేక యూనివర్సిటీలలో పరీక్షలు వాయిదా పడ్డ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీల నిర్వహణపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల చదువులపై పరీక్షల నిర్వహణపై లేదని, సీఎం రేవంత్ రెడ్డి అందాల పోటీలపై సమీక్షిస్తున్నారు కానీ పరీక్షలు ఎందుకు వాయిదా పడ్డాయి డిగ్రీ కళాశాలలతో చర్చించే సమయం లేదా అని ప్రశ్నిస్తున్నామని, ప్రభుత్వం దుబారా ఖర్చు తగ్గించి విద్యార్థులకు నిధులు ఇవ్వాలని, ఫీజు బకాయిల విడుదలపై ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా డిగ్రీ మూడో సంవత్సరం ఆరవ సెమిస్టర్ పరీక్ష రాసే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆ సెమిస్టర్ విద్యార్థులకు పరీక్షలు రాసి పాసై పోటీ పరీక్షలు రాయడానికి పీజీ సెట్,ఇతర సెట్లు రాయడానికి వీలు ఉంటుందని ఇప్పటికే సెట్ల తేదీలు కూడా వచ్చాయని, కానీ పరీక్షలు సరైన సమయంలో జరగకపోతే ఆ విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని, సీఎం రేవంత్ రెడ్డి ఫీజు బకాయిలను ఒకసారి సెటిల్మెంట్ గా విడుదల చేస్తామని మరొకసారి నెల నెల కొంత మొత్తం విడుదల చేస్తామని ప్రకటనలకే పరిమితం అవుతున్నారూ తప్ప విడుదల చేయడం లేదని,ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ బకాయిల విడుదలపై ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల చదువులకు ఆటంకాలు కలుగుతున్నాయని, విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి ఫీజు బకాయిలు విడుదల చేసి పరీక్షల నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో ప్రవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడి చేస్తున్నాయని, విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తల్లిదండ్రులు సహకారం ఉంటుందని ఆ విధంగా రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ ,కార్యదర్శి మంద అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు మల్యాల శ్రీజ, పెండేలా ఆదిత్య జిల్లా కమిటీ సభ్యులు పాటి ఈశ్వర్, మనల రజినీకాంత్, బట్టు నిశాంత్,కౌశిక్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో వేసవి సెలవుల సందర్భంగా టిహెచ్ ఆర్ పంపిణీ



రాయికల్ మే 7(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల సెక్టార్ లోని చింతలూరు, బోర్నపల్లి గ్రామాలలో బుధవారం రోజున ఐ సి డి ఎస్ జగిత్యాల్ సిడిపిఓ మమత ఆధ్వర్యంలో ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున అంగన్వాడి కేంద్రాలకు సెలవుల వచ్చినందున గర్భిణీలకు బాలింతలకు మరియు ప్రీస్కూల్ పిల్లలకి మరియు ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలందరికీ టి హెచ్ ఆర్ అనగా టేక్ హోమ్ రేషన్ ఇవ్వాలని ప్రభుత్వం తెలియపరచినందున అందులో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు మరియు ప్రతిరోజు ప్రీ స్కూల్ కు వచ్చే పిల్లలకు బియ్యం పప్పు నూనె మరియు ఎగ్స్ పొడి రేషన్ గా లబ్ధిదారులకు అందజేశారు... ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోని, ప్రతినిత్యం వాడాలని ఎండలలో బయటకి తిరగకుండా ఉండాలని, అత్యవసర వేళల్లో బయటకి వచ్చిన అవసరం ఉన్నట్టయితే ఓ ఆర్ ఎస్ వెంట తీసుకువెళ్లాలని తెలియపరచినారు మరియు అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలను మరియు పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు బరువులు పొడవులు చూడాలని వారు వయసుకు సరిపడా బరువు లేనిచో గృహ సందర్శన ద్వారా తగు కౌన్సిలింగ్ ఇస్తూ మరియు అతి తక్కువ బరువులో ఉన్న పిల్లలకి ఆకలి పరీక్ష పెట్టాలని అందులో పాస్ అయితే బాలామృతం ప్లస్ ఇవ్వాలని మరియు ఆస్పత్రికి రిఫరెన్స్ పంపాలని అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సువర్ణ, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు ప్రీస్కూల్ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు..

## పహల్గాంలో జరిగిన ఉగ్రవాద చర్యకు..భారత్ ప్రతీకార చర్య

**- అందోల్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ పటేల్**



అందోల్ ( మే 07తెలంగాణ పత్రిక)బీ ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ సైన్యం బుధవారం తెల్లవారు జామున మెరుపు దాడులు జరిపి..పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో మరియు పాకిస్థాన్ లో మొత్తం 9 చోట్ల భారత వైమానిక దళం ఉగ్రవాదుల స్థావరాలను నెల మట్టం చేసి..భారత ఆర్మీ సత్తా ఏమిటో పాకిస్తాన్ కు రుచి చూపించారని. వర్ గం అందోల్ నియోజకవర్గం బీజేపి పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ పటేల్ అన్నారు బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఇది నయా భారత్ అని, భారత్ తో పెట్టుకుంటే ప్రతీకార చర్యలు తప్పవని..భారత సైన్యం నిరూపించిందన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ..వారికి ఆశ్రయం ఇస్తూ..సహకరిస్తుంటే చూస్తూ ఊరుకోదని నిరూపించిందన్నారు. సిందూర పేరుతో భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై రాత్రి మెరుపు దాడులు చేయడం పట్ల యావత్తూ భారత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ పటేల్ కేంద్ర ప్రభుత్వానికి,ప్రధాని నరేంద్రమోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 07) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లోని హై స్కూల్ ల్లో ప్రతి రోజు ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు పిల్లలకు ఇష్టమైన ఆటలు వాలీబాల్,ఖో ఖో, కబడ్డీ, క్రికెట్,చిత్రాలేఖణం, డ్రాయింగ్, యోగ, చెస్, క్యారం,పచ్చిస్, అష్ట చెమ్మ, పులి మేక, వంటి ఆటలలో నిష్ణాతులు అయినా కోచ్ ల చే 15 రోజులు అనగా ఈ నెల 21 వరకు ఫ్రీ గా నేర్పించబడును, కాబట్టి ఈ అవకాశాన్ని వినియోగించుకొని గ్రామంలో ఉన్న మీ పిల్లలకి ఉపయోగించుకోగలరు. మరిన్ని వివరాలకు యోగ గురువు కృష్ణ హరి, మొబైల్ నెంబర్ 9492457832,మరియు కోచ్ ప్రేమ్ కుమార్, 9030920940 ని సంప్రదించగలరు.పిల్లలకి స్నాక్స్ సదుపాయం కూడా కలదు.

# స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు ఒక ప్రత్యేక అధ్యాయం

**- శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గౌటే గణేష్**

తెలంగాణ పత్రిక మే 7శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గౌటే గణేష్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఏ సుదర్శన్ పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్నాడు అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగి కులస్తుల ఇంట్లో జన్మించారు. అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో. రామరాజు తండ్రి వెంకట రామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ. 9వ తరగతి వరకు చదివిన అల్లూరి 1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పారు. సీతారామరాజు ప్రధాన అనుచరుడు, సేనాని గంటందొర. మిగిలిన అనుచరుల సాయంతో బ్రిటిష్ అధికారులపై విప్లవానికి అల్లూరి తెరతీశారు. 1922 ఆగస్టు 22న చింతపల్లి పోలీస్ స్టేషన్‌పై తొలిసారి దాడి చేశారు. 23వ తేదీన క్రిష్ణదేవీపేట పోలీస్ స్టేషన్, 24న తూర్పుగోదావరి జిల్లా రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌పై దాడిచేశారు. ఈ మూడు స్టేషన్లపై దాడి ద్వారా భారీగా ఆయుధాలను సేకరించుకొని విప్లవం ప్రారంభించారు. ఇక అక్కడి నుంచి వరసపెట్టి పోలీస్ స్టేషన్లపై దాడులు చేస్తూ బ్రిటిష్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు అల్లూరి. ఈ విప్లవాన్ని ఎలాగైనా అణచివేయాలని నిర్ణయించుకున్న బ్రిటిష్ ప్రభుత్వం మన్యంలో ముమ్మర చర్యలు చేపట్టి చాలా మంది రాజు అనుచరులను చంపేసింది బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను కాల్చుకు తినడం మొదలుపెట్టింది ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారు. 1924 మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామానికి సమీపాన సీతారామరాజు స్వయంగా లొంగిపోయారు సీతారామరాజుపై పగతో రగిలిపోతున్న బ్రిటిష్ అధికారులు ఆయన్ని చింతచెట్టుకు కట్టి కాల్చిచంపారు. మే 8న రాజు అనుచరులు ఆయన భౌతికకాయాన్ని క్రిష్ణదేవీపేటకు తీసుకువచ్చి తాండవనది పక్కన దహన క్రియలు జరిపారు సీతారామరాజు ఆశించి కలలుగన్న స్వాతంత్ర్యం ఆయన ఆత్మత్యాగం చేసిన 28 సంవత్సరాలకు ఆగస్టు 15, 1947న భారత ప్రజలకు లభించింది స్వతంత్ర ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోయారు




# ఎండపల్లి పీఏసీఎస్ నిర్వాహణ గూర్చి సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరిన సంఘ సభ్యుడు

**- నిర్దేశిత సమయంలో సమాచారం అందించకుంటే కోర్టును ఆశ్రయిస్తా**

**- దరఖాస్తుదారుడు ఎలుక రాజు**

వెల్గటూర్ మే07(తెలంగాణ పత్రిక)ఉమ్మడి వెల్గటూర్ (ఎండపల్లి )మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) లో జనవరి 01, 2018 నుండి మే 07, 2025 వరకు సహకార సంఘం నిర్వాహణ గూర్చి తను కోరిన వివరాలు నకలు పత్రాలతో అందజేయాల్సిందిగా సంఘ సభ్యుడు ఎలుక రాజు సమాచార హక్కు చట్టం-2005 ప్రకారంగా సీఈఓ కు దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ఎలుక రాజు మాట్లాడుతూ ఎండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పాక్స్) లో పనిచేస్తున్న సిబ్బంది జీతభత్యాల తో పాటు వారిని ఏ ప్రాతిపదికన ఉద్యోగంలో చేర్చుకున్నారననే వివరాలు, నేను కోరిన కాలపరిమితిలో సంఘం ఆధ్వర్యంలో ఎన్ని గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించారు. వాటి ద్వారా వచ్చిన లాభనష్టాల వివరాలు, లాభం వచ్చిన మొత్తాన్ని ఏ విధంగా ఖర్చు చేశారనే వివరాలు అలాగే సహకార సంఘం తరఫున ఏదైనా వ్యాపారం నిర్వహించిన అందులోని లాభనష్టాల వివరాలు,సహకార సంఘం ద్వారా ఎంతమంది రైతులకు ఎరువులు పంపిణీ చేశారు, సంఘ పరిధిలో నిల్వ ఉన్న ఎరువుల వివరాల తో పాటు సహకార సంఘంలో ప్రస్తుతానికి నిలువ ఉన్న నిధులు, సంఘం తరఫున రైతులకు అందించిన పంట, ఇతరత్రా రుణాల వివరాల ను తనకు సమాచార హక్కు చట్టం ప్రకారంగా నిర్దేశిత సమయంలో వివరాలు అందజేయాలని ఎండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ను కోరుతూ దరఖాస్తు సమర్పించినట్లు, నిర్దేశిత సమయంలో స్పందించి తనకు సమాచారం అందించని ఎడల ఉన్నతాధికారులకు విన్నవించి, అవసరమైతే కోర్టును ఆశ్రయించి సహకార సంఘ బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకునే విధంగా కార్యచరణ రూపొందించుకున్నానని ఎలుక రాజు వెల్లడించారు.



//సమాచార హక్కు చట్టం-2005//

తేది:07/05/2025

# హత్య కేసులో ఇద్దరు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 07 :- జైనథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, విచారణ, శిక్షణ విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు. నేరస్తులకు శిక్షలు పడడంలో తమ వంతు పాత్ర పోషించిన సిబ్బందికి అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గత రెండు సంవత్సరాల క్రితంతేదీ 04-01-2022 రోజున జైనథ్ మండలం వైఎస్ఆర్ కన్స్ట్రక్షన్ ఏరియా వద్ద జరిగిన హత్య కేసులో బుధువారం రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె ప్రభాకర్ రావు ముద్దాయిలు ఇద్దరికీ యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు ఇద్దరిని చరో 4000 చొప్పున జరిమానా విధించడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. నిందితుల వివరాలు. ఎ 1) షేక్ అస్లాం ఎస్/ఓ రుస్తుం ఆర్/ఓ, బంగారిగూడ. ఎ2) కోకాటి విజయ్ ఎస్/ఓ అనిల్ బంగారిగూడ. వీరిద్దరూ కలిసి తమ మిత్రుడైన ఇందూర్ గజానంద్ ఎస్/ఓ, గంగన్న న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆదిలాబాద్ చెందిన వ్యక్తి ని నమ్మించి తనకున్న హీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ ఎలాగైనా దొంగతనం చేయాలని కుట్రతో ఆదిలాబాద్ నుండి పథకం ప్రకారం జైనత్ వైపు చాందా మీదుగా తీసుకొని వెళ్ళినారు. డబ్బులు కావాలని ఉద్దేశంతో ఇందూర్ గజానంద్ ను కత్తితో గొంతు కోసి జైనథ్ శివారులోని వై ఆర్ కె కన్స్ట్రక్షన్ ఏరియా వద్ద పడేసి మృతుడైన గజానంద్ మోటార్ సైకిల్ దొంగతనం చేసి పారిపోయినారు. అదే రోజు విషయం తెలుసుకున్న ఎస్సై కే. జగదీష్ గౌడ్ స్థానిక సర్పంచ్ నుండి దరఖాస్తు తీసుకుని క్రైమ్ నెంబర్ 5/22 అండర్ సెక్షన్ 302, 382, 394, 201 ఆర్/ డబ్ల్యూ 24 ఐపిసి కింద కేసు నమోదు చేసి విచారించినారు, ఎస్సై బి పెర్సెన్ మరియు సీఐకే మల్లేష్ సహకరించక కే నరేష్ కుమార్ సిఐ గారు నిందితులను విచారించి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు, స్థానిక జిల్లా కోర్టు లో కోర్టు డ్యూటీ అధికారి జమీర్ 25 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ప్రభుత్వ న్యాయవాది పిపి మేకల మధుకర్ మరియు రహీం లు సాక్షులను విచారించి నేరం రుజువు చేయగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు గారు ఇద్దరు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా వేధించడం జరిగిందని తెలిపారు. కేసు నందు సాక్షులను విచారించి నేరం రుజువు చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ అభినందించారు.




# రోడ్డెక్కిన అన్నదాతలు, ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం

**- తాసిల్దార్ హామీతో రాస్తారోకో విరమించిన తెలంగాణ రైతు సంఘం**

తల్లాడ మే 7 (తెలంగాణ పత్రిక)మండల పరిధిలో మంగళవారం సాయంత్రం ఈదురుగాలతో కూడిన అకాల వర్షం అపార నష్టాన్ని మిగిల్చింది. రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఈదురు గాలులతో కూడిన వర్షం కావడంతో రైతులు బోరుమన్నారు, ప్రభుత్వం తమ ధాన్యాన్ని ఖరీదు చేయాలని,గున్ని సంచులు, ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తల్లాడ మండల కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహించారు, జాతీయ రహదారిపై రాస్తారోకో చేయడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి, ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో జరుగుతున్న నిర్లక్ష్యం వల్లనే తమ పంట నీటిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని , గన్ని సంచులు, పరదాలు, సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు, గత నెల రోజులుగా రైతులు రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబోసుకొని నానా తంటాలు పడుతుంటే ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రతి గింజ కొంటాం, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ, కల్లబొల్లి మాటలు చెప్పి అంతులేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఆచరణకు నోచుకోని మాటలు చెబుతూ రైతులను మోసగిస్తున్నారు అని ఆరోపించారు, ధాన్యం మార్కెట్ కి తెచ్చి 15 నుండి 20 రోజులు గడుస్తున్నా రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. అధికారుల్లో జవాబుదారితనం లేదని, రాజకీయ పలుకుబడి ఉంటేనే కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, తేమ పేరుతో ఐదు నుంచి పది కిలోల వరకు తరుగు తీయడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు, తేమచేత ఉన్న గన్ని సంచులు సకాలంలో ఇవ్వకుండా, కంట వేసిన బస్తాల లారీల్లో పంపకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు, ఇప్పటికైనా వెంటనే కొనుగోలు వేగవంతం చేయాలని లేని పక్షంలో రహదారులను దిగ్బందించి, వంట వార్పు కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు, సుమారు 45 నిమిషాలు ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు, తాసిల్దార్ సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని, 20వేల గన్ని సంచులు, నాలుగు లారీలు బుధవారమే పంపిస్తామని, మూడు రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, దీంతో రాస్తారోకోను రైతులు విరమించారు, ఈ కార్యక్రమంలో, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, పులి కృష్ణయ్య, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, కట్ట దర్గయ్య, ఏలూరు చలపతి రెడ్డి, ఐలూరి సత్యనారాయణ రెడ్డి, వర కిషోర్ రెడ్డి, జంగం కృష్ణారెడ్డి, అనుముల కృష్ణయ్య, కోలేటి ప్రసాద్, పగడాల కృష్ణారెడ్డి, కర్నాటి కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ పత్రిక రిపోర్టర్ చెవుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- ఈనెల 16న జరిగే సిపిఐ మహాసభను జయప్రదం చేయండి.**

**- కొమ్ముల భాస్కర్, అక్కన్నపేట సిపిఐ మండల కార్యదర్శి**

హుస్నాబాద్ ప్రతినిధి, మే 7 (తెలంగాణ పత్రిక)గత రెండు రోజుల క్రితం ఈదురు గాలులు, వడగండ్ల వానలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ అన్నారు అక్కన్నపేట మండలంలోని వివిధ గ్రామాలలో సిపిఐ బృందం వరి కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ రైతుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అనంతరం తెనుగుపల్లి



గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఈ నెల 16న గోవర్ధనగిరి లో జరిగే సీపీఐ అక్కన్నపేట్ మండల మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐ అక్కన్నపేట్ మండల సమితి ఆధ్వర్యంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు..అనంతరం మహాసభలకు తరలిరావాలని హమాలీ కార్మికుల,రైతులకు, ప్రజల దగ్గరకు వెళ్లి



ప్రచారం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేశ్,మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు జేరిపోతుల జనార్ధన్, బొజ్జపురి రాజు,మంద శ్రీనివాస్, నాయకులు సుధాకర్, శ్రీనివాస్,రవి,రమేష్,మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# మే 8 న ఇందిరా పార్క్ హైదరాబాద్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయండి...

**- ఎం ఎస్ పి(గిట్టుబాటు ధర) చట్టబద్ధం చేయడం కొరకుజరిగే రైతు ధర్నాను జయప్రదం చేయండిలి**
**- ఏఐయుఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాజన్న**



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక మే 8మే 8న తేదీన అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) ఆల్ ఇండియా కమిటీ, ఆధ్వర్యంలో రైతు.. రైతుకూలీల సమస్యలపై దేశంలో అన్ని రాష్ట్ర కేంద్రాలలో ధర్నా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు లో భాగంగా ఈ నెల 8న ఇందిరా పార్కు వద్ద ధర్నా చేపటనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజన్న బుధవారం తెలిపారు. రాష్ట్రసెంటర్ లో జరుగుతుంది. ఈ ధర్నాకు రాష్ట్ర , జాతీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతాంగ అన్నిరకాల పంటలకు( ఎం ఎస్ పి )ని చట్టబద్ధం చేయాలని, చిన్న, సన్న కారు మరియు మధ్యతరగతి రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పరస్పర సుంకాలకు లొంగొద్దని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని,నూతన వ్యవసాయ మార్కెట్ చట్టంను రద్దు చేయాలని,వ్యవసాయ కార్మికులకు నూతన వేతన కేంద్ర చట్టం రూపొందించి అమలు చేయాలని, ఉపాధి కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి, రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని,2006 అటవీ సమగ్ర హక్కుల చట్టం ప్రకారం పోడు సాగుదారులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఇవ్వాలని, భూమిలేని వారికి రెక్కల కష్టం పై బతుకుతున్న పేదలకు ఇండ్లు, నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఈ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 8న జరిగే హైదరాబాద్ ధర్నా చౌక్ లో జరిగే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వలస ఆదివాసీలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పాత్రలు మంజూరి చేయాలి...

**- ఆదివాసీ గూడేల్లో మౌలిక వసతులు కల్పించండి**
**- గిరిజనుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



కొత్తగూడెం టౌన్ మే 07( తెలంగాణ పత్రిక)రెండు దశాబ్ధాలకుపైగా పెనగడప అటవీ ప్రాంతాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. చుంచుపల్లి మండలం, పెనగడప గ్రామపంచాయతి పరిధిలోని పాలవాగు, జగ్గారం, మర్రిగూడెం, గడ్డిగుట్ట ఆదివాసీ గ్రామాల ప్రజల సమావేశం బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా వలస ఆదివాసీలను ఉద్దేశించి మాట్లాడారు. ఇతర రాష్ట్రాలనుంచి దశాబ్దాల క్రితం గిరిజన ఆదివాసీలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని, వీరికి రెవిన్యూ శాఖా ద్వారా ధ్రువీకరణ పత్రాలు జారిచేయండంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. జిల్లాలో 150కి పైగా ఆదివాసీ గూడేలు ఉన్నాయని, వీరిని స్థానికులుగా గుర్తించాల్సిన అవసరం ఉందని, వీరు విదేశీయులు కాదన్నారు. ఆదివాసీ గ్రామాల్లో వారికి కావాల్సిన త్రాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి సౌకర్యాలతో పాటు వైద్య సదుపాయం అందుబాటులోకి తెచ్చేవిదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు నీడాల సుధాకర్, కట్టా ఉదయ్, మన్నే వీరభద్దరావు, లక్ష్మణరావు, మన్నే మనోజ్ కుమార్, ఆదివాసీలు ముడివి భీమా, ముడివి చుక్కయ్య, చోడేమ్ భీమా, బాలరాజు, కొమరం భీమా, పద్దం నంద, పొదెం చందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఎక్స్రే మిషన్ రిపేర్ చేపించాలి

**- సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు**



కొత్తగూడెం టౌన్ మే 07( తెలంగాణ పత్రిక)ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఎక్రే మిషన్ రిపేర్ చేయించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ కి ఒక రోగిని వైద్య నిమిత్తం తీసుకెళ్తే డాక్టర్లు చూసి ఎక్స్రేరే తీయాలని చెబుతూ హాస్పిటల్లో ఎక్రే మిషన్ పనిచేయడం లేదని తెలియజేశారని అన్నారు. పేదలు డబ్బులు వెచ్చించి ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లే స్తోమత లేక ప్రభుత్వ హాస్పిటల్ కి వస్తున్నారని అలాంటి వారికి సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. హాస్పిటల్లో ఎక్రే మిషన్ పని చేయకపోయినా అధికారులు పట్టించుకోవడంలేదని తక్షణమే ఎక్రే మిషన్ రిపేర్ చేయించాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్ నర్సింగ్ పోస్టులు భర్తీ చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సరైన సౌకర్యాలు కల్పించకపోతే హాస్పిటల్ కి వస్తున్న ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# కేంద్రాలలోనే తూకం వేసిన వడ్లు...





**- తరలించాలని కర్షకుల కన్నెర్ర**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 7రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన వరి ధాన్యం పెద్ద ఎత్తున నిలిచిపోయాయి కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసి వారం రోజులు గడుస్తున్న రవాణా విషయంలో అధికారుల నిర్లక్ష్యంతో తూకం వేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కదలడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆరుగలం కష్టం చేసి పండించిన రైతన్నకు ఆదుకోవలసిన అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు వాపోతున్నారు రెండు రోజుల నుండి పెద్ద ఎత్తున వడగాలులతో కూడిన వర్షాలు పడడం వల్ల రైతులు ఆందోళన చెందుతూ కన్నీరు పెడుతున్నారు తూకం వేసిన వరి ధాన్యాన్ని తరలించేవారుకు రైతులు బాధ్యత అంటూ అధికారులు తెలుపుతున్నారు కానీ తూకం వేసి వారం రోజులు గడిచిన అధికారులు ధాన్యం తరించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటూ రైతులు ఆవేదన చేస్తున్నారు కాలం ముంచుకు రావడంతో రైతులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి ఈసారి వరి పంట అసలే దిగుబడి అంతంత మాత్రం ఉండగా అందులో ఇప్పుడు ఈసమస్య రావడంతో రైతులు అధికారులపై కన్నెర్ర చేస్తూ ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని వరి ధాన్యాన్ని తరలించాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరిస్తున్నారు

# కలెక్టర్ కార్యాలయంలో దిశా కమిటీ సమావేశం





సంగారెడ్డి మే 7 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దిశా కమిటీ సమావేశం జయరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శేఖర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. వివిధ శాఖలపై సమీక్షించారు కార్యక్రమంలో నిర్మలారెడ్డి శాఖలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్మలారెడ్డి టీజీఐ ఐ సి చైర్మన్ నిర్మలారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి కొమురయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో నిర్వహించిన శాఖలపై విష కార్యక్రమంలో కంపెనీల యొక్క ఆవశ్యకత ఏమిటి అని అంశంపై తెలియజేశారు ఇలాంటప్పుడు భూముల యొక్క పరిరక్షణ వాటిపై సమస్య నిర్వహించడం జరిగినది. ఎంపీలు మాట్లాడుతూ భూ విధానం భూభారతి అనే కార్యక్రమాన్ని ఉబ్బిక్షించేలా ప్రారంభించడం గొప్ప విషయమని తెలిపారు. ప్రతి గ్రామంలో సభలు పెట్టి వివిధ శాఖలపై కార్యక్రమంలో నిర్మలారెడ్డి కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల్లోనూ పనిచేసే విధానం ఉండాలని వారు తెలిపారు. ప్రతి విషయంలోనూ సంస్థలు గాని నాయకులు గాని అడ్డుపడకుండా ఎవరి పని వారు చేసుకోవాలని సూచించారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా :- ప్రతినిధి- సాయన్న )మే 7 (తెలంగాణ పత్రిక)ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ రికార్డులలో పేరు, విస్తీర్ణం లోపాలు, వారసత్వ భూములు, నిషేధిత జాబితాలో భూములు, సాదాబైనామాలు, హద్దుల తగాదాలు తదితర సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులుఉపయోగపడుతున్నాయని వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలు తెలుసుకుంటున్నామని, ధరణి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి దరఖాస్తుకూ రశీదు ఇవ్వాలని, సత్వర విచారణ అనంతరం తహసీల్దార్ స్థాయిలో పరిష్కారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్‌ల నిర్వహణపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజలకు తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం సమీపంలోని జొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, రెవెన్యూ ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**- ఎర్ర జెండానే పేదవర్గాల అండ**
**- కూనంనేని కృషితో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి రూ.6.32కోట్లు మంజూరు.**
**- పెనుబల్లి గ్రామ సిపిఐ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం టౌన్ మే 07( తెలంగాణ పత్రిక)గ్రామీణ ప్రజలు రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి గ్రామాన్ని సిపిఐ ప్రతినిధిబృందం బుధవారం సందర్శించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. ఎర్ర జెండానే పేదవర్గాలకు, గ్రామీణ ప్రజలకు అండగా ఉంటుండదని, సమస్యలను గుర్తించి వాటి పరిస్కారం కోసం కృషి చేస్తుందన్నారు. పెనుబల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన రహదారి సమస్యను గుర్తించిన స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పెనుబల్లి బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ. 6కోట్లు మంజూరు చేశారని, అదేవిధంగా గ్రామంలో రూ. 32లక్షల వ్యయంతో అంతర్గత రహదారులు, డ్రైన్లు నిర్మించడం జరిగిందన్నారు. పెనుబల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయించి 150మంది ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం కృషి చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, కిలారు ప్రసాద్, భవాని, ఇనుములా నర్సింహా రావు, బి భాస్కర్, బి కిరణ్, శరభ చారి, ఈ శ్రీను మురళి, పశయ్య, గాదె వెంకన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నిర్మల్ జిల్లా :- (ప్రతినిధి-సాయన్న)మే 7 ( తెలంగాణ పత్రిక)వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కుంటాల మండలం అందకూర్ గ్రామంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో టెంట్, త్రాగునీరు తదితర వసతులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్... కొనుగోలు ప్రక్రియలో అలసత్వం కారణంగా రెండు లక్షల రూపాయల జరిమానా విధించారు. సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తక్షణమే తూకం వేసి తరలించాలన్నారు. తేమ శాతం నిబంధనల మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. తగినన్ని గన్ని సంచులు, టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెలుపాలని కలెక్టర్ రైతులను కోరారు. ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా ధాన్యాన్ని శుభ్రపరచాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే కటిన చర్యలు తప్పవు : ఎస్ఐ ప్రవీణ్ కుమార్...



మునగాల - ప్రతినిధి, మే 7, (తెలంగాణ పత్రిక) ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్ డ్రైవింగ్ నడిపేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పకుండా ధరించి వాహనాలు నడపాలని, ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినట్లయితే హెల్మెట్ ఉంటే స్వల్ప గాయాలతో బయటపడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

# అక్రమంగా దేశిదారు మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 07 :- ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని మండపెల్లి గ్రామానికి చెందిన మేస్రం కొండు మహారాష్ట్ర నుంచి ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న దేశిదారు సుమారు 10 వేల రూపాయల విలువ గల దేశిదారు మద్యాన్ని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు. మద్యం తరలించిన వ్యక్తి ని అరెస్ట్ రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు. అక్రమంగా మద్యాన్ని తరలిస్తే చట్ట రిత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అక్రమంగా దేశిదారు మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 07 :-ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని మండపెల్లి గ్రామానికి చెందిన మేస్రం కొండు మహారాష్ట్ర నుంచి ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న దేశిదారు సుమారు 10 వేల రూపాయల విలువ గల దేశిదారు మద్యాన్ని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు.మద్యం తరలించిన వ్యక్తి ని అరెస్ట్ రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు.అక్రమంగా మద్యాన్ని తరలిస్తే చట్ట రిత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఇంకుడు గుంతలతోనే నీటి సంరక్షణ



**-ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు**

మణుగూరు మే 07(తెలంగాణ పత్రిక)వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు గడ్డపార చేతపట్టి తన సిబ్బందితో కలిసి నీరు నిల్వలు ఉండే ప్రాంతంలో మూడు అడుగుల మేర ఇంకుడు గుంత తవ్వేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలని ప్రభుత్వం సంకల్పించిదన్నారు. ప్రధానంగా పల్లపు ప్రాంతం, బోరు బావి, చేతి పంపుల సమీపంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేస్తే నీరు భూమిలోకి ఇంకి వేసవికాలంలో కూడా నీటి కొరత లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ ఇంకుడు గుంతలు నేల స్వభావాన్ని బట్టి, పరిసరాలను బట్టి, నీటి లభ్యతను బట్టీ గుంతల పరిమాణాన్ని నిర్ణయించుకోవాలని తెలియజేశారు.

# వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం



మునగాల - ప్రతినిధి, మే 7, (తెలంగాణ పత్రిక) మునగాల మండల కేంద్రంలోని శ్రీ కాశి విశ్వేర సహిత శ్రీ గోవిందా మాంబ సమేత శ్రీ మద్య విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో స్వస్థ శ్రీ చంద్ర మానేనా శ్రీ విశ్వ వాసు నామ వైశాఖ దశమి బుధవారం శ్రీ మధ్య విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332 వ ఆరాధన మహోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులు ముత్యాల సత్యనారాయణ చారి మాట్లాడుతూ శ్రీ చంద్ర మానేనా శ్రీ విశ్వ వాసు నామ వైశాఖ దశమి రోజు వీరబ్రహ్మేంద్ర స్వామి వారు జీవ సమాధి లోకి వెళ్లిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి పూజా కార్యక్రమం వైభవంగా జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి, ముత్యాల కృష్ణ, వెంకటేశ్వర్లు, శివ, ఓంకార్, జనార్ధన్, బంగారపు శ్రీనివాస్, ముత్యాల సునీత, సంధ్య, గోవిందమ్మ, సుజాత, మంగమ్మ, దేవాలయ కమిటీ వారు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు.

# కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏపిఎం శ్రీనివాస్



దుబ్బాక ప్రతినిధి, మే07(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తొగుట మండల పరిధిలోని జప్తిలింగారెడ్డిపల్లి గ్రామ ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని బుదవారం మండల ఏపీఎం శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జప్తిలింగారెడ్డి పల్లి గ్రామంలో నేటివరకు 94 మంది రైతుల నుండి 3837 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చెయ్యడం జరిగిందన్నారు. 75 మంది రైతులకు వారి ఖాతాలో డబ్బులు జమ అయినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 11 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 675 మంది రైతుల నుండి 28450 క్వింటాళ్ల ధాన్యం సేకరించి వివిధ రైస్ మిల్లులకు పంపడం జరిగిందన్నారు.

# పథకాలను ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలి

**- అధికారులను ఆదేశించిన రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ,మే 07 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలు జిల్లా ప్రజలకు సమర్థవంతంగా అందించడానికి ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధలతో కలిసి జిల్లాలో అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, వేసవి కాలం నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు, విద్యుత్ అంతరాయం లేకుండా జాగ్రత్త చర్యలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్య వ్యక్తులకు, ప్రతి పేదవారికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచితంగా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ కిరణం తదితర పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా పేదలలో నిరుపేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అన్నారు. ప్రకృతి చర్యలను మనం ఆపలేమని ప్రకృతి వైపరీత్యాలనుండి రైతుల్ని మనం కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు త్వరగా పేమెంట్ జరిగేలా చూడాలని, అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని నష్టం వివరాలను త్వరగా ప్రభుత్వానికి పంపించాలని అన్నారు. వర్షాకాలంలో నకిలీ విత్తనాలు మార్కెట్లో చలామణి కాకుండా గట్టి నిఘా ఉంచాలని అన్నారు. ఆయిల్ ఫామ్ జిల్లా రైతులకు వరమని జిల్లాలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతున్నందున వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పెద్ద రైతులను ఒప్పించి ఆయిల్ ఫామ్ పంటను పండించేలా మోటివేట్ చేసి జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. డివిజన్ల వారీగా రైతులతో ఆయిల్ ఫామ్ అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, పెయింటింగ్ వేయని అంగన్వాడీలకు సందేశాత్మకమైన మరియు పిల్లల ఆకట్టుకునే రంగుల బొమ్మలతో పెయింటింగ్ వేయాలని అన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో 90 శాతం పైన మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించేందుకు వేదికను ఏర్పాటు చేయాలని అన్నారు. డబుల్ లైన్ రోడ్లకు ఇరువైపులా ఈత, తాటి మరియు ఇతర పండ్లను ఇచ్చే మొక్కలను నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా వచ్చే వేసవికి కూడా ఇప్పుడే ప్రణాళికలు వేయాలని అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కు బదులుగా స్టీల్ మరియు మట్టితో కూడిన బాటిల్స్, ప్లేట్లు, గ్లాసులు, కుండలను



ఉపయోయించేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరిమ అగ్రవాల్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ, డిఆర్ఓ, డిపిఓ, డిఈఓ, బిడబ్ల్యుఓ, డిసీఎస్ఓ, డిఎంసివిల్ సప్లై జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, విద్యుత్ శాఖ జిల్లా అధికారి, ఎల్డీఎం తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం







**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

ఏటూరునాగారం(ములుగు) మే7 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు 400 లక్షలు తో బి.టి రోడ్డు నిర్మాణ పనులు, 150 లక్షల అంచనా విలువ తో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎద్చర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్ష తో బి.టి. రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనము ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ , ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించినారు.అనంతరం కొంగాల గ్రామం 57 మందికి , నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు.అనంతరం వెంకటాపురం మండలం కేంద్రం లో అంచనా విలువ 60 లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి శంకుస్థాపన చేశారు.పాత్రపురం గ్రామంలోని రైతు వైదిక లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు.ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరిచినప్పటికీ నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను చూడచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.భద్రాచలం శాసన సభ్యులుతెల్లం వెంకట్రావు. భద్రాచలం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.బుధవారం వాజేడు, వెంకటాపురం మండలాలలో జరిగిన పలు కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాలలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు.ఈ కార్యక్రమములలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటది...

**- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.**

దుబ్బాక ప్రతినిధి, మే07(తెలంగాణ పత్రిక):అకాల వర్షాలు, వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వం పై ఉందని కచ్చితంగా రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని సయ్యద్ నగర్, రామారం, గొల్లపల్లి గ్రామాలలో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలు, ఐకెపి కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అకాల వర్షాలు, వడగండ్ల వానతో వరి పంటలు, మామిడి తోటలు, కూరగాయల తోటలు పండించే రైతులు పంటలు నేలరాలిపోవడంతో ఎంతో నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. పంటలు పూర్తయి చేతికందే సమయం లో ఇలాంటి వడగండ్ల వానలు కురిసి పంటలు నష్టపోవడం దురదృష్టకరమన్నారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి గ్రామాల లో వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులతో సర్వే చేసి నివేదిక పంపించాలని కోరడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి రైతులకు నష్టపరిహారం అందించే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని విపత్కర పరిస్థితులలో రాష్ట్ర రైతాంగాన్ని



ఆదుకుంటుందన్నారు. అనంతరం రామారం గ్రామానికి చెందిన కుమ్మరి రాజయ్యకు రూపాయలు 20000/- సీఎం సహాయనిది చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, ఏఠఈ ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ స్వామి, కాంగ్రెస్ నాయకులు కిష్టారెడ్డి, దుర్గాప్రసాద్, గొల్లపల్లి మహేష్, దౌల్తాబాద్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బందారు లాలు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పాపని నరేష్, శ్రీనివాస్, పుర నర్సింలు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# దేశ సాయిధ దళాలను చూస్తే గర్వంగా ఉంది

**- దేశ సమగ్రతను కాపాడుతున్న సైనికులకు వందనాలు**
**- ఆపరేషన్ సింధూర్ విజయవంతం పై హుస్నాబాద్ నియోజకవర్గ సంబరాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్ ప్రతినిధి మే 7 (తెలంగాణ పత్రిక)జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ టూరిస్టుల పై ఉగ్రవాదుల దాడి కి నిరసనగా ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం చేపట్టిందని దేశ సాయుధ దళాలను చూస్తే గర్వంగా ఉందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రంలోభారత ప్రభుత్వం ఉగ్రవాద స్థావరాల పై చేసిన దాడి ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పై గట్టి చప్పట్ల తో అభినందనలు తెలుపుతున్నాననిరాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్నాననికేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో పాటు అన్ని పార్టీల నాయకులు ఈ చర్యను సమర్థిస్తున్నాయని అన్నారు ప్రజలందరూ ఉగ్రవాదుల చర్యలకు బుద్ధి చెప్పే విధంగా సైనిక చర్యలు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని దేశ సమగ్రతకు పాటుపడుతున్న సైనిక చర్యలకు మద్దతు ఇస్తున్నామని తెలిపారుదేశ సమగ్రత కోసం దైర్య సహసాలు ప్రదర్శిస్తున్న సైనికులకు నా శు భాకాంక్షలు అభినందనలు అని మంత్రి తెలియజేశారు.

# ఈనెల మే 20న జరుగు దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...

సుజాతనగర్ మండలం మే 7 (తెలంగాణ పత్రిక )కసనబోయిన పద్మ అధ్యక్షతన జరిగిన సిఐటియు మండలం మహాసభలో సిఐటియు జిల్లా కోశాధికారి జిలకర పద్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాన్ని రద్దుచేసి 4 లేబర్ కోడ్ తీసుకొచ్చిందని, దీనివలన రానున్న కాలంలో కార్మిక వర్గానికి అనేక నష్టాలు ఉన్నాయని ,ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ ఆదాని, అంబానీలకు కట్టబెడుతూ ఈ రోజున దేశాన్ని ప్రధాని మోడీ అంబానీకి తాకట్టు పెడుతున్నారని దీన్ని సిఐటియుగా శ్రామిక వర్గం వ్యతిరేకిస్తుందని పెట్టుబడిదారులు, కార్పొరేట్లు లక్షల కోట్ల పన్నులు ఎగవేశారని సమస్త కార్మిక వర్గం మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మే 20 తారీకు జరుగు చారిత్రాత్మకమైన సమ్మె ,ఈ యొక్క సార్వత్రిక సమాచారంగా నిలిచిపోతుందని అన్ని రంగాల కార్మికులు భారీ ఎత్తున పాల్గొని ఈ యొక్క సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు




వీర్ల రమేష్ ,గండమాల భాస్కర్, మూడు కాంతారావు, ఎస్ కే బాబా, వజ్జా నాగమణి , పగడాల లక్ష్మణ్, షర్టు నరసింహారావు ,కాసు శ్రీనివాస్ రెడ్డి ,ఆశ వర్కర్ వజ్జా లక్ష్మి, మూకురా కృష్ణవేణి ,బండారు స్వాతి, వీరమ్మ, కమల తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా అగ్గిపిడుగు అల్లూరి వర్ధంతి...

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మే 7 నివాళులర్పించిన బీసీ నేత ధనుంజయ నాయుడు తెల్లదొరలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసిన బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి జరుపుకుంటున్నామని మన్యం ప్రజల జీవన స్థితిగతులను చూసి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విప్లవం మొదలు పెట్టారని అమాయకులైన మన్యం ప్రజలను చేరదీసి వారిని చైతన్య పరచి తెల్లదొరలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని రగిలించి వారి గుండెల్లో నిద్రపోయాడని, తెలుగు రాష్ట్రాల్లో విప్లవ శంఖం పూరించిన తొలి తెలుగు వీరుడు ఆంధ్ర శ్రీ అల్లూరి సీతారామరాజు అని ఆయన గుర్తు చేసుకున్నారు. బ్రిటీష్ పాలకుల అకృత్యాలను ఎండగట్టి, బ్రిటిష్ వారు ఈ దేశం నుంచి వెళ్లిపోవాలని సింహ గర్జన చేసి 27 సంవత్సరాల నిండు యవ్వనంలో భరతమాత స్వేచ్ఛ స్వతంత్ర కోసం విలువైన తన ప్రాణాలను త్యాగం చేశాడని, నేడు భారతదేశంలో ఉన్న ప్రతి యువకుడు అల్లూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆ మహనీయులు బాటలో ప్రయాణించి వారు చేసిన త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్ర ఫలాలు కొంతమంది బడా కాంట్రాక్టర్లకు...కార్పొరేషన్ శక్తులకు నేటి పాలకులు ధారపోస్తున్నారనే విషయాన్ని తెలియజెప్పాలని, ఆ మహనీయుల



త్యాగంతో ఏర్పడ్డ ఈ స్వతంత్ర భారతాన్ని మళ్ళీ కార్పొరేట్ చేతుల్లో పెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు నల్ల చట్టాలు చేస్తూ, మరోపక్క పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసి నాలుగు కోడ్ లుగా విభజించారని, ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రాజు వెంకట్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ సిఐటియు మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి కార్మిక నాయకుడు అనగంటి మీనయ్య ఎర్రమళ్ళ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# మనం భారతీయులం... ఒక్కటిగా నిలుద్దాం.!

**- మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావు**
**- ఆపరేషన్ సింధూర్ పై స్పందించిన మాజీమంత్రి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 07 (తెలంగాణ పత్రిక):అమాయకులైన టూరిస్టులపై క్రూరంగా దాడి చేసిన పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టుల మీద మన దేశం దాడి చేసి గట్టి బుద్ధి చెప్పిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. నారాయణ రావు మండలం గుర్రాలగొందిలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం అన్నదాన భవనాన్ని బుధవారం హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా "మనం భారతీయులం, ఒక్క తాటిపై ఉండాలి. యావత్ భారత జాతి భారత సైనికుల పక్షాన నిలుస్తున్నది. మద్దతు ఇస్తుంది. కులం లేదు, మతం లేదు, జాతి లేదు, ప్రాంతం లేదు మనమందరం ఒక్కటై బలాన్ని చాటుదాం. భారత సైనికులకు సలాం. భారత్ మాతాకీ జై" అంటూ భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పై హరీశ్ రావు స్పందించారు. లంకలో రావణుని అరాచకాలను అరికట్టేందుకు నాడు రామ దండుతో కదిలిన ఆంజనేయ స్వామి నేడు భారత సైన్యానికి ఆత్మ



స్థైర్యం, బలం ఇవ్వాలని కోరుకున్నారు. హనుమాన్ స్వాముల బిక్ష కోసం రాష్ట్రంలో మొట్ట మొదటి అన్నదాన భవనం సిద్దిపేట లో ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో మొట్టమొదటి అన్నదాన భవనం గుర్రాలగొంది గ్రామంలో ప్రారంభించా మన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, వివాహాలు, పుట్టినరోజులు జరిగినప్పుడు ఈ భవనంలో అన్నదాన కార్యక్రమం చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు.

# రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) మే 7ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ వారి అనుసంధానమై చేపట్టిన రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం కింద రైతులకి అవగాహన కార్యక్రమంలో భాగంగా నాగునూరు గ్రామపంచాయతీ సారంగాపూర్ మండలంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఎల్లా గౌడ్ మాట్లాడుతూ చీడ పీడలకు వాడే పురుగు మందుల వాడకం, మోతాదులు




గురించి రైతులకు వివరించారు. అలాగే నేల ఆరోగ్య పరీక్ష, రసాయన ఏరువుల ముఖ్యంగా యూరియా వినియోగాన్ని తగ్గించడం, భూసార పరీక్షలు వారి ప్రయోజనాలు గురించి డాక్టర్ వేణుగోపాల్ రైతు సోదరులకు వివరించారు. సారంగాపూర్ మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి విస్తీర్ణ అధికారి ఆంజనేయులు,వెంకటేష్ రైతులను ఉద్దేశించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ స్కీములు ఫార్మర్ రిజిస్టర్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ట్యాక్స్ కోఆర్డినేటర్ ఆదర్శ రైతులు కళాశాల చివరి సంవత్సర విద్యార్థులు రాకేష్ ,నవ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లండి..!





**- ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకం అందేలా చర్యలు తీసుకోవాలి.**
**- అర్హులైన పేదవారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు**
**- తొలి విడుత లో నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు**
**- కోహెడ మండలంలో షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ ప్రతినిధి మే 7 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కోహెడ మండల కేంద్రంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అధికారులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అధికారులకు వివరాలు ఇవ్వగానే కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు వెంటనే రిలీజ్ చేస్తుందనిగత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను ఆపకుండా కొనసాగిస్తున్నామని చెక్కుల పంపిణీ ఎక్కడ ఆలస్యం జరగలేదని, పెళ్లి అయిన తరువాత వివరాలు వెంటనే సేకరించిన అధికారులు నిధులు విడుదల చేయాలని అన్నారు. గత 10 సంవత్సరాల్లో హుస్నాబాద్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో 1237 డబుల్ బెడ్ రూం ఇళ్లకు మంజూరు అయితే 443 మాత్రమే డబుల్ బెడ్ రూం ఇల్లు లబ్ధిదారులకు ఇచ్చారని ఇంకా227డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ఆయన అన్నారు. =ప్రజా పాలన ప్రభుత్వం లో ఒక్క ఏడాదిలోనే ఒక్కో నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లు 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని,ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని రెండు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు ప్రక్రియ జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ సాఫీగా జరగాలని పేదలల్లో, పేదలను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా ఎలాంటి అవినీతికి తావులేకుండా ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు ఎంపిక చేయాలని, మొదటి దశలో ఇల్లు రాకపోతే రెండు నెలల్లో రెండో దశ ఇల్లు వస్తున్నాయని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని,ఇళ్లు కట్టుకునే వారికి అప్పు కావాలన్న మహిళా సంఘాల నుండి లక్ష రూపాయల అప్పుతీసుకోవచ్చునని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తి, హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి, కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్ ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అందాల పోటీలను అడ్డుకుంటాం : పూస శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 07భువనగిరి పట్టణం లోని స్థానిక బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద శివసేన ఆధ్వర్యంలో బుధవారం రోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా పూసా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర%శీ% లో జరగబోయే అందాల పోటీని అడ్డుకుంటామని డిమాండ్ చేశారు. ఈ అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలని తెలిపారు దేశంపై శత్రుదేశం అయిన పాకిస్తాన్ పైల్గంలో 28 మందిని చంపి మన దేశాన్ని సరిహద్దులు కలిగింప చర్యలు చేపడుతుంటే దేశానికి మద్దతుగా గ్రామగామాల రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సైన్యానికి అండగా ఉండాలని తెలిపారు. సంస్కృతి అందులో పోటీలు జరగడం సిగ్గుచేటని దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు పోచంపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాలకు వచ్చే మిస్ వరల్డ్ పోటీల్లో



పాల్గొని వారిని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉదరిపాల మల్లేష్ యాదవ్ న మీద శేఖర్ వెంకన్న సాయి ఉడతా కాంతి కుమార్ యాదమ్మ శోభ తదితరులు పాల్గొన్నారు

# అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

వనపర్తి జిల్లా,మే07 చిన్నంబావి మండల తెలంగాణ పత్రిక:చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎంపిక అసలైన లబ్ధిదారులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎంపిక చేస్తున్నారని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి గారిని కలిసిన దగడపల్లి గ్రామస్తులు కలిసి రాజకీయాలకు తావు లేకుండా నిజమైన అర్హులైన పేద ప్రజలకు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని కలెక్టర్ కి దగడపల్లి గ్రామం తరపున వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ ఎవరైతే నిజమైన లబ్ధిదారులు ఉన్నారో ఇప్పుడు లిస్ట్ అవుట్ చేసిన దానిని రద్దుచేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఖచ్చితంగా వాళ్లకు న్యాయం జరిగేలా చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దగడపల్లి గ్రామస్తులు పి,కురుమయ్య, శాంతమ్మ, రాణి, కృష్ణయ్య, ధర్మేందర్, బొల్లి కురుమయ్య, ఈశ్వర్ సుధాకర్ విష్ణు, ఆనంద్, మద్దిలేటి, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.





# వివాహ వేడుకల్లో పాల్గొన్న కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య....

సుజాత నగర్ మండలం మే 7 (తెలంగాణ పత్రిక) సుజాతనగర్ మండలం సుజాతనగర్ గ్రామపంచాయతీ ఒకటో వార్డు ఆటో యూనియన్ జిల్లా నాయకులు కొల్లూరు కాశయ్య కుమా ర్తె వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మండల కార్యదర్శి వీర్ల రమేష్ సుధాకర్ రెడ్డి వేములపల్లి సత్యనారాయణ నాయకులగూడెం స్కూల్ చైర్మన్ గొలుసుల నరసింహారావు చిట్టూరి సుధీర్ కుమార్ మాసిన శ్రీకాంత్ శేషాద్రి కిషోర్ పెద్ద మల్ల శరత్ పాస్టర్ ముక్తేశ్వరరావు చింతాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారులి



# పెళ్లిరోజు సందర్బంగా మొక్కలు నాటిన దంపతులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 07)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన చిందం రమ-తిరుపతి, దంపతులు వారి పెళ్లిరోజు సందర్భంగా వారి పంట చేను వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, తలపెట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగాప్రకృతి హరిత దీక్ష భావితరాలకు రక్ష అంటూ,ప్రజలందరూ తమ పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకల్లో,ఏదైనా శుభకార్యాలలో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తడగొండ తాజా మాజీ సర్పంచ్ చిందం రమేష్,శీలం తిరుపతిరెడ్డి, అన్నారం మల్లయ్య,విలాసాగర్ వెంకటేష్,మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి...

భీమారం / తెలంగాణ పత్రిక మే 7ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మంగళవారం రాత్రి కురిసిన అకాలవర్షానికి మండల వ్యాప్తంగా తడిచిన ధాన్యాన్ని బుధవారం ఏఎంసీ డైరెక్టర్ సురకంటి రాజారెడ్డి, గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచనల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ మదం వినోద్ ఆదేశానుసారం ఒడ్యాడ్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని వసతులు సమకూర్చాలని కోరారుహమాలి కూలీలకు ఎండ తీవ్రంగా ఉంటుందని మజ్జిగ చల్ల పాకెట్లు పంపిణీ చేశారు.మంచినీళ్ళు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సుర మహేష్, ఆవ సాగర్, శంకర్



లక్ష్మణ్,గంగరాజం,గంగానర్సయ్య , ఋత్విక్ రెడ్డి నిర్వాహకులు ప్రమోద్, మహేందర్,లహరి, గంగానర్సు, మంతెన భారతి తదితరులు రైతులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణాధ్యాపకులకు గౌరవ వేతనం అందజేసిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్- సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్.

కొత్తగూడెం టౌన్ మే07 ( తెలంగాణ పత్రిక) సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో వివిధ సింగరేణి కాలనీల సేవా సెంటర్ లలో నిర్వహించిన వృత్తి విద్యాకోర్స్ ల శిక్షణాధ్యాపకులకు ఈ రోజు తేదీ: 07.05.2025, బుధవారము నాడు సింగరేణి ప్రధానకార్యాలయంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్ గారు తన ఆఫీస్ ఛాంబర్ లో గౌరవ వేతన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సామాజిక భాధ్యతగా సింగరేణి గృహిణులకు మరియు పరిసరప్రాంత మహిళలకు ఎన్నో వృత్తి విద్యాకోర్స్ లు మరియు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదనీ, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్పొరేట్ ఏరియా పరిధిలోని సుజాతనగర్, హనుమాన్ బస్తి, సింగరేణి హై స్కూల్, హనుమాన్ బస్తి, ఎండి క్వార్టర్స్ లోని మహిళలకు మగ్గం, టైలరింగ్ మరియు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ శిక్షణ ఇచ్చిన పి.సుజాత, ఏ.ఇందిర, టి.పద్మావతి, ఎస్కే.రహిమున్నీస, బి.సాయి హర్షిణి, గార్లకి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్ గారు చెక్కుల



రూపంలో పారితోషికం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్ గారితో పాటు ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ అహ్మద్ షరీఫ్ మరియు శిక్షణాధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-7ఆర్మూర్ పట్టణ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని అంకాపూర్ గ్రామంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సత్కరించారు. బార్ అసోసియేషన్ కు రావాల్సిందిగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆనంద్, గ్రంథాలయ కార్యదర్శి శ్రవణ్ పాల్గొన్నారు.



## ఫార్మర్ రిజిస్ట్రీ...

తెలంగాణ పత్రిక/కొల్చారం/ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుంది.భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుంది.ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వ సంబంధిచిన పథకాలు అయిన రైతు భరోసా రుణమాఫీ తదితర





రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదు.రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్ మరియు భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.ఇట్టి కార్యక్రమం ఈరోజు సంగాయిపేట, ఎనగండ్ల, కొంగోడు, తుక్కాపూర్ మరియు పైతర గ్రామాలలో చేపట్టడం జరిగింది

## ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి...

**- నీటి ఎద్దడి నివారణకు 8.92కోట్ల డిఎంఎఫ్టి నిధులు మంజూరు**
**- తీరనున్న నియోజకవర్గ ప్రజల నీటి కష్టాలు**
**- త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం టౌన్ మే 07( తెలంగాణ పత్రిక)గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపెట్టాలనే లక్ష్యంతో స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. కూనంనేని ప్రతిపాదన మేరకు నియోజకవర్గలో నీటి సమస్య పరిష్కారంకోసం డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ఫండ్ (డిఎంఎఫ్టి) ద్వారా రూ.8.92 కోట్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నిధులతో ట్యాంకులు, పంపు హౌజులు, సంపులు, నూతన పైపు లైన్లు, పైపులైన్ల మరమ్మత్తులు, బోర్లు ఏర్పాటు చేయనున్నారు. కోయగూడెం, సోలెంగుంపు, శేషయ్య గుంపు, ఉప్పరిగూడెం, నర్సింహసాగర్, నారంగ్ తండా, నిమ్మలగూడెం, సింగభూపాలెం, పెనుబల్లి, సాటివారిగూడెం, కరిగేట్టు, సరెకల్లు గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కారంకోసం రూ.2.92కోట్లు మంజూరుకాగా, చుంచుపల్లి మండలానికి రూ.1.70కోట్లు, సుజాతనగర్ మండలానికి రూ.1.40కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలానికి రూ.1.53కోట్లు, పాల్వంచ మండలానికి రూ.1.37కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 71పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



చూపేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు, డిఎంఎఫ్టి ద్వారా మంజూరైన రూ.8.92కోట్ల విలువచేసే పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేస్తామని, కాలకతీతంగా ప్రజలకు నీటిని అందించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య పరిష్కారంకోసం కృషి జరుగుతోందని, ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేపట్టి ప్రజల నీటి కష్టాలు తీర్చాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మంజూరైన రూ.8.92 పనులు పూర్తయితే నియోజకవర్గంలో నీటి సమస్య ఉండదని కూనంనేని స్పష్టం చేశారు. నీటి సమస్య పరిష్కారంకోసం పెద్దమొత్తంలో నిధులు రాబట్టడం పట్ల కూనంనేని ప్రజల నుంచి హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు..

భీమారం తెలంగాణ పత్రిక మే 7 ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు భీమరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆద్వర్యంలో భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఇల్లెందుల శ్వేత (15000), కట్ట లింగన్న (60000), చిట్యాల ప్రశాంత్ (20000), కానుగంటి రాజేందర్ (23000), పులి లావణ్య (29000) వీరికి సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు చెక్కులను అందించారు.ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు భీమరం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి గార్లకు అలాగే స్థానిక నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు



తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, మాజీ ఉపసర్పంచ్ ఎండి మబ్బుల్, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ భూరం అరుణ్, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్,చెట్పెల్లి నాగరాజ్, ఉత్కం అజయ్, రావ్ శ్రీనివాస్ మరియు గ్రామ ప్రజలు తదిరులు పాల్గొన్నారు...

## ముల్కనూర్ డెయిరీలో మహిళల కోసం క్యాన్సర్ అవగాహన కార్యక్రమం...

భీమదేవరపల్లి మండల ప్రతినిధి, మే 07(తెలంగాణ పత్రిక) ముల్కనూర్ డెయిరీ మహిళా సభ్యులందరికీ క్యాన్సర్ పై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో క్యాన్సర్ యొక్క ప్రారంభ లక్షణాలు, అలాగే తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలపై సమగ్రమైన సమాచారాన్ని అందించారు.క్యాన్సర్ వ్యాధి ప్రాథమిక దశల్లోనే గుర్తించి, తగిన చికిత్స తీసుకుంటే ప్రాణాలను కాపాడుకోవచ్చనే సందేశంతో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. మహిళల ఆరోగ్యంపై దృష్టి సారించి, స్క్రీనింగ్ ద్వారా ముందస్తు చర్యలు తీసుకోవడం తో కీలకమని వైద్యులు వివరించారు. మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అని వంగర పి హెచ్ సి లో ప్రతి మంగళ వారం మహిళలకి ఆరోగ్య మహిళ ప్రోగ్రామ్ ద్వారా స్పెషల్ హెల్త్ చెకప్ నిర్వహిస్తున్నాం అని ఈ సేవలను వినియోగించు కోవాలి అని




తెలియ చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, డాక్టర్ రహమాన్, డాక్టర్ రూబీనా, సూపర్వైజర్ వాణి, మరియు ఆశా వర్కర్ శ్యామలా , స్వరూప పాల్గొన్నారు.

## రైతులకు సేవ చేయడమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లక్ష్యం....

**- రైతులకు ఇబ్బంది కలిగితే నేరుగా నన్ను సంప్రదించండి: 9000277222.**
**- ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి.**

వేములవాడ, మే,7, తెలంగాణ పత్రిక.రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా సొసైటీ పనిచేస్తుందని ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల అంశాలపై డైరెక్టర్లతో చర్చించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సిబ్బందిను ఆదేశించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొసైటీల ద్వారా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి, బొల్లారం, చెక్కపల్లి, హన్మాజీపేట, లింగంపల్లి, మల్లారం, నమిలిగుండుపల్లి, వేములవాడ అర్బన్ మండలం మారుపాక, వేములవాడ పట్టణం, మున్సిపల్ విలీన గ్రామం శత్రాజుపల్లి వార్డులో కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ 9వ తేదిన ప్రారంభం చేశామన్నారు. తేది 06.05.2025 లోపు 63 వేల 466.80 వేల వరిధాన్యం కొనుగోలు చేశామన్నారు. రైతుల కోసం సహకార సంఘాలు నిరంతరం పనిచేస్తున్నాయని, సోషల్ మీడియా వేదికగా ఓ రైతు వరిధాన్యం సెంటర్ వద్ద వీడియో తీసి సొసైటీనీ, సిబ్బందినీ అగౌరవ పరిచే విదంగా మాట్లాడటం బాధ కలిగించిందని, ఆ రైతు 26 తేదీన వరిధాన్యం ను కొనుగోలు కేంద్రానికి తీసువచ్చారని, నెల రోజుల నుండి ధాన్యం కొనుగోలు



కేంద్రంలోనే ఉన్నాయని మాట్లాడరని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు కాలేదన్నారు. రైతులకు అండగా ఉన్నా సొసైటీ పై, సిబ్బంది పై అలా మాట్లాడకూడని వేడుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు ఏర్పడిన సిబ్బందిని సంప్రదించాలని, అందుబాటులో సిబ్బంది లేకుంటే తనని నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ప్రభుత్వంపై గాని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, అధికార యంత్రాంగం పై రైతులెవరు ఆరోపణలు చేయవద్దని, సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయవద్దని కోరారు. సోషల్ మీడియాలో రైతు చేసిన ఆరోపణలను ముక్తకంఠంగా పాలకవర్గ%శీ% కండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఈఓ లక్ష్మణ్, వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతారావు, డైరెక్టర్లు తోటరాజు, జేసింత, వెంకటేశం, అమృత, మల్లేశం, సంజీవ రెడ్డి, లచ్చిరెడ్డి, సురేందర్ రెడ్డి, భూలవ్వ, రాజయ్య గౌడ్, రమేష్,తదితరులు ఉన్నారు.

## గోపాలపేట లో భూ భారతి రెవెన్యూ సదస్సు...





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 07 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం (ఆర్.ఒ.ఆర్ యాక్టు)2025 లో భాగంగా వనపర్తి జిల్లాలోని గోపాల్పేట మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వెళ్లి ప్రజల నుండి భూ ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గోపాల్పేట మండలంలోని పోల్కే పహాడ్, చాకలిపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.జిల్లా కలెక్టర్ పోల్కే పహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ప్రజలు తమ సమస్యలు తీసుకొని రెవెన్యూ సదస్సుకు వచ్చిన వారికి నిర్ణిత ప్రొఫార్మలో పూరించి ఇచ్చే విధంగా ఇద్దరు రెవెన్యూ సిబ్బందిని కూర్చోబెట్టారు. దరఖాస్తులోని సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించే విధంగా గ్రామానికి చెందిన రెవెన్యూ రికార్డులు పాత ఆర్. ఒ.ఆర్ రిజిస్టరు, పహాని రికార్డులు, చేసాల వంటి రికార్డులతో పాటు ప్రస్తుతం ఆన్లైన్ ఉన్న భూ రికార్డులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు.ఎన్నో సంవత్సరాల నుండి అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు భూ భారతి రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కారం అవుతుందని రైతులు ఎంతో నమ్మకంతో సదస్సుకు వస్తున్నారు. సమస్య ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ శాఖను సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామాల్లో ప్రజలను అవగాహన కల్పించాలని సూచించారు. నేడు మండలంలోని పోల్కే పహాడ్ గ్రామంలో 44 దరఖాస్తులు, చాకలిపల్లి గ్రామం నుండి 29 వెరసి ఈ రోజు 73 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.ఆర్డీవో సుబ్రహ్మణ్యం,తహసిల్దార్ రాజు,డిటి తిలక్ రెడ్డి ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

## ఆపరేషన్ సిందూర్‌లో చరిత్ర సృష్టించిన

# వీర మహిళ కల్నల్ సోఫియా ఖురేషి



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 07 తెలంగాణ పత్రిక : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద 2025 ఏప్రిల్ 22న జరిగిన దారుణమైన ఉగ్రదాడి భారతదేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు చేపట్టింది. కేవలం 25 నిమిషాల్లో ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన భారత సైన్యం, జైషే-మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్‌లకు చెందిన తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన ప్రెస్ బ్రీఫింగ్‌లో రెండు మహిళా అధికారులు అందరి దృష్టిని ఆకర్షించారు: కల్నల్ సోఫియా ఖురేషి మరియు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్. ఈ కథనంలో, కల్నల్ సోఫియా ఖురేషి జీవితం, కెరియర్, ఘనతలు, మరియు ఆపరేషన్ సిందూర్‌లో ఆమె కీలక పాత్ర గురించి వివరంగా తెలుసుకుందాం.

సోఫియా ఖురేషి...ఒక సాహసవంతమైన జీవన యాత్ర

1981లో గుజరాత్‌లోని వడోదరలో జన్మించిన సోఫియా ఖురేషి, చిన్నప్పటి నుండే దేశ సేవ పట్ల అమితమైన ఆసక్తిని ప్రదర్శించారు. ఆమె తాత ఇండియన్ ఆర్మీలో సేవలందించగా, తండ్రి కూడా కొన్ని సంవత్సరాలు సైన్యంలో పనిచేశారు. ఈ సైనిక నేపథ్యం సోఫియా జీవితంపై గాఢమైన ప్రభావం చూపింది. బయోకెమిస్ట్రీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సోఫియా, విద్యా రంగంలో ఉన్నత స్థాయి నైపుణ్యాలతో సైన్యంలో చేరే నిర్ణయం తీసుకున్నారు. సోఫియా వ్యక్తిగత జీవితం కూడా ఆసక్తికరం. ఆమె భర్త భారత సైన్యంలోని మెకనైజ్డ్ ఇన్ఫాంట్రీలో అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. వారికి ఒక కుమారుడు ఉన్నట్లు ఇంగ్లీష్ మీడియా నివేదికలు తెలిపాయి. సైనిక కుటుంబం నుండి వచ్చిన సోఫియా, తన వృత్తిలోనూ అదే క్రమశిక్షణ మరియు అంకితభావాన్ని ప్రదర్శించారు.

సైనిక కెరియర్...నిరంతర అభివృద్ధి మరియు ఘనతలు

సోఫియా ఖురేషి 1999లో భారత సైన్యంలో చేరారు. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసిన ఆమె, లెఫ్టినెంట్ ర్యాంక్‌తో సైన్యంలో అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆమె సిగ్నల్స్ కార్ప్స్‌లో లెఫ్టినెంట్ కల్నల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సిగ్నల్స్ కార్ప్స్‌లో ఆమె పాత్ర కమ్యూనికేషన్ వ్యవస్థలను నిర్వహించడం, సైనిక ఆపరేషన్లలో కీలకమైన సమాచార వినిమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం.

సోఫియా కెరియర్‌లో అనేక మైలురాళ్లు ఉన్నాయి. 2006లో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళంలో ఆమె ఆరు సంవత్సరాల పాటు సేవలందించారు. ముఖ్యంగా కాంగోలో జరిగిన మిషన్‌లో ఆమె కీలక పాత్ర పోషించారు. యుద్ధ ప్రాంతాల్లో కాల్పుల విరమణను పర్యవేక్షించడం, స్థానిక ప్రజలకు సహాయం అందించడం వంటి సవాళ్లను ఆమె ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఈ అనుభవం గురించి ఒక మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, "ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లో సేవ చేయడం నాకు గర్వకారణం"అని వ్యక్తం చేశారు. 2016లో పూణేలో జరిగిన ఎక్సర్సైజ్ ఫోర్స్ 18 అనే అంతర్జాతీయ సైనిక విన్యాసంలో సోఫియా చరిత్ర సృష్టించారు. ఈ కార్యక్రమంలో 18 దేశాల సైనిక బృందాలు పాల్గొనగా, సోఫియా భారత సైనిక దళానికి నాయకత్వం వహించిన తొలి మహిళా అధికారి కావడం విశేషం. ఈ విన్యాసంలో ఆమె ఒక్కరే మహిళా నాయకురాలు కావడం ఆమె సామర్థ్యానికి నిదర్శనం. సదరన్ కమాండ్ అధికారి లెఫ్టినెంట్ జనరల్ బిపిన్ రావత్ ఈ సందర్భంగా సోఫియాను కొనియాడుతూ ఆమె ఎంపిక కేవలం సామర్థ్యం,నాయకత్వ లక్షణాల ఆధారంగానే జరిగింది అని పేర్కొన్నారు.

ఆపరేషన్ సిందూర్..ధైర్యం మరియు వ్యూహాత్మక నైపుణ్యం

2025 మే 6-7 తేదీలలో జరిగిన ఆపరేషన్ సిందూర్, భారత సైన్యం యొక్క ఖచ్చితమైన వ్యూహాత్మక సామర్థ్యానికి ఒక నిదర్శనం. ఈ ఆపరేషన్‌లో పాకిస్తాన్ మరియు పీఓకేలోని కోట్లి, ముజఫరాబాద్, బహవల్‌పూర్, మరియు లాహోర్‌లలో ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్ దాడులు నిర్వహించారు. ఎ హాక్స్ ఎయిర్-టు-సర్ఫేస్ మిస్సైళ్లను ఉపయోగించి,ఈ దాడులు కేవలం 25 నిమిషాల్లో పూర్తయ్యాయి,80 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

ఈ ఆపరేషన్‌కు సంబంధించిన ప్రెస్ బ్రీఫింగ్‌లో కల్నల్ సోఫియా ఖురేషి ఆపరేషన్ వివరాలను స్పష్టంగా వివరించారు. "గత మూడు దశాబ్దాలుగా పాకిస్తాన్ ఉగ్రవాదులను సృష్టిస్తోంది. మేము లాంచ్‌ప్యాడ్‌లు, శిక్షణా కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు నిర్వహించాము," అని ఆమె తెలిపారు. ఆమె స్పష్టమైన వివరణ మరియు నమ్మకంతో కూడిన ప్రసంగం నెటిజన్లను ఆకర్షించింది, ఆమె గురించి తెలుసుకునేందుకు ఉత్సాహాన్ని కలిగించింది.

గౌరవాలు, ప్రశంసలు...

సోఫియా ఖురేషి యొక్క అద్భుతమైన ట్రాక్ రికార్డ్ ఆమె సామర్థ్యానికి నిదర్శనం. 2001-02లో పంజాబ్ సరిహద్దులో జరిగిన ఆపరేషన్ పరాక్రమ్‌లో ఆమె చురుగ్గా పాల్గొన్నందుకు జీఓసి ఇన్ సి (జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్) ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే, ఈశాన్య భారతదేశంలో వరద సహాయక చర్యల సమయంలో కమ్యూనికేషన్ వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఎస్ఓ ఇన్ సి (సిగ్నల్ ఆఫీసర్ ఇన్ చీఫ్) ప్రశంసాపత్రం లభించింది. ఈ గౌరవాలు ఆమె అంకితభావం,నైపుణ్యాన్ని స్పష్టంగా తెలియజేస్తాయి. సామాజిక ప్రభావం ప్రేరణ. కల్నల్ సోఫియా ఖురేషి కేవలం ఒక సైనిక అధికారి మాత్రమే కాదు, ఆమె ఒక స్ఫూర్తి. సైన్యంలో మహిళలు అత్యంత సవాళ్లను ఎదుర్కొని ఉన్నత స్థానాలకు చేరుకోగలరని ఆమె నిరూపించారు. ఆపరేషన్ సిందూర్ బ్రీఫింగ్‌లో ఆమె చూపిన నాయకత్వం మరియు స్పష్టత సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమైంది. ఆమె కథ యువతకు, ముఖ్యంగా మహిళలకు, తమ కలలను సాధించడానికి పట్టుదలతో ముందుకు సాగాలని ప్రేరేపిస్తుంది. కల్నల్ సోఫియా ఖురేషి ఒక సాధారణ సైనికురాలు కాదు,ఆమె ధైర్యం,నాయకత్వం, మరియు అంకితభావానికి ప్రతీక. ఆపరేషన్ సిందూర్‌లో ఆమె పాత్ర, ఆమె అద్భుతమైన కెరియర్ లో ఆమె సాధించిన ఘనతలు భారత సైన్యంలో మహిళల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాయి. ఆమె కథ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతుంది,దేశ సేవలో అసాధారణమైన ఔన్నత్యాన్ని చాటిచెప్తుంది.

# అర్హులైన నిరుపేదలకు దక్కని ఇందిరమ్మ ఇండ్లు

### - కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను నమ్మించి గొంతు కోసింది...అర్హులకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు...త్వరలోనే ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తాం..విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి వెల్లడి...



చిగురుమామిడి,మే 07(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంపికలో అర్హులైన నిరుపేదలను కాదని, కోట్లాది రూపాయల విలువచేసే భూములు ఉన్న వాళ్లకు ఇండ్లు మంజూరు చేస్తున్నారని,అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్యలు హెచ్చరించారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్త శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు 420హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పేదలైన అర్హులను అనుగదొక్కి కాంగ్రెస్ పార్టీ బడా నాయకులనే ఇండ్ల ఎంపికలో లబ్ధిదారులుగా ఎంపిక చేశారని కొత్త శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుపేదలకు ఇండ్ల మంజూరులో మొండిచేయి చూపిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇల్లు లేని వారికి,కిరాయి గృహాల్లో ఉన్న వారికి కాకుండా ఇందిరమ్మ కమిటీల పేరుతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల బంధువులకు,అర్హత లేని వాళ్లకు ఇల్లు మంజూరు చేస్తున్నారని,దీంతో అర్హులైన వారికి అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి మండలంలో కాంగ్రెస్ నాయకులు డబ్బులు వసూళు చేస్తున్నారని సోషల్ మీడియా గ్రూపులలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే పోస్టులు పెడుతున్నారన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తక్షణమే స్పందించి మండలంలో అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా,కాంగ్రెస్ పార్టీ నాయకుల జోక్యం లేకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అధికారులను బలి పశువులను చేయకుండా పూర్తి పారదర్శకతను పాటించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మొదటి విడతలో ఎంపికైన గునుకుల పల్లె గ్రామపంచాయతీలో ఏఈ సమక్షంలో ముగ్గులు పోసిన ఇంటికి బిల్లు రాకుండా అడ్డుకుంటున్నారని,400 చదరపు అడుగుల నుండి 600వరకు ఉండాలనే నిబంధనను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోతే ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి రమణారెడ్డి,మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి పేసరి రాజేశం,తదితరులు పాల్గొన్నారు.

### -ఇది నయా భారత్..ఆపరేషన్ సిందూరతో

# పాక్ లో భారత సైన్యం మెరుపు దాడులు

### -భారత్ తో పెట్టుకుంటే..పాకిస్థాన్ నేల మట్టమవుతుంది -బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,7(తెలంగాణ పత్రిక):ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ సైన్యం బుధవారం తెల్లవారు జామున మెరుపు దాడులు జరిపి..పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో మరియు పాకిస్థాన్ లో మొత్తం 9 చోట్ల భారత వైమానిక దళం ఉగ్రవాదుల స్థావరాలను నెల మట్టం చేసి..భారత ఆర్మీ సత్తా ఏమిటో పాకిస్తాన్ కు రుచి చూపించారని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఇది నయా భారత్ అని, భారత్ తో పెట్టుకుంటే ప్రతీకార చర్యలు తప్పవని..భారత సైన్యం నిరూపించిందన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ..వారికి ఆశ్రయం ఇస్తూ..సహకరిస్తుంటే చూస్తూ ఊరుకోదని నిరూపించిందన్నారు. సిందూర పేరుతో భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై రాత్రి మెరుపు దాడులు చేయడం పట్ల యావత్తూ భారత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్రమోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### ఈజీ మనీకి అలవాటు పడి

# ఆన్లైన్ బెట్టింగ్,గేమింగ్,లోన్ యాప్ ల వలలో చిక్కుకోవద్దు

### - యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు.-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 7 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : సులభంగా డబ్బు వస్తుందని ఆన్లైన్ బెట్టింగులు,గేములు,పేకాట,స్టాక్ మార్కెట్ ట్రేడింగులకు అలవాటు పడి సంపాదనంతా పోయి ఎంతోమంది అప్పుల పాలవుతున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకసారి కొంత మొత్తంలో డబ్బు రాగానే ఆన్లైన్ బెట్టింగ్,రమ్మి వంటి ఆటలు మంచి ఆదాయ మార్గమని యువత భావిస్తున్నారని అన్నారు. మొదట్లో కొద్దిపాటి లాభాలు రాగానే కూర్చున్న చోటే పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఎంతోమంది ఆన్లైన్ బెట్టింగులు,గేములకు బానిసలుగా మారారని తెలిపారు. యువత మాత్రమే కాకుండా రిటైర్ అయిన ఉద్యోగులు,పెద్దవాళ్లు కూడా ఆన్లైన్ జూదం,గేమ్స్ బారినపడి అప్పుల ఊబిలో కూరుకుపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలిపారు. ఆన్లైన్ గేములు ముందుగానే ప్రోగ్రామింగ్ చేసి ఉంటాయనే విషయాన్ని గ్రహించలేక అనేక మంది మోసపోయి తమ డబ్బులను పోగొట్టుకుంటున్నారని తెలిపారు.

లోన్ యాప్ లతో అప్రమత్తంగా ఉండాలి.

మనకు అవసరం ఉన్నా,లేకున్నా నిమిషాల్లోనే అప్పులు ఇస్తామంటూ వస్తున్న ఆన్లైన్ లోన్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. సులువుగా తమ ఖాతాలోకి సొమ్ము వస్తుందని లోన్ యాప్ ల నుండి అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగుల్లో,జూదంలో పోగొట్టుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ లోన్ యాప్ ల ద్వారా అప్పులు ఇచ్చే కంపెనీలు,అప్పు తీసుకున్న వారి వ్యక్తిగత వివరాలన్నీ సేకరించి వారి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయని తద్వారా అమాయకులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని అన్నారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను నిత్యం గమనిస్తూ ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. బెట్టింగ్ యాప్ లలో లాభాలు వస్తాయన్నది భ్రమ అని గ్రహించాలన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లు వాడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదని,బాధితులపైనా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఎవరైనా ఆన్లైన్ ద్వారా గానీ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

# ఒకే సంవత్సరంలో ముగ్గురు మృతి

### -క్యాన్సర్ తో తల్లి..వడదెబ్బతో తండ్రి..వృద్ధాప్యంతో నానమ్మ -ఒంటరైన యువకుడు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,7 (తెలంగాణ పత్రిక): ఒకే సంవత్సరంలో..ఓకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం జన్నే ఓంకార్ అనే నిరుపేద యువరైతు కుటుంబంలో సంవత్సరం గడవకముందే ముగ్గురు చనిపోవడం, వారు ఒకే కుటుంబానికి చెందడం బాధాకరమన్నారు. జన్నే ఓంకార్ తల్లి సరోజన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించగా..తండ్రి వడదెబ్బతో మరణించారు. అలాగే నానమ్మ ఐలమ్మ వృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. దీంతో ఆ ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒంటరైన జన్నే ఓంకార్ తల్లి, తండ్రి, నానమ్మ మృతిని తలుచుకుంటూ బాధపడుచున్నాడని గ్రామస్తులు తెలపడం గమనార్హం.

# వీణవంక తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు...

### బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 7. బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం వీణవంక తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాని జాతీయులను బహిష్కరించినందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22 నా కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు బడిగున్న విషయాన్ని మీ దృష్టికితీసుకురావాలనుకుంటున్నాం. ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా కలిగించింది. ఐ ఎస్ ఐ పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ, అక్కడ సైన్యం ఆదేశాలు మేరికే ఈ క్రూరమైన దాడికి ప్రణాళిక బద్ధంగా జరిగిందని సమాచారం. ఈ హేమమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుంది అంతేకాదు ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతు నిలుస్తున్నాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ జాతీయులు అందరినీ వెంటనే గుర్తించాలని మీకు అభ్యర్థిస్తున్నాం. ఇది జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకమైన, తీవ్రమైన అంశం కావున అటువంటి వ్యక్తుల వివరాలు ఆలస్యం చేయకుండా జాబితా చేయాలని అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. ఇది చాలా సున్నితమైన అంశంఅని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా. స్థానిక పరిపాలన శాఖ వేగంగా తగిన నిర్ణయాలు తీసుకుంటూ చర్యలు తీసుక ుంటుందని మేము విశ్వసిస్తున్నామని, ఇది ప్రజలు నమ్మకాన్ని పెంచుతుందని, భద్రత సమస్యలను ముందే గుర్తించే సమర్థంగా పరిష్కరించడంలో సహాయపడుతుందన్నారు. జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,మాజీ మండలాధ్యక్షుడు ఆదిరెడ్డి, ముత్యాల రవీందర్,దాసరి భాస్కర్, ఉడుత కుమార్, శ్రీనివాస్ రెడ్డి, దేవాలరెడ్డి, అశోక్, సిలివేరు రాజు, పోతుల సురేష్,కొండల్ రెడ్డి, అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణఆర్యవైశ్య సంఘం కమిటీ ప్రమాణస్వీకారోత్సవం



వనపర్తి జిల్లా పెబ్బేరు 07 మే (తెలంగాణ పత్రిక)పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం కమిటీ ప్రమాణ స్వీకారం గత నెల 13న ఓటింగ్ పద్ధతిలో ఎన్నికైన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవరశెట్టి మహేష్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఎన్. రాజశేఖర్, గౌరవ అధ్యక్షుడిగా ఇటుకూరి బుచ్చయ్య శెట్టి, ఉపాధ్యక్షులుగా డి. శంకర్, కె. విజయ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రటరీలుగా బి. విజయభాస్కర్, ఇ. శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీలుగా జె. హరికృష్ణ, జి. ఎనివాసులు, బి. రవి, కోశాధికారిగా ఇ. విశ్వనాథం, కమిటీ సభ్యులుగా సింహయ్య, సంబు రాఘవేందర్, సంబు శ్రీనివాసులు, నాగప్రసాద్, రాముని రాజు, చరణ్, బి. శ్రీనివాసులు, నాగరాజు, బాల్ శెట్టి, వెంకటేష్, బాలరాజులు ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బి. రాజేంద్రప్రసాద్, జనరల్ సెక్రటరీగా పి. వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా భానుప్రకాష్, కె. నరేష్ కుమార్, అడిషనల్ సెక్రటరీలుగా శివకుమార్, కిశోర్, కె. శివ, జాయింట్ సెక్రటరీలుగా డి. శివచరణ్, డి. కార్తిక్, కోశాధికారిగా ఎల్. నరేష్, కమిటీ సభ్యులుగా ఎం. సాయివిక్రమ్, రవిప్రకాష్, సంతోష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కమిటీ సభ్యులందరికీ పట్టణ అధ్యక్షుడు మహేష్ శాలువాలతో సన్మానం చేశారు. మహిళలు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అధ్యక్షుడిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇటుకూరి బుచ్చయ్య, కోశాధికారి రమేష్, అడిషనల్ సెక్రటరీ, కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్ బి.వెంకటేష్, మండల ఇన్చార్జి గుబ్బ సింహయ్యల సమక్షంలో నిర్వహించారు.

## దళితరత్న అవార్డు అందుకున్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు



ఎల్లారెడ్డి, మే7(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం కన్నుల పండుగగా దళిత రత్న అవార్డుల పంపిణీ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ ఆధ్వర్యంలో జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే దళితరత్న అవార్డులు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల దళిత నాయకులకు వారు చేసిన విశిష్ట సేవలను గుర్తించి దళితరత్న అవార్డుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో దళితుల పట్ల చేస్తున్న సేవ అంకిత భావాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్యను దళితరత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య మాట్లాడుతూ...ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు.ఈ అవార్డు అందుకోవడంతో వల జీవితంలో మరువలేని చాలా సంతోషమైన జ్ఞాపకం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ కృతజ్ఞతలు తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



పరకాల నియోజకవర్గం మే 07 (తెలంగాణపత్రిక) గీసుకొండ మండల కేంద్రంలో బుధవారం తెల్లవారుజామున దౌడు కట్టయ్య అనే నిరుపేద వ్యక్తి అనారోగ్యంతో మరణించారు. మృతుడు గతంలో సిపిఎం పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశారు. కాగా అతని అంత్యక్రియల సహాయార్థం, అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ, మానవత్వంతో స్పందించి రూ5000/- ఆర్థికసహాయాన్ని పంపించగా, అట్టి నగదును ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దౌడు బాబు, పెద్దలు బండారు వెంకటేశ్వర్లు, పాకనాటి సారయ్య, దౌడు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాల కూల్చివేత




అబ్దుల్లాపూర్ మెట్ మే 07 (తెలంగాణ పత్రిక):-అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని తట్టిఅన్నారం గ్రామంలోని ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను బుధవారం అధికారులు కూల్చివేశారు.తట్టిఅన్నారం రెవెన్యూ పరిధిలోగల ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 117 లో నిర్మించిన 2కాంపౌండ్ వాల్స్,ఒక గదిని పూర్తిగా తొలగించారు.సుమారు విస్తీర్ణం 1 ఎకరం 17 గుంటలో ప్రభుత్వ సూచిక బోర్డ్ ఏర్పాటు చేయడం జరిగింది.ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలను చేసిన ఉపేక్షించరాదని,ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్బంగా తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి అన్నారు.ఈ యొక్క కూల్చివేతలలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

కామారెడ్డి , మే 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి) గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్ట నున్న పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం క్రింద గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యార్థినిల స్కూల్ టాయిలెట్స్, సి.సి.రోడ్లు, ఫామ్ పాండ్స్ ,తదితర పనులకు రెండు రోజుల్లో ఆయా సంబంధిత అధికారులు మండలాల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవన నిర్మాణాలకు అవసరమైన భూములను గుర్తించాలని సూచించారు. ప్రతీ వారం ఆయా అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖాధికారి అశోక్, కామారెడ్డి, బాన్సువాడ పంచాయతీ రాజ్ ఈఈ లు దుర్గాప్రసాద్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## వికాస తరంగిణి లో నర్సంపేట శాఖ కు ప్రశంష గుర్తింపు
## చిన జీయర్ స్వామి చే ప్రశంశా పత్రాలు అందజేత...

**నర్సంపేట మే 07 (తెలంగాణపత్రిక)**



నర్సంపేట గ్రామం సత్య సాయి మందిరంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ మరియు సభ్యుల సమావేశంలో అధ్యక్షులు ఎంవీ. కృష్ణ రావు కార్యదర్శి రేణుక ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అధ్యక్షులు మాట్లాడుతు గత రెండు మూడు మసాలనుండి శ్రీ రామానుజ సహస్రాబ్ది పురష్కరించుకొని భజన మండలి, కోలాట, చిందు యాక్ష గానం, ఒగ్గు, నృత్య ఇత్యాధి బృందాలు ఉమ్మడి వరంగల్ జిల్లా వీటి అధ్యక్షులు బచ్చు. రాధాకృష్ణ పర్యవేక్షణలో బుదరావుపేట, ఖనాపూర్, నాచినపల్లి నర్సంపేట పరిధి వికాస తరంగిణి బృందం పర్యవేక్షణ లో రెండు మూడు దపాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ముంచింతల్ లో శ్రీశ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన రామానూజ జీయర్ స్వామి వారి ఏర్పాటు చేసిన శ్రీ రామానుజ 1009 వ సహస్రాబ్ది ఉత్సవాలకు తెలంగాణా ఆంధ్రప్రదేశ్ రాష్ట జిల్లాల భజన బృంధాలు వరంగల్ జిల్లా నుండి 18 భజన బృందాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఇట్టి వేడుకలు శ్రీ చిన జీయర్ స్వామి అహోబిల, దేవనాధ జీయర్ స్వామి వార్ల మధ్య ఎంతో ఘనంగా యజ్ఞ క్రతువులు హొమాది పూజాదికాలు నిర్వహించారు, ఇట్టి కలకారులకి బుధరావుపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భజన బృందానికి జిల్లా స్థాయి ఉత్తమ ప్రధమ బహుమతి నగదు 10 వేల రూపాయాలు శ్రీ స్వామి వారి చేతులమీదుగా అందజేశారు, నర్సంపేట వీటి నుండి కార్యదర్శి మెరుగుజు. రేణుక ప్రజ్ఞ ట్రైనింగ్ క్యాంప్ సహస్రాబ్దిలో పాల్గొని మన నర్సంపేట నుండి ఆమె కి ప్రశంషా పత్రాన్ని తీసుకున్నారు, ఈ సందర్బంగా వీటి కార్యవర్గ సభ్యులు అందరూ కూడా ప్రశంషలు అందజేశారు, ఆనంతరం రేణుక కార్యదర్శి ఆర్థిక విషయాలు, విష్ణు పారాయణము ఇత్యాధి విషయాలు చర్చించారు, ఆనంతరం ఉపాధ్యక్షులు వెంశెట్టి. శ్రీనివాస్ మాట్లాడుతూ మన నర్సంపేట వీటి శాఖ సమస్తము అందరం కలిసి పోయి ఇంకా సేవాకార్యక్రమాల్లో ముందుండాలని చెప్పారు, సీనియర్ బాధ్యులు చల్లా. వెంకట్ రెడ్డి మాట్లాడుతు కార్యవర్గములో బాధ్యతల విషయం పునరాలోచన చెయ్యాలని చెప్పారు, రంగనాధ స్వామి మాట్లాడుతూ స్వామి వారి సేవలైన ఆరోగ్య, సంస్కార, ప్రజ్ఞ, యువ, వికాస్ కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని చెప్పారు, కార్యక్రమం లో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జరిగిన అన్ని విషయాలు ఏకాభిప్రాయంగా ఆమోదాన్ని తెలిపారు, అనంతరం సట్ల. వీరయ్య వందన సమర్పణ చేసి కార్యక్రమం ముగించారు..

## రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేయాలి
## కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి

**- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట మే 07 (తెలంగాణపత్రిక) రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టి కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కుంటి సాకులతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాత్సారం చేయవద్దని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే మిల్లర్లపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఆయన నేతృత్వంలోని ఎంసిపిఐ యు ప్రతినిధి బృందం నర్సంపేట మండలంలోని ఇటుకల పెల్లి రెండు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కట్టించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఉన్నాయని కనీస వసతులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సరైన విధంగా పంటలను ఆరబెట్టుకోవడానికి తూర్పార పట్టడానికి స్థలం లేక రోడ్డుపైనే వరిధాన్యాన్ని ఆరబోసుకొని గాలి దుమారం అకాల వర్షాలతో రైతులు పండించిన పంటను కాపాడుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కుంటి సాకులు చెప్పకుండా రైతులకు సరిపడా



గన్ని సంచులను ఇచ్చి కొనుగోలు చేసి రైస్ మిల్లర్ల వద్ద ఎలాంటి దోపిడి జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులను పరదాలను తూర్పారబట్టే యంత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో కానీ రైసు మిల్లుల వద్ద కానీ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వ యంత్రాంగం తగిన విధంగా స్పందించకపోతే తగిన విధమైన పోరాట కార్యాచరణ తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రచార ఆర్భాటాలు మాని క్షేత్రస్థాయిలో రైతులకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంభ బాబురావు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ లతోపాటు రైతులు కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## కులగణన దేశ చరిత్రలో మైలురాయి

**-ఉనికి కోసమే ప్రతిపక్షాల రాజకీయ నాటకాలు -విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేత చేవ్వ శేషగిరి యాదవ్**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,7 (తెలంగాణ పత్రిక): కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టడం దేశ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని బిజెపి నేత చేవ్వ శేషగిరి యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1931లో చివరిసారి బ్రిటిష్ ప్రభుత్వం కులగణన చేపట్టిందని, 60 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ కులగణనపై ఎందుకు నిర్ణయం తీసుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ సిఫారసు చేసిన బీసీ కమిషన్ ను కాంగ్రెస్ పార్లమెంట్ లో చర్చకు తీసుకురాకుండా తిరస్కరించిన చరిత్ర మర్చిపోవద్దన్నారు. నెహ్రూ నుండి ఇందిరా, రాజీవ్ గాంధీ వరకు కాంగ్రెస్ నాయకులు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉన్నారని ఆరోపించారు. కులగణన విషయంలో తెలంగాణ మోడల్ రాహుల్ గాంధీ అని రేవంత్ రెడ్డి మాట్లాడడం మొసలి కన్నీరేనన్నారు. తెలంగాణలో 12 శాతం ముస్లింలు ఉండగా..10 శాతం ఓబీసీలుగా చూపించి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ మాదిరిగా కాకుండా.. పాలనలో అనుభవం కలిగిన గొప్ప నాయకుడిగా ప్రధాని మోడీ పారదర్శకంగా జనాభా లెక్కలతో పాటు కులగణన చేపడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాళ్ళ వానకి నష్టపోయిన పంటకి నష్ట పరిహారం చెల్లించాలి
## అధికారులు పంట నష్టం పై నివేదిక ఇవ్వాలి

**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**




కామారెడ్డి ,మే 7 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రాత్రి అకాల వడగళ్ల వాన కారణంగా నష్టపోయిన పంటను, కళ్ళల్లో తడిసిన వడ్లను పరిశీలించడానికి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి బుధవారం అడ్లూర్, చిన్న మల్లారెడ్డి, తలమడ్ల గ్రామాల్లో వడ్ల కళ్ళల వద్దకి వెళ్లి రైతులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన వడగళ్ల వాన వల్ల ఇంకా కోత కానీ వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయాయని, నష్టపోయిన పంటకి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలనీ డిమాండ్ చేశారు. అధికారులు పంట నష్టం పై నివేదిక ఇవ్వాలనీ కోరారు. కళ్ళములో తడిసిన సంచులను రైస్ మిల్లర్లు దించుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. అధికారులు సాధ్యమైనంత త్వరగా కాంట పూర్తి చేయాలనీ అన్నారు. తూకం వేసిన వడ్లు సాధ్యమైనంత తొందర రైస్ మిల్లులకు తరలించాలనీ అన్నారు.

## కుక్కునూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు
## రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన రైతులు

వెల్దుర్తి, మే 07, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కుక్కునూరు వద్ద రైతుల ఆందోళన చేపట్టారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గత 20 రోజుల క్రితం గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినప్పటికీ నేటికీ ఒక్క బస్తా కూడా ధాన్యం కొనుగోలు చేయలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు చేయాలని పిఎసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి కు విజ్ఞప్తి చేస్తే బయట అమ్ముకోవాలంటూ చెపుతున్నారని, వైస్ చైర్మన్ మురళి ప్రశ్నిస్తే ధర్నా చేసుకోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప సొసైటీ ప్రతినిధులు



రైతుల కష్టాలు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా విద్యాధికారి రాధా కిషన్





వెల్దుర్తి, మే 07, (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని బుధవారం జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ సందర్శించారు. వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ విభాగాల్లో శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 15 రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ శిబిరంలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో నివసిస్తున్న పాకిస్తాన్ బంగ్లాదేశ్ వారిని అరెస్టు చేయాలి: బిజెపి



కామారెడ్డి ,మే 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి, కాటన్ సెర్చ్ నిర్వహించి అరెస్ట్ చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో బుధవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి అనంతరం జరిగిన పరిణామాల్లో భాగంగా పాకిస్థాన్ వారిని దేశం నుండి వెళ్ళిపోవాలని కేంద్ర ఆదేశించడం జరిగింది. ఆ యొక్క ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని, అదే విధంగా జిల్లాలో అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశ్ వారిని, రోహింగ్యాలను గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి, కాటన్ సెర్చ్ నిరవించి అరెస్ట్ చేయాలని బీజేపీ కామారెడ్డి జిల్లా శాఖ తరుపున కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే ట్రెంచ్ పనుల ప్రారంభం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే 7 (తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే ట్రెంచ్ పనులను అధికారులు రైతుల ఆమోదంతో ఎట్టకేలకు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, ఎస్ఐ బి అశోక్, ఆర్ఐ ఆర్ శివరామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, నేషనల్ హైవే సిబ్బంది, బాధిత రైతులు పాల్గొన్నారు.

## మన సాయుధ దళాలను చూసి గర్విస్తున్నాము': ఆపరేషన్ సిందూర్‌ను సారంగాపూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తేలు రాజు ప్రశంసించారు

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) మే 7భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలపై దాడులను సారంగాపూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తేలు రాజు ప్రశంసించారు, ఐక్యతను నొక్కి చెప్పారు, పహల్గామ్ దాడి తర్వాత కఠినమైన వైఖరిని కోరారు. భారత సైన్యం ' ఆపరేషన్ సిందూర్ నిర్ణయాత్మక చర్యను ప్రశంసించారు, పార్టీలకు అతీతంగా సాయుధ దళాలకు గర్వం మరియు మద్దతును వ్యక్తం చేశారు.'ఆపరేషన్ సిందూర్' కింద బుధవారం తెల్లవారుజామున ప్రారంభించిన ఈ దాడులు, పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రత్యక్ష ప్రతిస్పందనగా ఉన్నాయి మరియు సరిహద్దు మరియు నియంత్రణ రేఖ వెంబడి తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై ఖచ్చితమైన దాడులు జరిగాయి.లై సెటట్టి వేణు దాడులను ఉగ్రవాదానికి దృఢమైన ప్రతిస్పందనగా ప్రశంసించారు, జాతీయ ఐక్యతను సరిహద్దు దాడులను ఎదుర్కొనేందుకు సమిష్టి పరిష్కారం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పారు.



## హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

కామారెడ్డి ,మే 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) పాస్?పోర్ట్? వెరిఫికేషన్? సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణను సస్పెండ్? చేస్తూ ఇన్?ఛార్జి డీఐజీ సన్?ప్రీత్?సింగ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణ స్పెషల్ బ్రాంచ్?లో హెడ్ కానిస్టేబుల్ పనిచేస్తున్న సమయంలో టేకుల రాజయ్య పాస్‌పోర్టు దరఖాస్తు విచారణకు వచ్చింది. విచారణ సమయంలో కనీస ప్రాథమిక పరిశీలన చేయకుండానే కృష్ణ క్లియరెన్స్ ఇచ్చారు.అయితే రాజయ్యకు అంతకుముందే రాజు అనే పేరుపై పాస్?పోర్టు ఉంది. విచారణ చేయకపోవడంతో కృష్ణ ఈ విషయాన్ని గుర్తించలేదు. అయితే తర్వాత శంషాబాద్? ఎయిర్?పోర్ట్?లో రాజయ్యపై రెండు పాస్?పోర్టులు కలిగి ఉన్నందుకు కేసు నమోదైంది. ఈ విషయంలో హెడ్? కానిస్టేబుల్? నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఎస్పీ రాజేశ్ చంద్ర ఇన్?ఛార్జి డీఐజీకి నివేదిక పంపించారు. దీంతో ఆయనను సస్పెండ్? చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, సిబ్బంది పనితీరుపై నిరంతరం నిఘా ఉంటుందని ఇన్?ఛార్జి డీఐజీ హెచ్చరించారు

## బీసీ రెసిడెన్షియల్ లో ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల...



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 7: మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయ సొసైటీ బీసీ గురుకుల ఇంటర్ జూనియర్ కాలేజీలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ , ఎంఈసి లతో పాటు అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్, కంప్యూటర్ గ్రాఫిక్స్, యానిమేషన్, ప్రీ స్కూల్ టీచింగ్ ట్రైనింగ్, మల్టీపర్పస్ హెల్త్ వర్క్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ గ్రూపులో కోర్సులు ప్రవేశాలు 2025-26 సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదలైందని తెలియజేస్తూ, యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి మాట్లాడుతూ.. బీసీ గురుకులాల ఇంటర్ ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయిందని, దరఖాస్తు చివరి తేదీ 12-05-2025,కావున అడ్మిషన్ కోసం వీణవంక మండల కేంద్రంలోని ఆధునిక గ్రామ దర్శిని కంప్యూటర్ సెంటర్లో ఆన్లైన్లో అప్లికేషన్ ఉచితంగా అప్లై చేయబడును. ప్రస్తుతం 10వ తరగతి లో మీకు వచ్చిన మెరిట్ మార్క్స్ తో అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుంది. బీసీ, ఎస్సీ , ఎస్టి , ఇబీసీ,ఎంబీసీ విద్యార్థులు ఆన్లైన్లో అప్లై చేసుకుని, విద్యార్థులు మీ లక్ష్యాన్ని చేరాలన్నారు.

## భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయాంజాల్ మున్సిపాలిటీ మే 07 (తెలంగాణ పత్రిక):- తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడలో శాంతినికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ భూమి పూజ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి,స్థానిక మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ లు,నాయకులు,పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మే, 7 (తెలంగాణ పత్రిక):జగత్ జనని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు వైశాఖ శుద్ధ దశమి మే 7న బుధవారం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాంబమూర్తి దేవాలయంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యుల కులదేవత అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజగం నాగరాజు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయం పురోహితులు భైరవపట్ల వెంకటేశ్వర్లు శర్మ పూజా ప్రాంగణాన్ని సంప్రోక్షణ చేసి సకల దేవతలను ఆహ్వానం చేయించిన అనంతరం వాసవి మాతకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆర్యవైశ్య బంధువులు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని బెజగం నాగరాజు, ఉపాధ్యక్షులు బజ్జూరి వీరన్న, కోశాధికారి వేణుగోపాల్, యూత్ అధ్యక్షులు పుల్లూరి సాయికృష్ణ, కోశాధికారి గోలి మహేష్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మంజుశ్రీలు వేడుకున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీని గ్రామ,మండల స్థాయిలో బలపర్చాలి - జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్

నార్సింగి మే 07 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా చేగుంట నార్సింగి మండలాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల విస్తృత స్థాయి సమావేశం ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మత్స్య శాఖ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఉట్ల వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని గ్రామ,మండల స్థాయిలో బలపర్చాలని,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలకు ప్రచారం కల్పించాలని, పథకాలను ప్రజలలో తీసుకువెళ్లాలని పిలుపు నిచ్చారు. పార్టీకి కార్యకర్తలే బలమని,ఐక్యతతో అందరూ ముందుకు సాగాలని అన్నారు. బీఆర్ఎస్,బీజేపీ సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ పై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలని,గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టాలని అన్నారు.

# ధాన్యం కొనుగోలులో అధికారుల నిర్లక్ష్యం..!

## - మంత్రి ఆదేశాలను బేఖాతరు చేస్తున్న అధికారులు..!!

### - అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి-అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్

హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి. హుస్నాబాద్ ప్రతినిధి మే 7 (తెలంగాణ పత్రిక) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అకాల వర్షంతో ఆరుకాలం శ్రమించి పండించిన పంట తడిసి పోయి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తుంటే అధికారుల నిర్లక్ష్యంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయడం లేదని బిఆర్ఎస్ నియోజకవర్గ అదికార ప్రతినిది అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ధాన్యం కొనుగోలులోఎలాంటి జాప్యం ఉండవద్దని అధికారులను ఆదేశించినప్పటికీ మంత్రి ఆదేశాలను కూడా బెఖాతరు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. బుధవారం అక్కన్నపేట మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన బిఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతుంది తప్ప చేతుల్లో చూపడం లేదని వారం రోజుల్లో నాలుగు సార్లు అకాల వర్షం తో ధాన్యం పంట మరియు మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని



నష్టపరిహారం అందుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఒక బస్తాకు అర కీలో ఎక్కువ పెడుతున్నారు దాని వెంటనే నిలిపి వేయాలని కోరుకుంటున్నామని ఒక వేల తరుగు పేరిట ఎక్కువ కంటాలు పెడితే అధికారులపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ వి రాష్ట్ర కార్యదర్శి సూరంపెల్లి పర్శరాములు, గోపాగోని అరవింద్ , రైతులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్



కొండపాక, మే 07, (తెలంగాణ పత్రిక): సిఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరంగా మారిందని, ఈ పథకంతో నిరుపేదలకు ఎంతోమేలు జరుగుతుందని బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని దుద్దెడ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు ఎండీ జానీ రూ. 21000, బసవరాజు ప్రవళిక రూ. 18000, చిలుముల కనకయ్య రూ. 12000, కురాటి లావణ్య రూ. 8000 రూపాయల చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చిక్కుడు భాను ముదిరాజ్, ఎస్సీసెల్ అధ్యక్షులు పల్లె బాబు, మైనార్టీ నాయకులు ఎండీ మగ్దుమ్, విద్యార్థి నాయకులు బస్వరాజు నవీన్ చంద్, గాదగోని రాకేష్ గౌడ్, చిక్కుడు సాయి కిరణ్, కురాటి రాజు, బసవరాజు ప్రవీణ్, మహమ్మద్ అన్ను పాష తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం వేడుకలు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 7. మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ద్వాదశ 12వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న ఉత్సవాలలో బుధవారం మధ్యాహ్నం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవము ఘనంగా నిర్వహించారు వేద పండితులు పోగులకొండ ఆదిత్య శర్మ మంత్రోచ్చారణల నడుమ అందంగా ముస్తాబు చేసిన కళ్యాణ మండపంలో అమ్మవారికి స్వామివారి చేత మాంగల్య ధారణ చేశారు కల్యాణోత్సవం తిలకించేందుకు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్ని ఏర్పాటు చేశారు కళ్యాణానికి ముందు ఆలయంలో నిత్యవహనములు బలిహరణం సాయంత్రం స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆలయం మాజీ చైర్మన్ నానామాల ఉప్పలయ్య వెంకటనారాయణ చారి యాదగిరి ఆలయ కమిటీ చైర్మన్ ధర్మకర్తలు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులతో మర్యాదగా ప్రవర్తించాలి

### - దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు. - ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచేలా వైద్యం అందించాలి- సిబ్బంది అందుబాటులో ఉండాలి. - ఆసుపత్రిలో వైద్య సిబ్బంది సెక్యూరిటీలు విధులు సక్రమంగా నిర్వహించాలి:వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

సంగారెడ్డి మే 7 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి... ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారంతా నిరుపేదలని రోగులతో వైద్య సిబ్బంది ఇతర అధికారులు మర్యాదగా ప్రవర్తించాలని మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నారు. ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం విశ్వాసం పెరిగేలా మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఆసుపత్రుల బ్రాండింగ్ చేయాలన్నారు. రాజు ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష ప్రభుత్వ ఆసుపత్రుల బ్రాండింగ్ పై శాఖ కార్యదర్శి డాక్టర్ క్రసిన పవర్ పాయింట్ ద్వారా చేపట్టి అంశాలను వివరించారు రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవల బలోపేతానికి నిర్దిష్టమైన విధానాలను రూపొందించాలి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగుల పట్ల డాక్టర్లు సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలన్నారు మాటలతోనే రోగులకు సగం రోగం తగ్గిపోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదల నీ, అలాంటి వారిపై గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. రోగులతో పాటు వారి సాయకులుగా వచ్చే వారికి మర్యాద ఇవ్వాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తున్న మనీ చిన్నచిన్న తప్పిదాలతో మొత్తం ప్రభుత్వ ఆసుపత్రులపై రీమార్క్ తీసుకురావద్దన్నారు కొన్ని కొన్ని చోట్ల సిబ్బందిపై పలు కంప్లైంట్ లు వస్తున్నాయని ఇకపై ఎలాంటి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదని సంబంధిత సిబ్బంది అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని



తెలపడం జరిగినది. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ , క్రిస్టినా జాడో గుప్తా టిజియం ఎన్ ఐడి ఎండి ఫణింద్రారెడ్డి, టిబి విపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఎస్ పి ఎల్ ఆఫీసర్ డిఎం డాక్టర్ విమల థామస్. ఈసీ దేవేందర్లు పాల్గొన్నారు.

## గ్రామాలలో భూభారతితో భూ పంచాయతీలు ఉండవు..!

### - రైతుల నుండి భూ ఫిర్యాదులను దరఖాస్తులను స్వీకరించిన మంత్రి.- భూభారతిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం.- భూభారతి సదస్సులో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ ప్రతినిధి మే 7 (తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం లోని జనగామ గ్రామంలో భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు లోరాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం పాల్గొన్నారు భూ భారతి అవగాహన సదస్సులు బాగంగా గ్రామంలో ఉన్న భూ సమస్యలు గతంలో ధరణి లో ఎదుర్కున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చిన రైతులు వెంటనే సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం గతంలో ధరణి చట్టం ద్వారా భూ పంచాయతీ లు పెరిగాయి ఇకనుండి గ్రామాలలో పంచాయతీలు ఉండవని అవి భూభారతి తోనే సమస్యలు తొలగిపోతాయని మంత్రి అన్నారు. తెలంగాణ లోని 33 జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని సిద్దిపేట జిల్లా లో అక్కన్న పేట మండలాన్ని పైలెట్ మోడల్ మండలం గా తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు భూమి ఉండి కాస్తులో ఉండి సమస్యలు ఉన్న భూముల పై హెల్ప్ డెస్క్ పెట్టీ సమస్యలు తొలగిస్తున్నామని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి , సింగిల్ విండో చైర్మన్




బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థిని నీ అభినందించిన కలెక్టర్



కామారెడ్డి ,మే 7 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) పదవ తరగతి ఫలితాలలో జిల్లాలో ఘన విజయం సాధించే జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాల నందు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల మాచారెడ్డి విద్యార్థిని సబా తబస్సుమ్ అత్యధికం అత్యధిక మార్కులు 581 సాధించినందుకు గాను ఆమె శ్రమను మెచ్చి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ ప్రత్యేకంగా సన్మానించారు ఇట్టి ఘనత సాధించినందుకు విద్యార్థినికి అభినందనలు తెలపడం జరిగింది అలాగే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ రమణ గ్రామ పెద్దలు శ్రీ మహమ్మద్ అస్లాం మరియు విద్యార్థి తల్లి పాల్గొన్నారు

## కన్నుల పండుగగా దళిత రత్న అవార్డుల ప్రధానోత్సవం






కొండపాక, మే 07, (తెలంగాణ పత్రిక):రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం ఆధ్వర్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాలకు సంబంధించిన దళిత నాయకులకు విశిష్ట సేవలు చేసిన సందర్భంగా వారిని గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే దళిత రత్న అవార్డులను బుధవారం ప్రదానం చేశారు. సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్యకు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ నాయొక్క సామాజిక ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించి నాకు ఈ అవార్డు ప్రధానం చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి దామోదర రాజనర్సింహాకి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు విజయ్ కుమార్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఏర్పుల రామకృష్ణ, టీచర్ కోరబోయిన కనకయ్య, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్ పెద్ద ఎత్తున దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపకండి గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి




గజ్వేల్ ప్రతినిధి, మే 07, (తెలంగాణ పత్రిక):మద్యం సేవించి వాహనాలు నడపవద్దని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 13మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని నిర్ధారణ అయిందని సీఐ మురళి తెలిపారు. గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి ముందు హాజరుపరచగా విచారణ చేసి 13 మందికి 19,500 రూపాయల జరిమాన విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని సీఐ మురళి పేర్కొన్నారు.

## రోడ్ల పై ధాన్యం వాహనదారులకు ప్రాణ సంకటం

నార్సింగి మే 07 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం లో రోడ్ల పై ధాన్యం ఆర బోయడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.రైతులు తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులను కల్లాలలో ఆర బోసు కోకుండా,వారి పొలాలకు/కాంటాలకు సమీపంగా,సౌకర్యవంతంగా ఉండే విధంగా రోడ్లను వినియోగించు కుంటున్నారు. పగలంతా ఆరబోసిన ధాన్యాన్ని సాయంత్రం కుప్పలు చేసి, ఎలాంటి సూచికలు లేకుండా రాత్రంతా రోడ్ల పైనే ఉంచుతున్నారు. రాత్రి సమయంలో కుప్పలు కనబడక పోవడం తో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. నార్సింగి నుండి మిర్జాపల్లి వైపు వెళ్లే రోడ్డు పై వడ్ల కుప్పలు పోయటం వలన గత వారం రోజులలో రాత్రి వేళలో కుప్పలు కనిపించక,వడ్ల కుప్పల కు ఢీకొని ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు.

### ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు

# కట్టుదిట్టంగా అమలు

## -లబ్దిదారులకు 2బీ.హెచ్.కే రూమ్ ఇండ్ల అప్పగించేందుకు చర్యలు

**- నిబంధనల ప్రకారం అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు- పారదర్శకంగా యువ వికాసం లబ్దిదారుల ఎంపిక- 2బీ.హెచ్.కే ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్ల , రాజీవ్ యువ వికాసం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





పెద్దపల్లి, ప్రతినిధి మే 07 ( తెలంగాణ పత్రిక) ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాసం పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేందుకు అవసరమైన మౌలిక వస్తువుల కల్పన పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మాలిక వసతుల పనులు పూర్తయ్యాయని, మే నెలాఖరు వరకు లబ్ధిదారులకు అప్పగిస్తామని తెలిపారు. రామగుండం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా విద్యుత్ సరఫరా, డ్రైనేజ్, రొడ్లు వంటి మౌలిక వసతుల కల్పన పనులు 3 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శ్రీరాంపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో వద్ద కరెంట్ సౌకర్యం వచ్చిందని, త్రాగు నీరు, సెప్టిక్ ట్యాంక్, రోడ్డు పనులు చేపట్టాలని అన్నారు. ఓదెల, శ్రీరాంపూర్ వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామాలలో 1940 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తే బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించుకున్న 170 మంది లబ్దిదారులకు ప్రభుత్వం మొదటి విడత లక్ష రూపాయల ఆర్థిక సహాయం విడుదల చేసిందన్నారు. పైలెట్ గ్రామాలలో మంజూరు చేసిన ఇండ్లలో కనీసం 50 శాతం వరకు ఇండ్లు గ్రౌండ్ చెసేలా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన దాదాపు 1200 మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణం ప్రారంభించ లేదని, వీరితో చర్చించి త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, డబ్బు సమస్య ఉంటే డ్వాక్రా ద్వారా రుణాలు అందించాలన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులకు మాత్రమే ఇండ్ల కేటాయింపు చేయాలని అన్నారు. వివాదాలకు తావు లేకుండా పైలెట్ ప్రాజెక్టు మినహాయించి మిగిలిన ఇండ్ల లబ్ధిదారుల జాబితా పారదర్శకంగా మే 10వ తేదీ వరకు ఎంపిక చేయాలన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎటువంటి ఒత్తిడులకు తావు ఇవ్వడానికి వీలు లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత ప్రాధాన్యత క్రమంలో ఎంపిక జరగాలని అన్నారు. అనర్హుల దరఖాస్తులకు కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి మండలంలో వివిధ విభాగాలలో మనకు వచ్చిన దరఖాస్తులను బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, జిల్లా ఇంచార్జి మంత్రి తుది ఆమోదంతో యూనిట్ల మంజూరు జరుగుతుందని జూన్ 2 వరకు లబ్ధిదారుల ఎంపిక, శిక్షణ పూర్తి చేసుకోవాలని, జూన్ 2న యువ వికాసం యూనిట్ మంజూరు పత్రాలు పంపిణీ చేసి తర్వాత వాటి గ్రౌండింగ్ పై దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో ఈఈ హౌసింగ్ రాజేశ్వర్ రావు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్, సీ.పీ వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-7 గంజాయి, క్లోరోఫామ్, అల్ప్రాజోలం వంటి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. మత్తు పదార్థాల రవాణాపై నిరంతరం నిఘాను కొనసాగించాలని, ఎలాంటి సమాచారం తెలిసినా పరస్పరం పంచుకుంటూ వీటి నిరోధానికి పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్లాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమన్వయ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులకు పలు సూచనలు చేశారు. యువత ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా అన్ని విద్యా సంస్థలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే లోపు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని, మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చూడాలన్నారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల లోపు పాన్ షాపులు, ఇతర దుకాణాలలో సిగరెట్లు, గుట్కాలు, నికోటిన్ కలిగిన పదార్థాలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటుపడితే వారికి డీ అడిక్షన్ సెంటర్లో చేర్పించి, ఆ అలవాటును మానుకునేలా చూడాలన్నారు. మెడికల్ షాపులలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిషేదిత ఔషధాలను విక్రయించకుండా గట్టి నిఘా ఉంచాలని, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పోలీసు శాఖ ద్వారా కూడా తనిఖీలు జరిపిస్తామని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ, ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుండి వివిధ మార్గాల ద్వారా గుట్టుగా ఇక్కడికి తరలిస్తున్నారని అన్నారు. ఎక్కువగా రైలు మార్గం ద్వారా రవాణా చేసే అవకాశాలు ఉన్నందున రైల్వే అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు వాటి వినియోగాన్ని నియంత్రించవచ్చని అన్నారు. గంజాయికి ప్రత్యామ్నాయంగా ఓ.పీ.ఎం చాకొలేట్ లు వంటి వాటిని వినియోగిస్తారని, స్థానికంగా వాటిపై నిషేధం ఉన్నందున అలాంటి వాటి విక్రయాలపై నిఘా ఉంచాలన్నారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వల గురించి ఆరా తీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మూతపడిన పరిశ్రమలలో బాయిలర్లను వినియోగిస్తూ అల్ప్రాజోలం తయారు చేసే అవకాశాలు ఉన్నందున, అలాంటి ప్రదేశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని హితవు పలికారు. గత నెలలో జిల్లాలో ఐదు కిలోల వరకు గంజాయి నిల్వలను, 1.5 కిలోల అల్ప్రాజోలంను పట్టుకోవడం జరిగిందని ఈ సందర్భంగా సీ.పీ వివరించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీఐఈఓ రవి కుమార్, వ్యవసాయ, విద్య, అటవీ, రవాణా, వాణిజ్య పన్నులు, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిఐటియు నిరంతర పోరాట ఫలితమే జీవో నెంబర్ 306

## - పోరాడి సాధించుకున్న మినీ అంగన్వాడీ టీచర్లు

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే చంద్రశేఖర్



కామారెడ్డి మే 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) సిఐటియు నిరంతర పోరాట ఫలితమే జీవో నెంబర్ 306 విడుదల అని మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్డేట్ చేయాలని రాష్ట్ర మంత్రులు అధికారులు ఎంపీలు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు సమర్పించి సిఐటియు ఆధ్వర్యంలో ఏప్రిల్ 24 న కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలకు డైరెక్టరేట్ కార్యాలయం ముట్టడికి నిరంతరం చేసిన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేస్తూ 306 జీవోను విడుదల చేసిందన్నారు పోరాడి విజయం సాధించిన నాలుగువేల మంది మినీ అంగన్వాడీ టీచర్లకు అభినందనలు, వారికి అండగా నిలబడ్డ మెయిన్ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు జీవోలో 12 నెలల పెండింగ్ వేతన బకాయిల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని తక్షణమే స్పష్టత ఇవ్వాలన్నారు 12 నెలల పెండింగ్ వేతన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, పెండింగ్ వేతనాలకు సరిపడా బడ్జెట్ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అప్డేట్ చేసిన మినీ అంగన్వాడి కేంద్రాలకు ఆయాలను కూడా కేటాయించాలని కోరారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి మరియు మంత్రి సీతక్కకు సిఐటియు జిల్లా కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు

## మంచినీళ్ల కోసం ఖాళీ బిందెలతో సిపిఎం నిరసన

## -ప్రజల మంచినీటి కష్టాలు అధికారులకు కనబడటం లేదా?

### -సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు- స్పందించి ట్యాంకర్లతో నీళ్లు సప్లై చేసిన మున్సిపల్ అధికారులు






కొత్తగూడెం టౌన్ మే 07( తెలంగాణ పత్రిక) మధుర బస్తీలో కిన్నెరసాని మంచినీళ్లు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రధాన మంచినీటి వనరు అయిన కిన్నెరసాని నీళ్లు కనీసం వారానికి ఒకసారి కూడా రాకపోవడం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ గారికి సమస్య తీవ్రతను వివరించినప్పటికీ పది రోజుల్లో సమస్య పరిష్కరించేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ప్రజలు తాగడానికి నీళ్లు లేక ఎండాకాలంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు.రోడ్డుపై బైఠాయించి మంచి నీళ్లు ఇవ్వాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తుండగా మున్సిపల్ అధికారులు స్పందించి ధర్నా కార్యక్రమం వద్దకు చేరుకున్నారు. కిన్నెరసాని నీళ్లు వచ్చేవరకు ట్యాంకర్లతో ప్రతిరోజు నీళ్లు సప్లై చేస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్ నాయకులు నందిపాటి రజిత విజయలక్ష్మి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందానికి అభినందనలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ప్రతినిధి మే 07 ( తెలంగాణ పత్రిక) క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుల్తానాబాద్ కు చెందిన నిట్టూరి మానస అనే మహిళకు గతంలో రెండు సీజేరియన్ ఆపరేషన్ లు జరిగాయని, గర్భ సంచి లో పెద్ద గడ్డలతో మహిళ తీవ్రమైనా కడుపు నొప్పి తో బాధ పడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిందని, మహిళకు అవసరమైన పరీక్షలు చేసి, మే 7 న గైనకాలాజిస్ట్ డా. స్రవంతి,జనరల్ సర్జన్ , డా. సాయి ప్రసాద్, లాప్రోస్కోప్ సర్జన్ డా. అమర సింహ రెడ్డి, సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్,డా. రామం, డా. స్వాతి, డా. సౌరయ్య కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ హిస్టక్టమ్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

## గజ్వేల్ అభివృద్ధికి పెద్దపీట

**- సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన- మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి**



గజ్వేల్ ప్రతినిధి, మే 07, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అవసరమైన నిధులు సాధిస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లోని ఢిల్లీ వాలా హెూటల్ సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ పేద ప్రజలను కలవడం కష్టంగా మారిందని, దీంతో అసంపూర్తి దశలో నిలిచిపోయిన అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తుండగా, త్వరలోనే రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. లాటరీ పద్ధతిన ఎంపిక చేసిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కేటాయింపు అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకపోనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ పాపాలు, నాయకుల స్వార్థం ఫలితంగా ఇండ్లు కేటాయించినప్పటికీ అప్పగించలేదన్నారు. కేవలం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కమిషన్ల కోసమే నిర్మాణాలు చేపట్టగా, ప్రయాణికులకు అందుబాటులో లేకుండా బస్టాండ్ నిర్మాణం చేపట్టి వృధాగా వదిలేసినట్లు తెలిపారు. అంతేకాకుండా గజ్వేల్, ప్రజ్ఞాపూర్ బస్టాండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. నిర్మాణాల్లో నాసిరకం పనులు చేపట్టడంతో పదేళ్లు కాకుండానే పగుళ్లు ఏర్పడుతుండగా, చిన్నపాటి వర్షానికి సమీకృత భవనంలో నీరు నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ సహకరించనప్పటికీ ప్రభుత్వ అనుమతితో పెండింగ్ లో ఉన్న 800లకు పైగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని, అసంపూర్తి దశలో ఉన్న పనుల కోసం నిధుల మంజూరీకి ప్రతిపాదనలు సిద్ధం చేసి సీఎం రేవంత్ రెడ్డికి దృష్టికి తెచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, సుఖేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, యాదగిరి, నేతలు , సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, జంగం రమేష్ గౌడ్, సబ్బని నరేష్, అజ్గర్, చెప్యాల శేఖర్, సురేష్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ, భాగిర్తిపేట గ్రామాలల్లో

# భూ భారతి అవగాహన సదస్సులు

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,7 (తెలంగాణ పత్రిక):జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూ భారతి పైలట్ మండలమైన రేగొండ మండలంలోని రేగొండ, భాగిర్తిపేట గ్రామాలల్లో(బుధవారం) తహసీల్దార్లు శ్వేతా, సత్యనారాయణ ల ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సుల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టాల జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సులువైన మరియు పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రజలకు ఆధార్ కార్డు ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, 10వ తేదీన రేగొండ మండలంలో ఒక గ్రామంలో జరిగే భూ భారతి అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



కోడిమ్యాల మే 07.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలంలో సేర్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న.కొడిమ్యాల. కోనాపూర్. సూరంపేట.వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. తూకం వివరాలను ఆన్లైన్ నందు వెనువెంటనే నమోదు చేయాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు.వారి వెంట డి సీ ఎస్ ఓ. జితేందర్ రెడ్డి కొడిమ్యాల తహసిల్దార్ రమేష్ గౌడ్ డిప్యూటీ తహసిల్దార్ కిరణ్ కుమార్.రెవెన్యూ ఇన్స్పెక్టర్ కర్ణాకర్.ఇన్చార్జి ఏపి

## నామినేటెడ్ పదవుల్లో

# మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి

### ఎం హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ



ధర్మసాగర్ మే 7 (తెలంగాణ పత్రిక):అంబేద్కర్ అభయ హస్తం ఎక్కడనీ మాదిగలకు మంత్రి పదవి ఏవని నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు ప్రాధాన్యత ఎక్కడని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ అన్నారు.బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్న ఎక్కడేసిన గొంగడి అక్కడేఅన్నట్టు ఉందనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల అభివృద్ధి కొరకే మా ప్రభుత్వం పని చేస్తుందన్న మాటలు తప్ప చేతలు లేవని అంబేద్కర్ అభయ హస్తం అటకెక్కించారనీ దళితులపైన సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా దళిత కుటుంబాలందరికీ అంబేద్కర్ అభయ హస్తం అందేలా చూడాలనీ ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న దళితబంధు పథకం లబ్ధిదారులు ఎంపిక జరిగిందని వెంటనే ప్రభుత్వం దళిత బంధు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు రాసినటువంటి ఆర్టికల్ 3 ప్రకారం చిన్న రాష్ట్రాల ద్వారా ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఆ మహానుభావుడు రాసిన రాజ్యాంగం ద్వారా తెలంగాణ సాధించుకున్నామన్నారు.అంబేద్కర్ కొన్ని వర్గాల వారికే పరిమితం కాకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోరుకునే విధంగా ఉండేవారని ఆ యొక్క మహానుభావుడి పేరు మీద అంబేద్కర్ అభయ హస్తం పెట్టడం చాలా సంతోషకరం కానీ గత ప్రభుత్వం దళితులు అభివృద్ధి చెందాలని దళిత బంధు పథకం కింద కొన్ని కుటుంబాలకు మాత్రమే ఇచ్చారనీ కానీ కాంగ్రెస్ దళితుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం కోసం 12 లక్షల రూపాయలు ఇస్తాము అని మాయ మాటలు చెప్పారు తప్ప చేతలు లేవని అన్నారు.దళితుల ఓట్లను దండుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దళితులను మోసం చేస్తున్నదని ఓడెక్కాక ఓడ మల్లన్న ఓడ దిగాక బోడ మల్లన్న అన్నట్టు ఉంది కాంగ్రెస్ పాలన అని ప్రభుత్వం పై మండి పడ్డారు. దళితులపైన సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు తప్ప చేతలు లేవని ఇప్పటికైనా దళితుల ఆర్థిక స్థితిని మెరుగు పరిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అంబేద్కర్ అభయ హస్తం దళితులకు అందేలా చూడాలన్నారు.రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రేషన్ కార్డు సంబంధం లేకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు దళితులకు రాజీవ్ యువ వికాస్ పథకం ఎలాంటి సిబిల్ స్కోర్ లేకున్నా నాన్ లింక్డ్ స్కీమ్ ద్వారా అర్హులైన వారికి అందరికీ ఇవ్వాలని సాధ భైనామ ద్వారా అప్పై చేసుకున్నా రైతులకు ఉచితంగా పట్టాల పంపిణీ చేయాలనీ అన్నారు.

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల

# మూలాలను అడ్డుకోవాలి

### -సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్, సీ.పీ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 07: గంజాయి, క్లోరోఫామ్, అల్ప్రాజోలం వంటి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. మత్తు పదార్థాల రవాణాపై నిరంతరం నిఘాను కొనసాగించాలని, ఎలాంటి సమాచారం తెలిసినా పరస్పరం పంచుకుంటూ వీటి నిరోధానికి పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్లాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమన్వయ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులకు పలు సూచనలు చేశారు. యువత ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా అన్ని విద్యా సంస్థలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే లోపు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని, మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చూడాలన్నారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల లోపు పాన్ షాపులు, ఇతర దుకాణాలలో సిగరెట్లు, గుట్కాలు, నికోటిన్ కలిగిన పదార్థాలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటుపడితే వారికి డీ అడిక్షన్ సెంటర్లో చేర్పించి, ఆ అలవాటును మానుకునేలా చూడాలన్నారు. మెడికల్ షాపులలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిషేదిత ఔషధాలను విక్రయించకుండా గట్టి నిఘా ఉంచాలని, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పోలీసు శాఖ ద్వారా కూడా తనిఖీలు జరిపిస్తామని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ, ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుండి వివిధ మార్గాల ద్వారా గుట్టుగా ఇక్కడికి తరలిస్తున్నారని అన్నారు. ఎక్కువగా రైలు మార్గం ద్వారా రవాణా చేసే అవకాశాలు ఉన్నందున రైల్వే అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు వాటి వినియోగాన్ని నియంత్రించవచ్చని అన్నారు. గంజాయికి ప్రత్యామ్నాయంగా ఓ.పీ.ఎం చాకొలేట్ లు వంటి వాటిని వినియోగిస్తారని, స్థానికంగా వాటిపై నిషేధం ఉన్నందున అలాంటి వాటి విక్రయాలపై నిఘా ఉంచాలన్నారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వల గురించి ఆరా తీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మూతపడిన పరిశ్రమలలో బాయిలర్లను వినియోగిస్తూ అల్ప్రాజోలం తయారు చేసే అవకాశాలు ఉన్నందున, అలాంటి ప్రదేశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని హితవు పలికారు. గత నెలలో జిల్లాలో ఐదు కిలోల వరకు గంజాయి నిల్వలను, 1.5 కిలోల అల్ప్రాజోలంను పట్టుకోవడం జరిగిందని సీ.పీ వివరించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీఐఈఓ రవి కుమార్, వ్యవసాయ, విద్య, అటవీ, రవాణా, వాణిజ్య పన్నులు, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా

# పకడ్బందీ చర్యలు.: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి మే 07 ( తెలంగాణ పత్రిక) జిల్లాలో ఎక్కడా త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షవేసవి కాలంలో త్రాగు నీటి సరఫరా పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మిషన్ భగీరథ సోర్స్ గా త్రాగు నీటి సరఫరా చేయాలని, అనవసరంగా బోర్లు వేయవద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇతర నీటి వనరుల పై ఆధారపడాలని అన్నారు. త్రాగు నీటి కోసం పంచాయతీ వద్ద అందుబాటులో ఉన్న నిధుల అత్యవసరంగా వాడుకోవాలనిఅన్నారు.వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ త్రాగు నీటి ఇబ్బందులు వచ్చినా ఎంపీడీవోలు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రీడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు, పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ చూపించిన

# విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే కోవా లక్ష్మీ



తెలంగాణ పత్రిక ,,(కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి): ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ ఆశ్రమ పాఠశాలల్లో టెన్త్ పరీక్ష లలో అద్భుత ప్రతిభ చూపించిన,అధిక మార్కులు సాధించిన వారికి బుధవారం రోజు ఎమ్మెల్యే కోవా లక్ష్మీ నివాసంలో శాలువాతో అందరినీ సన్మానించారు. వీరిలో 547మార్కులు సాధించిన రాసిమెట్ల పాఠశాలకు చెందిన సేడ్మేక అపర్ణ ను ప్రత్యేకంగా అభినందించారు మరియు 100 పర్సంటేజ్ సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులనిక లు సిర్పూర్, ఆసిఫాబాద్ మరియు జైనూర్ లను సన్మానించారు అలాగే జి సి టి ఓశకుంతలను, ఏ ఎం సి ఓ ఉద్ధవ్ ను మరియు డీడీ గిరిజన సంక్షేమశాఖ రమాదేవి గారిని పిల్లల తల్లితండ్రులను కూడా సన్మానించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అలీ భాయ్ నిసార్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల జాబితా లో ఉన్న లబ్దిదారుల

# లిస్ట్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 07 :- ఇచ్చోడ మండల కేంద్రం లో బుదవారం ఇందిరమ్మ ఇళ్ల జాబితా లో ఉన్న లబ్ధిదారుల చెక్ లిస్ట్ పరిశీలించి, ఎంపిడిఓ, ఏం ఆర్ ఓ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన ప్రాథమిక జాబితాలులో ఉన్న పేర్లను మరోసారి వెరిఫికేషన్ చేయాలని . అన్ని కోణాల్లో పరిశీలిం,చి లబ్ధిదారుల జాబితాలను తయారు చేయాలని ఆన్నారు రూఫ్‌ను ఆర్ సీసీ స్లాబ్‌గా చూపిస్తూ, పైన పేర్కొన్న దరఖాస్తులను కుటుంబంతో కలిసి 60 ఏళ్లు పైబడి ఉన్నట్లయితే వాటిని ధృవీకరించాలని ఇలాంటి వాటిని ఇళ్ల మంజూరుకు పరిగణించవచ్చునని వారు అర్హులని గుర్తిస్తే ప్రతిపాదనల్లో చేర్చాలని పేర్కొన్నారు. కొందరు అర్హులైనప్పటికి జాబితాలో వారి పేర్లు లేకపోవడం తో లబ్ధిదారులు కలెక్టర్ కు విన్నవించాగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు తప్పనిసరిగా వస్తాయని, మొదటి విడతలో కొంతమందికి రావడం జరిగిందనీ, రెండవ, మూడవ విడతల వారీగా అందరికీ వస్తాయని తెలిపారు. కాగా అర్హులైన వారిలో ఇళ్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్న వారు , మేము కట్టుకోలేము అన్న వారి జాబితాను తయారుచేసి వారి స్థానంలో పూరిస్ట్ పూర్ వారిని గుర్తించి ఇవ్వడం జరుగుతుందని ఆన్నారు. మొదటి విడతలో రాలేదని ఎవరు నిరాశ పడకూడదని, విడతల వారీగా అందరికీ వస్తాయని తెలిపారు. కలెక్టర్ వెంట సీఈఓ జితేందర్, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో, సిబ్బంది, తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## భూములను కాజేసేందుకే ధరణి తెచ్చిన బీఆర్ఎస్.

# రైతులకు న్యాయం చేసేందుకే భూభారతి

### సీడు వడ్ల కొనుగోలులో వ్యాపారుల

### పట్ల జాగ్రత్త.-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





పెద్దపల్లి, ప్రతినిధి మే 07 ( తెలంగాణ పత్రిక) సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున భూ భారతి పై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ శ్రీహర్ష మరియు అదనపు కలెక్టర్ డి.వేణు పలు శాఖల అధికారులతో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కలిసి పాల్గొన్నారు.తదుపరి భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిం చారు.

అనంతరంపెద్దపల్లి నియోజకవర్గంలోని గీతా కార్మికులకు కాటమయ్య కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున సుల్తానాబాద్ మండలానికి మరియు పట్టణానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 52 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు అరవై లక్షల ముప్పై రెండు వేల రూపాయల (?60,32,000/-) రూపాయల విలువ గల చెక్కులను అలాగే 152 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు ?44,36,000 /- లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణిచేశారు అనంతరం వారు మాట్లాడుతూ.మోసపోయిన రైతులను ఆదుకునేందుకు కొత్తగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. భూమి రికార్డులు, రిజిస్ట్రేషన్లు పూర్తి పారదర్శకంగా ఈ చట్టం ద్వారా చేసుకోవచ్చన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ పరిష్కార మార్గాలు ఉంటాయని తెలిపారు. ఎంతోమంది రిటైర్డ్ ఉన్నతాధికారులు, అనుభవజ్ఞులతో సుదీర్ఘ కాలం పాటు చర్చలు జరిపి భూభారతి ని తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గం లో ఎలాంటి కటింగులు లేకుండా ప్రతి వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. అయితే కొందరు సీడ్ వ్యాపారులు రైతులను ప్రలోభాలకు గురి చేస్తూ వారికి అన్యాయం తలపెడుతున్నారని చెప్పారు. క్వింటాల్కు కేవలం రూ.2600 నుండి 2700 వరకు మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు. ఇలాంటి వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఇలాంటి వ్యాపారుల పట్ల గ్రామాల్లో రైతులు, కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎలాంటి వడ్లనైనా కొనుగోలు చేయించేందుకు తాను ముందుంటానని ఎమ్మెల్యే గారు రైతులకు భరోసా ఇచ్చారు. గీత కార్మికుల సంక్షేమం, వారి రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య కిట్లను అందజేస్తుందని చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, తహసిల్దార్, ఎక్సైజ్ అధికారులు,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ లీడర్లు సాయిరి మహేందర్, సారయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, దామోదర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కత్తులతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన ముగ్గురి అరెస్ట్.

## రోడ్లపై కత్తులతో ప్రదర్శనలు, బర్తడే లు చేస్తే కఠిన చర్యలు.

### ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.



కత్తులతో సోషల్ మీడియాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా పోస్టులు పెట్టిన ముగ్గురుపై ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలియ చేశారు. వివరాలలో ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాటి గూడ కు చెందిన రాహుల్ జందాడే, క్రాంతి నగర్ కు చెందిన సయ్యద్ రిజ్వాన్, మహాలక్ష్మి వాడ చెందిన తైవార్ ఖాన్ లు సోషల్ మీడియాలో కత్తులను పట్టుకొని ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా వీడియోలను పోస్ట్ చేసిన కారణంగా వీరిపై క్రైమ్ నెంబర్ 216/25 తో అండర్ సెక్షన్ 25(1)(%బు%) ఆర్మ్స్ యాక్ట్ నందు 351 (3) బిఎన్ఎస్ మరియు 67 ఐ టి యాక్ట్ తో కేసును నమోదు చేసినట్లు తెలిపారు. సబ్ డివిజనల్ పరిధిలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, యువత కత్తులతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా సోషల్ మీడియా నందు పోస్టులకు పెట్టిన వారిపై , రోడ్లపై పుట్టినరోజు కార్యక్రమాలను నిర్వహించిన, అనధికారికంగా ఎలాంటి కార్యక్రమాలను కత్తులతో నిర్వహించి నా వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా రోడ్లపై మరియు పబ్లిక్ స్థలాలలో మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ నిరంతర కృషి చేస్తుంది

కోదాడ: మే 07 (తెలంగాణ పత్రిక )ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం కృషి చేస్తుందని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు కోదాడ మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మర బండ పాలెం లో గల కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి గెస్ట్ హౌస్ లో అనంతగిరి మండల మూడవ మహాసభను దేగ ఈరన్న బాణాల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జూన్ 9వ తారీకు జరిగే కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలను పరిష్కారానికి పేద ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామాలలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అలాగే రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వం అందిస్తున్న సమక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అధికారులు ప్రజాప్రతినిధులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అనంతగిరి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ మండల కార్యదర్శిగా ఎరసాని రవి ,సహాయ కార్యదర్శులుగా దేగ ఈరన్న, షేక్ లాల్ 15 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, పోతురాజు సత్యనారాయణ, వీరబాబు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

## ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు

### మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక- సుల్తానాబాద్ లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి ప్రతినిధి , మే 07 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో గ్రామాలలో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు మినహాయించి మిగిలిన అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం పరిష్కారం చూపుతుందని అన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందన్నారు.భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందన్నారు. తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిదన్నారు.చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయన్నారు.భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందన్నారు.వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం పట్ల సామాజిక మాధ్యమాలలో విష ప్రచారాలు, తప్పుడు వీడియోలను సర్క్యులేట్ చేస్తున్నారని, వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. గతంలో ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్తాన్ దేశానికి 13 రోజుల వ్యవధిలో గుణపాఠం నేర్పించి 93 వేల పాక్ ఆర్మీని స్వాధీనం చేసుకుని ప్రత్యేకంగా బంగ్లాదేశ్ దేశాన్ని సృష్టించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రస్తుత యుద్ధ వాతావరణం ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు పట్ల ఎటువంటి అపోహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ 20 వేల కోట్ల పైగా నిధులను విడుదల చేశామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పారదర్శకంగా వస్తుందని ఎక్కడ పైరవీలకు ఆస్కారం లేదని ఎమ్మెల్యే తెలిపారు.ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల, సన్న బియ్యం పంపిణీ, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామన్నారు.రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల అందిస్తామన్నారు .రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ రామచందర్ రావు,రైతులు, ప్రజాప్రతినిధులు ,వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రహీంఖాన్ పేట్, వెల్జీపూర్,ఓబులాపూర్ లో

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం

ఇల్లంతకుంట మే 7 ఇల్లంతకుంట ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను గ్రామాలకు వెళ్లి పరిష్కరించడమే కాకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యేడాక్రర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట్, వెల్జిపూర్, ఓబులాపూర్ గ్రామాల్లో ఆయన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం చేపట్టినట్టు వివరించారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళతానని, తద్వారా ఆయా పథకాల ద్వారా లబ్ధిపొందేలా ప్రజలకు అవగాహన కల్పిస్తానన్నారు. సమస్యలు చెప్పుకోవడం కోసం దూరప్రాంతాల నుంచి క్యాంపు కార్యాలయానికి ఇక నుంచి రావల్సిన అవసరం ఉండదని, తమ సమస్యలు ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా పంపించాలని,వాటిని పరిశీలించిన వెంటనే ఆయా గ్రామాలకు అధికారుల బృందంతో వచ్చి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని ఆయన విమర్శించారు. వారానికి మూడు రోజులు గ్రామాల్లో పర్యటిస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. రహీంఖాన్ పేట్, వెల్జీపూర్, ఓబులాపూర్ గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టి దృష్టికి తీసుకురాగా,సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెంటనే పరిష్కరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఫారుక్, ఎంపీడీఓ శశికళ, సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్,



ఎంపీఓ శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు జీవనజ్యోతి,ఐకేపీ ఏపీవో కె.వాణిశ్రీ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్, సురేందర్ రెడ్డి, బి.శంకర్, గుండా వెంకటేశం, కేశవరెడ్డి, వీరేశం, కంకణాల రాంప్రసాద్, ఎం.బాల్ రెడ్డి, పర్శరాములు, స్వామిరెడ్డి, బొజ్జ శ్రీనివాస్,బాలయ్య, ఎడ్ల నితీష్ , కె.ప్రవీణ్ ఎం.శ్రీనివాస్, సోమిరెడ్డి అనిల్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అంగన్ వాడీ కేంద్ర భవనానికి భూమి పూజ చేశారు. అలాగే చౌడాళమ్మ గుడిలో బోర్ వెల్ ప్రారంభించారు. ఓబులాపూర్ గ్రామంలో రెడ్డి సంఘ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.

# బడీడు పిల్లలను బడిలో చేర్చాలి

## ప్రధానోపాధ్యాయులు రామస్వామి



నర్సంపేట మే 07 (తెలంగాణపత్రిక) దుగ్గొండి గ్రామ కూడళ్లలో గ్రామస్తులను ,బడీడు పిల్లలను కలిసి బడిలో చేరాల్సిందిగా కోరనైనది. ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, ఎండిఎం పోషకాలు కలిగిన మా మెను పాటిస్తూ ఉంటారు. నోట్ పుస్తకాలు ,స్కాలర్షిప్, ఐఐఐటీ అవకాశం, డిజిటల్ తరగతి గదులు, అటల్ టింకరింగ్ ల్యాబ్ వంటి అత్యాధునిక సౌకర్యాలను కల్పి స్తూ, క్షేత్ర పర్యటనలు కల్పించి ప్రత్యక్ష అనుభవాన్ని కూడా ఇవ్వడం జరుగుతున్నది. పాఠశాలలలో ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతూ ఉన్నది.అదే విధంగా ఈరోజు విద్యార్థులైన మీరు రేపటి భావి భారత పౌరులుగా మారడానికి సభ్యత సంస్కారాలు ఎలా ఉండాలో తెలపడానికి నిష్ణాతులైనటువంటి ఉపాధ్యాయులు తోడ్పాటునందిస్తారని తెలియజేయడం జరిగింది. కాబట్టి విద్యార్థులకు కష్టాలను తట్టుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు ఇచ్చేటువంటి సలహాలు సూచనలు తోడ్పాటు ఎంతో ఉపకరిస్తుంది. అలాగే ప్రాథమిక విద్యను అభ్యసించడానికి మీరు వెచ్చించేటువంటి రూపాయలు తర్వాత ఉన్నత తరగతులను అభ్యసించడానికి ఉపయోగించుకుంటే మీకు లక్షల రూపాయలు ఆదా అవుతాయని ఈ సందర్భంగా తెలియజేయనైనది.

# భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సాయుధ దళాల చర్యలు పాకిస్తాన్ కు తగిన గుణపాఠం

## పొలాస నరేందర్ అధ్యక్షుల ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం.

వేములవాడ, మే, 7, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ కాశ్మీర్ ఆర్థికాభివృద్ధిని అడ్డుకునేందుకు ఎప్రిల్ 22 న పహాల్గామ్ లో బారత పర్యటకులపై ఉగ్రవాదుల దాడిలో సుమారు 26 మందిని ఆతి క్రూరంగా కాల్చి చంపడం,కాల్చి చంపిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ అండగా ఉండడంతో పాటు,ఈ ఉగ్రదాడి వెనుక లాష్కరే తోయిబా కుట్ర ఉండడంతో , భారత్ ప్రతీకార చర్యగా పాకిస్తాన్లో భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ సాయుధ ధళాల చర్యలలో బాగంగా 90 మంది ఉగ్రవాదులను హతమార్చి, వారి తొమ్మిది స్థావరాలను భూస్థాపితం చేసిన విషయంలో ,ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవడంతో బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ హర్షం వ్యక్తం చేశారు..తీవ్రవాద శిబిరాలను సంపూర్ణంగా తుడిచిపెట్టే ప్రక్రియలో భారత ఆర్మీకి మరింత



ధైర్యాన్ని,బలాన్ని చేకూర్చుటకు ప్రతి ఒక్క భారతీయుడు అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ,పహెల్గాం బాధితులకు న్యాయం జరిగిందని, మళ్లీ ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా తగిన గుణపాఠం పాకిస్థానుకు జరిగిందని,ఉగ్రవాదం,ఉన్మాదం ఏ రూపంలో వున్నా, ఏ దేశంలో వున్నా ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే అని నరేందర్ అన్నారు.

## నిర్మల్ జిల్లాలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులకు ఆదేశాలు

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి- సాయన్న ) మే 7 :- తెలంగాణ పత్రిక ) నిర్మల్ జిల్లాలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలాల వారిగా నిరక్షరాస్యుల వివరాలను సేకరించి, వారందరికీ కనీస విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం బాసర మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సహాయంతో నిరక్షరాస్యులను గుర్తించి వారికి విద్య నేర్పేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, అలాగే మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంఈవో, ఇతర అధికారులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందించాలన్నారు. విద్యా



సేవకులుగా స్వచ్ఛందంగా పనిచేసేందుకు చదువుకున్న యువత, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ముందుకు రావాలంటూ అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. బడి మానేసిన వారిని గుర్తించి ఓపెన్ పాఠశాలల్లో చేర్చాలని, చదువురాని వారికి పెద్దల విద్య ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈవో పి. రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, డిఆర్డిఓ విజయలక్ష్మి, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి తిరుపతి రావు, మెప్మా పిడి సుభాష్, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, లింబాద్రి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై

# మండల స్థాయి బ్యాంకర్ల సమావేశాలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 07రాజీవ్ యువ వికాసం పథకం అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక మరియు బ్యాంకు లింకేజ్ ప్రక్రియలను సమీక్షించేందుకు జిల్లాలోని వివిధ మండలాలలో మండల స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశాలు నిర్వహించబడ్డాయి.ఈ సమావేశాల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, యస్.సి. కార్పోరేషన్ జినుకల శ్యామ్ సుందర్ పథకం మార్గదర్శకాలను వివరించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓ లు), మున్సిపల్ కమీషనర్లు మరియు బ్యాంక్ మేనేజర్లు పరస్పర సమన్వయంతో పని చేయాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుల డెస్క్ వెరిఫికేషన్‌ను ఎంపీడీఓ లు మరియు మున్సిపల్ కమీషనర్లు సమగ్రంగా పూర్తి చేసి వెంటనే సంబంధిత బ్యాంకర్లకు సమర్పించాలని సూచించారు. మే 10వ తేదీ లోపు తాత్కాలిక లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. బ్యాంకులు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పని చేయాలని, బ్యాంకులకు పంపిన జాబితాలను పరిశీలించి దినసరి పురోగతి నివేదికలను ఎంపీడీఓ కార్యాలయానికి అందించాలని ఆదేశించారు.గుండాల, ఆత్మకూర్, మోత్కూర్, చౌటుప్పల్, నారాయణపూర్, రామన్నపేట్, వలిగొండ మండలాల ఎంపీడీఓ లు,మున్సిపల్ కమీషనర్లు, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీ కె. శివరామకృష్ణ, వంశీ బ్రాంచ్ మేనేజర్లు తదితరులుహాపాల్గొన్నారు

# ఆదివాసి కళల పరిరక్షణ లో భాగంగా

## గుస్సాడి కార్యశాల ముగింపు ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 07 :- గుడిహత్నూరు మండలం శంభు గూడ లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం బాషా సాంస్కృతిక శాఖ , ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం సంయుక్త ఆద్వర్యంలో ఆదివాసి కళల పరిరక్షణ లో భాగంగా గుస్సాడి కార్యశాల ముగింపు ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనగావించి మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా సంస్కృతి కార్యక్రమాలను తమ కళలను కళాకారులు ఆకట్టుకునేలా ప్రదర్శించారని , తమ సంప్రదాయాలను తమ వరకే పరిమితం కాకుండా భావితరాలకు అందించాలని, వారు కూడా కళ రంగం లో రాణించాలని ఆన్నారు. ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలను దేశవ్యాప్తంగా ప్రచారం వారి సంస్కృతి, సంప్రదాయాలు మన దేశపు వైవిధ్యానికి ఒక అపురూపమైన భాగం. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను దేశవ్యాప్తంగా చాటేందుకు ప్రదర్శనలు పండుగలు ఆదివాసీ కళలు, నృత్యాలు, సంగీతం, ఇతర సాంప్రదాయాలను ప్రదర్శనలు పండుగలలో ప్రదర్శించడం ద్వారా దేశ నలుమూలల వారి పేరు ప్రఖ్యాతలు ఘడిస్తున్నారని తెలిపారు గుస్సాడీ నృత్యానికి వన్నె తెచ్చిన కనకరాజు పద్మశ్రీ అవార్డు అందుకున్నారని, ఆయన బాటలో యువత నడవాలని పిలుపునిచ్చారు. అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని , సమ్మర్ క్యాంపులో పాల్గొనాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల వారి కళ లను ప్రదర్శించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ విద్యార్థులను, వివిధ రంగాల కళాకారులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో %ుజూతీశీ% , ఇన్చార్జి %ఎతీశీ%, ఎంపిడిఓ, కుంరం నాగరావ్ పటేల్ కాత్లె భీమ్రావు మహాజాన్ కాత్లె భరత్ సార్ మేడి గంగారం పటేల్ శంభు %ఇ% సర్పంచ్ మర్స్కోల తిరుపతి బిర్ధ్ గోండు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు . జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.